పేజీలు :12
వేల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 175 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 26-9-2026 పేజీలు 15 వేల 5/-

నా లక్ష్యం.. రాహుల్‌ను ప్రధానిగా చూడడమే

సంఘ్ పరివార్ అంటే దేశ విభజన

గాంధీ పరివార్ అంటే దేశ ఐక్యత

దేశంలో ఓట్లు, నిధులు, గుర్తుల చోరీ

మార్పునకు సూచిక కేరళం

ఇక్కడ అధికారంలో మార్పు వస్తే..

కేంద్రంలోనూ కాంగట?స్రదే అధికారం

ఆర్యదాన్ ముహమ్మద్ అవార్డు స్వీకరణ

సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబరు 25 మీడియా టుడే

ఓట్లు, పార్టీలు, నిధులు, ఎన్నికల గుర్తుల దొంగతనం దేశంలో జరుగుతోందని, యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న ఓటు హక్కును కాపాడాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. సంఘ్ పరివార్ సారథ్యంలోని బీజేపీ దేశాన్ని మతం పేరిట విభజిస్తుంటే.. గాంధీ పరివార్ మాత్రం దేశ ఐక్యతకు కృషి చేస్తోందని చెప్పారు. తనకు వ్యక్తిగతంగా, రాజకీయంగా పెద్ద ఆశలు లేవన్నారు. జట్పీటీసీగా ప్రజా ప్రాతినిధ్య ప్రస్థానాన్ని 2006లో ప్రారంభించిన తాను.. ఈ రెండు దశాబ్దాల్లో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, టీపీసీసీ చీఫ్, సీఎం వంటి పదవులను చూశానని, ఇక తన ముందు ఉన్న ఏకైక లక్ష్యం రాహుల్ గాంధీని భారత ప్రధాన మంత్రిగా చూడటమేనని పునరుద్ఘాటించారు. కేరళంలో మొదలైన రాజకీయ మార్పు అనే గాలిని దేశంలోని ప్రతి ఇంటికి, వీధికి, గ్రామానికి, నగరానికి, ప్రతి రాష్ట్రానికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మార్పు గాలులు వీస్తున్నాయని, రాహుల్‌గాంధీ సందేశం ప్రజల్లోకి బలంగా వెళుతోందని చెప్పారు. దేశాన్ని మతతత్వ శక్తుల నుంచి కాపాడేందుకు రాహుల్ గాంధీకి అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కేరళంలోని నలంబూరులో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్- 2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు'ను రేవంత్ రెడ్డి స్వీకరించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా, సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేరళంలో కాంగ్రెస్ పార్టీకి ఐదు దశాబ్దాలకుపైగా సేవలందించిన ఆర్యదాన్ ముహమ్మద్.. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. "నీలంబూర్‌తోపాటు కేరళంలో కాంగ్రెస్ పార్టీకి ఆయన ఒక బలమైన శక్తిగా నిలిచారు. జీవితాంతం స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పని చేశారు. ప్రస్తుతం మతతత్వ శక్తుల నుంచి ప్రమాదం ఉంది. స్వేచ్ఛ, లౌకికవాదం, రాజ్యాంగ విలువలను కాపాడటమే ఆర్యదాన్ ముహమ్మద్‌కు నిజమైన నివాళి" అని వ్యాఖ్యానించారు. ఆయన పేరిట ఏర్పాటు చేసిన అవార్డును తాను స్వీకరించడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. కేరళం రాష్ట్రం వెలుపల నుంచి ఈ పురస్కారానికి ఎంపికైన తొలి వ్యక్తిగా తాను నిలవడం మరింత ప్రత్యేకమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తగా, రాహుల్ గాంధీ నాయకత్వంలోని బృందంలో కార్యకర్తగా తాను ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పారు.

మార్పు.. కేరళం నుంచే!

దేశ రాజకీయాల్లో కేరళం రాజకీయాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని, దేశ రాజకీయాలకు ఈ రాష్ట్రం బెల్ వెదర్ (మార్పునకు సూచి) వంటిదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రుతు పవనాల రాక కోసం వాతావరణ నిపుణులు కేరళం వైపునకు ఎలా చూస్తారో.. దేశ రాజకీయాలను అర్థం చేసుకునేందుకు కేరళం రాజకీయాన్ని ఒక సూచికగా చూడవచ్చని వ్యాఖ్యానించారు. "1991లో కేరళంకు కరుణాకరన్ సీఎంగా ఉన్నప్పుడు పీవీ నరసింహారావు ప్రధాని అయ్యారు. ఈ రాష్ట్రంలో 1996లో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చారు. అప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. మళ్లీ 2001లో కేరళంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రాష్ట్రానికి ఏకే ఆంటోనీ సీఎంగా ఉన్నప్పుడే.. 2004లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. తాజాగా 2026లో కేరళంలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇక్కడి నుంచే కొత్త రాజకీయ గాలి మొదలైంది. ఈ గాలి.. దేశవ్యాప్తంగా తుపానుగా మారనుంది" అని వివరించారు.

గణనాయకా.. వెళ్లిరా

హైదరాబాద్‌లో ఘనంగా గణేశ్ శోభాయాత్ర

మధ్యాహ్నానికే గంగ ఒడికి ఖైరతాబాద్ గణపతి

జనసంద్రమైన హుస్సేన్‌సాగర్ పరిసరాలు

30 వేలమంది పోలీసులు, 20 డ్రోన్లు, షీ టీమ్‌లతో నిఘా

రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రమాదాల్లో 13 మంది మృతి: డీజీపీ



హైదరాబాద్, సెప్టెంబరు 25 మీడియా టుడే

సర్వాంగ సుందరంగా అలంకరించిన వాహనాలు.. భక్తుల భజనలు, కోలాటాలు, నృత్యాలు.. గణేశ్ మహారాజ్ కీ జై అనే నినాదాల మధ్య గౌరీ తనయుడు గంగ ఒడికి చేరాడు. ఎప్పటిలాగే హైదరాబాద్ మహానగరంలో గణేశ్ శోభాయాత్ర వేలాది మంది భక్తుల కోలాహలం, కేరింతల మధ్య శుక్రవారం అద్భుతంగా సాగింది. రాష్ట్రవ్యాప్తంగా విఘ్నేశ్వరుడి వీడ్కోలు యాత్రలు ఎలాంటి విఘ్నాలు లేకుండా ముగిశాయి. బాలాపూర్ గణేశుడు ఈసారి కూడా అందరి దృష్టినీ ఆకర్షించి తన ప్రత్యేకతను చాటుకున్నాడు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే బాలాపూర్ గణేశుడి లడ్డు వేలంపాటలో ఈసారి రికార్డు స్థాయిలో రూ.39 లక్షలు పలికింది. శోభాయాత్రలో ఖైరతాబాద్ మహాగణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ మహానిమజ్జన కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు చక్కని సమన్వయంతో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించారు. పోలీసులు భూమార్గంతోపాటు ఆకాశం నుంచి కూడా నిరంతరం నిఘా ఉంచి శోభాయాత్రను ప్రశాంతంగా పూర్తిచేశారు. గణేశ్ శోభాయాత్ర ఆద్యంతం భక్తుల ఉత్సాహం, భక్తిపారవశ్యంతో కొనసాగింది. ఖైరతాబాద్ పంచముఖ సంకట హర గణపతి శోభాయాత్ర సమయంలో సాగర తీరం జనసంద్రంగా మారింది. హుస్సేన్ సాగర్, సరూర్‌నగర్, సఫిల్‌గూడ, ఐడీఏ బొల్లారం తదితర ప్రధాన కేంద్రాలతోపాటు కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలోని 140 చోట్ల గణపతి విగ్రహాల నిమజ్జనాలు జరిగాయి. రాణిగంజ్ వైపు నుంచి వచ్చిన 20 అడుగుల విగ్రహం ట్యాంక్‌బండ్ ప్రవేశ ద్వారం (కమాన్) వద్ద చిక్కుకోవటంతో రెండు గంటల పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, డీజీపీ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆల హెలికాప్టర్ ద్వారా శోభాయాత్ర, హుస్సేన్‌సాగర్ పద్ద నిమజ్జన పర్వాన్ని పరిశీలించారు. గతేడాదితో పోలిస్తే ఖైరతా బాద్ మహాగణపతి శోభాయాత్ర 3.30 గంటలు ఆలస్యంగా ఉదయం 9.35 గంటలకు ప్రారంభమైంది. మధ్యాహ్నం 2.43 గంటలకు ఎన్టీఆర్ మార్గ్‌లోని 4వ నెంబరు క్రేన్ వద్ద నిమజ్జనం చేశారు. మహాగణపతి శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్, మహిళా కానిస్టేబుళ్లతో కలిసి ప్యారడైజ్ సినిమాలోని ఆయాషేర్ పాటకు స్టెప్పులేశారు.

సీఈసీపై విచారణకు ఆదేశించండి

ఆయన చట్టబద్ధ విధుల్ని ఉల్లంఘించారు

ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదం

లేకుండా నిర్ణయాలు తీసుకున్నారు

ఆ నిర్ణయాలను, సాఫ్ట్‌వేర్ మార్పులను

చెల్లనివిగా ప్రకటించాలి

ఫారం-6లో మార్పులను రద్దు చేయాలి

సుప్రీంలో అడ్వొకేట్ శైలేంద్ర పిటిషన్



న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: మీడియా టుడే

దేశ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపిన కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో చట్టబద్ధ విధులను విస్మరించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై క్రిమినల్ విచారణకు ఆదేశించాలంటూ పిటిషన్ దాఖలైంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద అడ్వొకేట్ శైలేంద్ర మణి త్రిపాఠి శుక్రవారం ఈ పిటిషన్‌ను వేశారు. మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుం డా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రారంభించిన, ఆమోదించిన, అమలు చేసిన అన్ని నిర్ణయాలు, మార్గదర్శకాలు, ఆదేశాలు, సాఫ్ట్‌వేర్ మార్పులను రాజ్యాంగ విరుద్ధమైనవిగా, చెల్లనివిగా ప్రకటించాలని సుప్రీంకోర్టును కోరారు. 'సర్' ప్రక్రియకు సంబంధించిన నిర్ణయాలు, ఫారం-6లో మార్పులు, ఓటర్ల జాబితా డేటా నిర్వహణ తదితర అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి 14 సందర్భాలలో అభ్యంతరాలను నమోదు చేసిన అంశం తాజాగా బయటికి వచ్చిన విషయం తెలిసిందే.

అధికారిక విధులను ఉల్లంఘించారు..

ఓటర్ల జాబితాల తయారీ, సవరణ లేదా దిద్దుబాటుకు సంబంధించి అధికారిక విధులను ఉల్లంఘిస్తే శిక్షను ఖరారు చేసే 1950 నాటి ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 32 ఆధారంగా చర్యలు చేపట్టాలని శైలేంద్ర మణి సుప్రీంకోర్టును కోరారు. సీఈసీ, సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మనీశ్‌గార్గ్, డైరెక్ట ర్ జనరల్(ఐటీ) సీమా ఖన్నా సహా బాధ్యులైన ఇత ర అధికారులపై విచారణ చేపట్టేలా ఆదేశించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధం గా ఫారం-6ను మార్చడం, ఓటర్ల జాబితా డేటాను కేంద్రీకరించడం, ఈసీఐనెట్ వ్యవస్థ ద్వారా అర్హులైన ఓటర్లకు న్యాయం చేయడంలో విఫలమవడం వంటి తీవ్రమైన తప్పిదాలకు పాల్పడ్డారన్నారు. ఈసీఐనెట్, ఈఆర్ఓనెట్ డేటాబ్ట?సలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని, ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్ల పేర్లు తొలగించడంపై దర్యాప్తు చేయాలని శైలేంద్ర మణి సుప్రీంకోర్టును కోరారు. ఇందుకోసం సైబర్ సెక్యూరిటీ, ఐటీ నిపుణుల సహాయంతో, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో స్వతంత్ర జ్యుడీషియల్ కమిషన్ లేదా ప్రత్యేక దర్యా ప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల పేర్లను జాబితాలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఈసీ పేరిట ఏకంగా 16.10 లక్షల అప్పీళ్లను కోర్టుల్లో అనధికారికంగా దాఖలు చేయడంలో వ్యక్తిగత బాధ్యత ఎవరిదో తేల్చాలని కోరారు. పిటిషన్‌లో కేంద్రప్రభుత్వం, భారత ఎన్నికల సంఘం, సీఈసీ జ్ఞానేశ్ కుమార్, కేబినెట్ కార్యదర్శి, మనీశ్ గార్గ్, సీమా ఖన్నాలను ప్రతివాదులుగా చేర్చారు.ఎన్నికల సంఘం వ్యవహారాలపై తీవ్ర కలకలం రేగుతున్న సమయంలో.. యూపీ, హిమాచల్, ఉత్తరాఖండ్‌లలో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ నేతృత్వంలో జరగాల్సిన కార్యక్ర మాలు వాయిదాపడ్డాయి. ఈసీ నిర్వహిస్తున్న 'ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ (ఓటరు అవగాహన)' కార్యక్రమంలో భాగంగా యువ ఓటర్లతో జ్ఞానేశ్ ముఖాముఖి కార్యక్రమాలు జరగాల్సి ఉంది. కానీ వాయిదా వేస్తున్నట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

వికసిత్ భారత్‌లో ఏపీనే కీలకం

అభివృద్ధిలో మాకు స్పష్టమైన లక్ష్యం ఉంది

ఎన్నో ప్రతిష్ఠాత్మక కంపెనీలు వస్తున్నాయి


పెట్టుబడిదారులను ఏపీ అభివృద్ధిలో

దీర్ఘకాలిక భాగస్వాములుగా చూస్తాం

ఏపీ-గుజరాత్ కలిసి పనిచేస్తే అద్భుతాలు

మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

అహ్మదాబాద్ సీఐఐ రోడ్‌షోలో లోకేశ్



అమరావతి, సెప్టెంబరు 25: మీడియా టుడే

వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపీ మెయిన్ గ్రోత్ ఇంజన్‌గా నిలవాలని కోరుకుంటోందని, ఇందుకు పెట్టుబడిదారులు మద్దతుగా నిలవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి లోకేశ్ కోరారు. శుక్రవారం అహ్మదాబాద్‌లో సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ఆర్థిక ప్రగతిలో గుజరాత్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. పారిశ్రామికవేత్తల స్ఫూర్తి, మౌలికసదుపాయాలు, విధానాలు, వాటి అమలుతో ఎలాంటి ఫలితాలు సాధించవచ్చో గుజరాత్ నిరూపించిందన్నారు. ప్రధాని మోదీ గుజరాత్ అభివృద్ధి ప్రయాణాన్ని తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. అభివృద్ధి దిశగా ఏపీ శరవేగంగా దూసుకెళుతోందని, ఈ ప్రయాణంలో గుజరాత్ పారిశ్రామిక రంగం భాగస్వామి కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీ ప్రత్యేకత

'ఏపీ అభివృద్ధి విషయంలో మాకు స్పష్టమైన లక్ష్యం ఉంది. అత్యుత్తమ పెట్టుబడులు, సాంకేతికతలు, కంపెనీలను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా గ్రౌండింగ్ అయ్యేలా చూస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీ ప్రత్యేకత. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తొలి 9 నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకే వచ్చాయి. ఇది ప్రారంభం మాత్రమే' అని లోకేశ్ అన్నారు.

ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్

'ఈ రోజుల్లో పెట్టుబడిదారులు నమ్మకమైన భాగస్వాముల కోసం చూస్తున్నారు. పెట్టుబడి ప్రకటన తర్వాత కూడా మాతో కలిసి పనిచేసే ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారు. అలాంటి విధానాలను ఏపీలో తీసుకువచ్చాం. గూగుల్ ఏఐ హబ్ పెట్టుబడి ఏపీ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం. గుజరాత్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీకి స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే మూడు 'ఎస్'లు ప్రత్యేకం. పెట్టుబడిదారులను ప్రభుత్వం వద్దకు అనుమతుల కోసం వచ్చేవారిగా చూడకుండా వారిని ఏపీలో దీర్ఘకాలిక అభివృద్ధి భాగస్వాములుగా పరిగణిస్తాం. ఏపీ ప్రభుత్వ కృషి ఫలించి ఎన్నో ప్రతిష్ఠాత్మక కంపెనీలు వస్తున్నాయి' అని లోకేశ్ చెప్పారు.

ఏపీ-గుజరాత్ కలిసి పనిచేయాలి

పెట్టుబడిదారులకు గుజరాత్ లేదా ఏపీలో ఒకదాన్ని ఎంచుకోవాలని తాను చెప్పడం లేదని, రెండు రాష్ట్రాలు కలిసి పనిచేస్తే అద్భుతాలు సృష్టించగలవని తెలిపారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని గుజరాత్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐఐ గుజరాత్ స్టేట్ కౌన్సిల్ చైర్మన్, సింఫనీ లిమిటెడ్ ఎండీ అచల్ బకేరీ, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంటుందో చెప్పడానికి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంటే నిదర్శనమని లోకేశ్ అన్నారు. ఆదిత్య మిట్టల్‌తో తొలిసారి జూమ్‌లో మాట్లాడినప్పటి నుంచి శంకుస్థాపన జరిగే వరకు కేవలం 17 నెలలే పట్టిందన్నారు. ఎవరైనా పారిశ్రామికవేత్త ఏదైనా సమస్యతో తమ దగ్గరికి వస్తే దాన్ని వ్యక్తిగత సమస్యగా కాకుండా వ్యవస్థాగత సమస్యగా పరిగణించి పరిష్కరిస్తామని చెప్పారు.

సంఘ సంస్కరణలపై దృష్టి పెట్టండి

ఓటు బ్యాంకు రాజకీయాలపై ఫోకస్ వద్దు

బీజేపీ కార్యకర్తలకు ప్రధాని మోదీ సూచన



న్యూఢిల్లీ, సెప్టెంబరు 25: మీడియా టుడే

ఓటు బ్యాంకు రాజకీయాలపైన కాకుండా సంఘ సంస్క రణలు, సమాజంలో సానుకూల మార్పు లపై దృష్టి పెట్టాలని బీజేపీ కార్యకర్తలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. గత 12 ఏళ్లుగా దేశంలోని పట్టణాలు, పల్లెల మధ్య అంతరం చాలా తగ్గిపోయిందని అన్నారు. పల్లెల్లో మౌలిక సదుపాయాలు భారీ ఎత్తున మెరుగయ్యాయని తెలిపారు. దేశ మహిళల్లో స్వావలంభన గణనీయంగా పెరిగిందన్నారు. వారాణసి, వాద్‌నగర్ మధ్య నిర్వహి స్తున్న సేవా యాత్రలో పాల్గొంటున్న వారిని ఉద్దేశించి ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా మాట్లాడారు. మహాత్మాగాంధీ స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదని, ఆయన ఓ సంఘ సంస్కర్త అని కొనియాడారు. సమాజంలో పాతుకుపోయిన చెడుపై కూడా ఆయన పోరాడారని గుర్తుచేశారు. ఆ పోరాటానికి కొనసాగింపుగా రాజకీయ పార్టీల కార్యకర్తలు, నేతలుగా మనం కూడా సంఘ సంస్కరణపై దృష్టి పెట్టాలన్నారు. సమాజానికి సేవ చేసిన వారికి గౌరవం దక్కాలి అని చెప్పారు. ఈ సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా సంద ర్భంగా స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టిన వారి సేవలను కొనియా డారు. వారివల్లే కుంభమేళా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని, భారత్‌పై గౌరవం ఇనుమడించిందని చెప్పారు. అందుకే వారి కాళ్లు కడిగి ఆశీర్వాదాలు తీసుకోవాలని కోరుకున్నాను అని వెల్లడించారు.

తెలంగాణ ప్రభుత్వం జీవో ఎమ్ఎస్ 135ను జారీ చేసి, తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో TG-TMARS ను ఏర్పాటు చేసింది

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే
, సెప్టెంబర్ 25:



రాష్ట్రంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.ట్రాఫిక్ నిర్వహణ అంటే కేవలం చలానాలు విధించడం, వసూలు చేయడమే కాకుండా, శాస్త్రీయ పద్ధతుల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడం, అత్యవసర వైద్య సాయం అందించడమే లక్ష్యంగా 'తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో' (TG-TMARS)ను ఏర్పాటు చేశారు.'రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి' పరిధిలో ఈ కొత్త వ్యవస్థ ముఖ్యమంత్రి పరిధిలో పనిచేస్తుంది. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో 135) జారీచేసింది. ఈ ప్రత్యేక విభాగం అదనపు డీజీపీ ర్యాంక్ లేదా ఐజీపీ ర్యాంక్ స్థాయి అధికారి నేతృత్వంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. ఈ బ్యూరోకి ఏడీజీ ర్యాంక్ స్థాయి అధికారి డైరెక్టర్‌గా ఉంటారు, కింది విభాగాలను కలిగి ఉంటుంది:(ఖ): ఎన్‌ఫోర్స్‌మెంట్ మరియు అవగాహన కార్యక్రమాల ద్వారా ట్రాఫిక్ మేనేజ్మెంట్ విభాగం.(ఎ): రోడ్డు మరియు రైలు భద్రత విభాగం.(ఎ): పరిపాలనా విభాగం.(ఎ): విజిలెన్స్ మరియు ప్రమాణాల విభాగం.రాష్ట్రంలోని 32 వేల కిలోమీటర్లకు పైగా ఉన్న రహదారులు, 1.8 కోట్లకు పైగా ఉన్న వాహనాల రాకపోకలను ఈ బ్యూరో పర్యవేక్షిస్తుంది. రోడ్డు రవాణాతో పాటు మెట్రో, రైల్వే భద్రతను కూడా ఈ విభాగానికే అప్పగించారు.బాధితుల ప్రాణాలు కాపాడేందుకు ప్రతీ పోలీస్ స్టేషన్‌లో 24 గంటలూ అందుబాటులో ఉండేలా ఒక 'రోడ్ యాక్సిడెంట్ సాయం రెస్పాన్స్ ఆఫీసర్'ను నియమిస్తారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను 'గోల్డెన్ అవర్'లో ఆసుపత్రికి తరలించడం వీరి బాధ్యత.అలాగే ఔటర్ రింగ్ రోడ్డు (ఛూ==), 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ ఉన్న హైవేలపై స్పీడ్ డిటెక్టర్లు, అత్యాధునిక కెమెరాలతో కూడిన 'హైవే పెట్రోలింగ్ యూనిట్లు' ఏర్పాటు చేసి నిరంతరం పహారా ఇస్తారు. ఈ వ్యవస్థ నిర్వహణ కోసం ప్రత్యేకంగా 'ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ఫండ్'ను ఏర్పాటు చేశారు. పోలీసులకు వచ్చే ట్రాఫిక్ జరిమానాల్లో 40% మొత్తాన్ని నేరుగా ఈ నిధికే మళ్లిస్తారు. ఈ నిధులను సిబ్బంది శిక్షణ, అధునాతన సాంకేతికత, పెట్రోలింగ్ వాహనాలు మరియు రహదారుల అత్యవసర మరమ్మతుల కోసం ఉపయోగిస్తారు.రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఇంజినీరింగ్, అవగాహన కార్యక్ర మాలు, అత్యవసర స్పందన వ్యవస్థలను ఒకే ప్రమాణాలతో అమలు చేయడం ఈ బ్యూరో ప్రధాన ఉద్దేశ్యం.అలాగే ప్రమాదాలు, మరణాలను తగ్గించేందుకు రాష్ట్రంలోని అన్ని జాతీయ రహదారులు, ఇతర ప్రధాన రహదారులు, ా==పై పెట్రోలింగ్ మరియు భద్రతను మరింత పెంచడం కూడా దీని లక్ష్యం.తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ ఐపీఎస్ ట్విట్టర్ వేదికగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేయబడింది అని అన్నారు. పోలీసుల ద్వారా వసూలు చేసే కాంపౌండింగ్ జరిమానాల్లో 40 శాతం ఈ నిధికి జమ చేయబడుతుంది అని సంబంధిత జిల్లాలు మరియు కమిషనరేట్ల ట్రాఫిక్ విభాగాలు తమ సంబంధిత యూనిట్ అధికారుల ఆపరేషనల్ నియ ంత్రణలోనే కొనసాగుతాయి అని అన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి విధానాలు అమలయ్యేలా ా+ాహా=నా బ్యూరో ఇచ్చే ఆదేశాలను అవి అమలు చేస్తాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మరో ముందడుగు.ఈ అత్యంత అవసరమైన సంస్కరణను ముందుకు తీసుకెళ్లిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మా కృతజ్ఞతలు అని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ అన్నారు. నాలుగు కమిషనరేట్ల పరిధిలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు, రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలను తగ్గించేందుకు మేము కృషి చేస్తాము అని డీజీపీ తెలిపారు..

జస్టిస్ బి. చంద్రకుమార్‌ను కలిసిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు



హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ సార్‌ను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి అంబేద్కర్ ఫూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీం, నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రెటరీ గౌస్ చిస్తి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలు, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కులు, మహిళల హక్కులు తదితర అంశాలపై జస్టిస్ బి. చంద్రకుమార్‌తో వారు చర్చించారు. సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై అభిప్రాయాలను పంచుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి, సామాజిక న్యాయం కోసం వివిధ ప్రజా సంఘాలు, సామాజిక సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.--- చిరంజీవిఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌సంగారెడ్డి జిల్లా కన్వీనర్

దీన్‌దయాళ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి

చేవెళ్ల, సెప్టెంబరు 25 (మీడియా టుడే):

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చూపిన మార్గం, ఆయన ప్రతిపాదించిన అంత్యోదయ సిద్ధాంతం నేటి తరానికి ఆదర్శనీయమని చేవెళ్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత్‌రెడ్డి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతే లక్ష్యంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చేసిన ఆలోచనలు దేశ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకోవడంతో పాటు, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అంత్యోదయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇంద్రసేనరెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి చేగురి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పిసరి శ్రీకాంత్‌రెడ్డి, పాగా వెంకటేష్, అభిషేక్‌రెడ్డి,



తెలుగు శ్రీనివాస్, పురుషోత్తంరెడ్డి, రవీందర్, చాకలి శ్రీనివాస్, గణేష్, చంద్రశేఖర్‌రెడ్డి, దామోదర్, జై సింహారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, శ్రీశైలం, అభి తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ రేవంత్ రెడ్డి పరిపాలన చాతగాని ముఖ్యమంత్రి

- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మిస్ హేమా సుదర్శన్ జిల్లోజు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 25:

ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఘటనపై ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మిస్ హేమా సుదర్శన్ జిల్లోజు ప్రధాన డిమాండ్లు.(1): =xమీ అగ్ని ప్రమాదంపై సమగ్ర, స్వతంత్ర విచారణ వెంటనే జరిపించాలి.(2): ఎంతమంది శిశువులు మృతి చెందారు, ఎంతమంది గాయపడ్డారు, ఎంతమంది రక్షించబడ్డారు అనే పూర్తి వివరాలను ప్రభుత్వం వెంటనే వెల్లడించాలి.(3): నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.(4): దాదాపు ఏడాది క్రితమే సిద్ధమైన 22 పడకల కొత్త ాచీజఖ ఎందుకు వినియోగంలోకి రాలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.(5): తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో తక్షణమే ఫైర్ సేఫ్టీ, విద్యుత్, ూజ, ఆక్సిజన్ మరియు ఎమర్జెన్సీ వ్యవస్థలపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలి.(6): మృతి చెందిన నవజాత శిశువుల కుటుంబాలకు తగిన పరిహారం, పూర్తి ప్రభుత్వ సహాయం అందించాలి.(7): ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రిమ్స్ =xమీ ఘటనపై పూర్తి వివరాలతో ప్రజలకు సమాధానం చెప్పాలి.నవజాత శిశువుల ప్రాణాలకు కూడా భద్రత కల్పించలేని పరిస్థితి ఎందుకు వచ్చింది? ఇది కేవలం రిమ్స్ =xమీ సమస్య కాదు – తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థపై ఉన్న తీవ్రమైన ప్రశ్న. ప్రజల ప్రాణాలతో రాజీ పడే వరిస్థితిని ఆప్ సహించదు. మీ పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి గారు కూడా లక్షల లక్షలు దోచుకుంటున్నారు గవర్నమెంట్ హాస్పటల్ సదుపాయం బాగాలేదు అని ప్రశ్నించడం జరిగింది. మరి దామోదర్ రాజా నరసింహ గారు వైద్యశాఖ మంత్రిగా ఉండి మీరు ఏం చేస్తున్నారు అని చెప్పేసి ఆప్ ప్రశ్నిస్తుంది అని అన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

క్రీడలతో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందుతుంది - మాజీ సర్పంచ్ లింగారెడ్డి



మంథని, సెప్టెంబర్ 25 (మీడియా టుడే)

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారిని క్రీడల వైపు ప్రోత్సహించేందుకు శుక్రవారం మంథని మండలం ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ లింగారెడ్డి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు చేసిన విజ్ఞప్తికి స్పందించిన లింగారెడ్డి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను అందించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు కూడా సమయం కేటాయించాలని సూచించారు. క్రీడలు, వ్యాయామం విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, జట్టుగా పనిచేసే లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తిని పెంచితే భవిష్యత్తులో వారు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులు తమకు నచ్చిన క్రీడను ఎంచుకుని నిరంతరం సాధన చేయాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ బృందం విద్యార్థుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కొంతకాలంగా పలు వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తుండటం అభినందనీయమని లింగారెడ్డి అన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి పాఠశాల అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ జె. రామస్వామి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ టి. స్రవంతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మల్లయ్య ,ఉపాధ్యాయులు సహేందర్, గియాజుద్దీన్, సువార్త, మమత, పద్మజ, శ్రీలత, శ్రీవాణితో పాటు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో క్రీడా దుస్తులను అందించిన మాజీ సర్పంచ్ లింగారెడ్డికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల విద్యార్థుల కోసం ముందుకు వచ్చి క్రీడా దుస్తులు అందించడం పట్ల గ్రామస్తులు కూడా లింగారెడ్డిని అభినందించారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 (మీడియా టుడే):



దామరచర్ల మండలంలోని తన స్వంత గ్రామమైన కేతావత్ తండాలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలు, చలపతిరావు,హనుమంతు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సమృద్ధి పౌష్టికాహారం



మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 (మీడియా టుడే):

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధి లోని అన్నారం సెక్టార్ వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ జీడికంటి ఉమ అధ్యక్షతన పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోషక ఆహారం తీసుకోవడం గురించి ప్రతి రోజు ఆహారం లో వైవిధ్యత గురించి వివరించారు. మాంసకృత్తులు ఎక్కువగా ఉండే పప్పు ధాన్యాలు, పాల ఉత్పత్తులు, గుడ్లు ప్రతి రోజు తీసుకోవాలని సూపర్వైజర్ సంధ్య వివరించారు. ఐరన్ లోపం రాకుండా ఉండటానికి ఆకుకూరలు, గింజలు, నువ్వులు, ఐరన్ సక్రమంగా శరీరంలో శోషించబడడానికి విటమిన్ సి ఎక్కువగా ఉండే నారింజ, జామ, ఉసిరి, ఎరుపు, పసుపు రంగు పండ్లను తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కేశవ్ నగర్ తండా అంగన్వాడి టీచర్ యశోద, గ్రామస్థుల చే పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మాతంగి ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు నసీమ సుల్తానా, శారద, ఆశ వర్కర్ లు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

న్యూ వెల్మల్‌లో 80 శాతం సర్వే పూర్తి.. మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి -జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా: సోన్ మండలం:
(మీడియా టుడే)సెప్టెంబర్ 25, 2026

భూముల రీ సర్వే ద్వారా ఏళ్ల తరబడి కొనసాగుతున్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.శుక్రవారం సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో భూముల రీ సర్వే ప్రక్రియపై గ్రామస్తులు, రైతులతో గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రీ సర్వే పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రక్రియతో భూముల హద్దులు, హక్కులకు సంబంధించి నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. న్యూ వెల్మల్ గ్రామంలో ఇప్పటికే 80 శాతం రీ సర్వే పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే సమయంలో రైతులు తప్పనిసరిగా తమ భూముల వద్ద అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని సూచించారు. రీ సర్వేకు రైతులు అందిస్తున్న సహకారాన్ని కలెక్టర్ అభినందించారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యలకు రీ సర్వే ద్వారా పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. సర్వే పూర్తయ్యే వరకు అధికారులకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ చర్యలు చేపట్టిన కలెక్టర్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్,



తహసీల్దార్ సంతోష్, సర్పంచ్ సాగర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మార్పులు సాధించిన తేజస్వినికి బీఆర్ఎస్ నాయకుల సన్మానం

త్రిపురారం సెప్టెంబర్ 25
మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో పదవ తరగతి లో అత్యధిక మార్పులు సాధించి, నిన్న గవర్నర్ చేతుల మీదుగా రూ.1 లక్ష నగదు బహుమతి అందుకున్న తేజస్వినిని త్రిపురారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ జిల్లా రైతుబంధు డైరెక్టర్ అనుముల శ్రీనివాసరెడ్డి తేజస్వినికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ బైరం లక్ష్మీకృష్ణ, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిల్ శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మజ్జిగపు వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కోటిరెడ్డి, జంగలి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

గుంటిపెల్లి దుర్గేశ్ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

7వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 25

హుస్నాబాద్ పట్టణంలో రోడ్డు వెడల్పు పేరుతో మహనీయులైన ఆనభేరి ప్రభాకర్ రావు విగ్రహాలను తొలగించిన అధికారులు తిరిగి నెలకోల్పోటంలో నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశం అన్నారు అలాగే స్వర్గీయులైన ఎంతో మంది మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవలసిన స్థానంలో ఎక్కడో మైదానంలో కానీ క్రీడా స్థలాలలో కానీ ఏర్పాటు చేయవలసిన బొమ్మలను తీసుకువచ్చి పెట్టడం బందు చేసి అమరవీరుల స్ఫూర్తి లను పెట్టాలని డిమాండ్ చేశారు మహనీ యులను గుర్తు చేసుకునేలా ఏర్పాటు చేసుకో వాల్సిన విగ్రహాల స్థానంలో ఆ బొమ్మలను నెల కొల్పడం దేనికి నిదర్శనమో అధికారులు చెప్పాలని తొలగించిన విగ్ర ాలను వెంటనే నెల కోల్పోకపోతే గుంటుపల్లి దుర్గేశ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నిరసన కార్యక్రమాలతో నిరాహార దీక్షలతో అధికారులను నిలదీసే కార్యక్రమం త్వరలోనే చేపడతామని గడిపె మల్లేశ్ అన్నారు.పేదలకు అన్యాయం జరుగుతుంది అని తెలిసిన క్షణం పేదల వెంటే ఉంటు బాధితులకు న్యాయం జరిగే వరకు అధికారులకు ఏమాత్రం భయపడకుండా ఎర్రజెండాను చేతిలో పట్టుకుని అన్యాయాల ఎదుర్కొనే గొప్ప నాయకున్ని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) కోల్పోయి 7 సంవత్సరాలు గడిచినా దుర్గేశ్ వర్ధంతి కార్యక్రమం స్థానిక అనభేరి, సింగిరెడ్డి అమరుల భవనంలో హుస్నాబాద్ మండల సిపిఐ పార్టీ పక్షాన ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికి పుల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ మాట్లాడుతూ గుంటిపెల్లి దుర్గేశ్ చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తహసీల్దారు కార్యాలయం ముట్టడి,కొత్త చెరువు శిఖం భూమి కబ్జాకు గురికాకుండా చేసిన పోరాటాలు అభినందనీయమని మనం కోల్పోయిన ముఖ్య సిపిఐ నాయకులు దుర్గేశ్ ఆశయాల సాధనకు ప్రజా పోరాటాలను కొనసాగిస్తూ మన మందరం ఎర్రజెండ చేతబుని నేడు దేశంలో జరుగుతున్న అన్యాయాలను ఎక్కడికక్కడే ఎండగట్టి నప్పుడే పేదలకు న్యాయం జరుగుతుందని అంతవరకు పోరాటాలు చేయాలని అప్పుడే అమరుల ఆశయాలు ఫలిస్తాయని దుర్గేశ్ లాంటి ప్రజా నాయకులకు ఘన మైన అని గడిపె మల్లేశ్ అన్నారు.ఈ కార్య క్రమంలో భారతజాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లాఅధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, అయిలేని మల్లారెడ్డి, మహ్మద్ అక్బర్,వంగ రాజుఅంకం శ్రీనివాస్ .పెద్ది నిర్మల అంకం సాయి కుమార్ గుంటిపెల్లి దుర్గేశ్ కుటుంబ సభ్యులు, గుంటిపెల్లి అజయ్, గుంటిపెల్లి శైలేజ,ముద్రకోల శ్యామలముద్రకొల రవీందర్ పాల్గొన్నారు.

బహుజన అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

న్యూఢిల్లీలో నవంబర్ 15న జాతీయ సదస్సు




పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ సెప్టెంబర్ 25

వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన గ్రామీణ ప్రాంత ప్రముఖులకు దేశ రాజధాని న్యూఢిల్లీలో అందజేయనున్న బహుజన అవార్డులకు సిద్దిపేట జిల్లా నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర సంపత్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ నవంబర్ 15న న్యూఢిల్లీలో నిర్వహించనున్న బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ సదస్సులో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం, సేవారత్న, సాహిత్యరత్న, ఉత్తమ కౌన్సిలర్, ఉత్తమ సర్పంచ్, ఉత్తమ మహిళా నాయకత్వం తదితర అవార్డులను అందజేయనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు పూలే, అంబేద్కర్ సిద్ధాంతాలతో పనిచేస్తున్న ఇతర కులాల వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులు, కవులు, కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా అవార్డులకు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం, పూర్తి వివరాల కోసం తనను నేరుగా సంప్రదించవచ్చని లేదా 9441797207 నంబర్‌లో ఫోన్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చని సంపత్ కుమార్ తెలిపారు.

భగత్ సింగ్ నగర్‌లో ఘనంగా గణనాథుని పూజ

గణనాథుని పూజలో పాల్గొన్న డాక్టర్స్ కాలనీ



డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 25 న్యూస్ :

డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మహావీర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుని పూజా కార్యక్రమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.రమేష్ గౌడ్ గారి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ధన్ రాజ్ గౌడ్ పేర్కొన్నారు.మహావీర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పరిసర ప్రాంతాల్లో భక్తి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో ఘనంగా వినాయకుడి దర్శనం

హుడా కాలనీ--లెనిన్ నగర్ మెయిన్‌లో గణనాథునికి ప్రత్యేక పూజలు





బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 25 న్యూస్

ప్రశాంతి హిల్స్ డివిజన్--58 పరిధిలోని హుడా కాలనీ, లెనిన్ నగర్ మెయిన్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడిని పలువురు ప్రముఖులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేరంగుల వంశీ, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రశాంతి హిల్స్ డివిజన్--58 యూత్ అధ్యక్షులు వరికుప్పల శివ, తెలంగాణ స్టేట్ సెక్రెటరీ సామిడి చరణ్ రెడ్డి తదితరులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు తిట్లోళ్ల కృష్ణ, సార్ల రవి, అలాగే కమిటీ సభ్యులు దేరంగుల వరుణ్, పల్లపు వివేక్, పల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో భక్తులు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో వినాయకుడిని దర్శించుకున్నారు.

రామన్నపేట మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రకటన

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే

సెప్టెంబర్ 25:రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట: రామన్నపేట మండల ఫైల్ లో ఈ విద్యా సంవత్సరం 2026 కు గాను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ఎంపిక కార్యక్రమం తేదీ 26-09-2026 రోజున స్థానిక శ్రీ మత్యగిరి లక్ష్మీ నర్సింహ స్వామి ఫంక్షన్ హాల్ నందు కలదు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫైల్ లో,రామన్నపేట మండల ఫైల్ లో ఉత్తమ ఉపాధ్యాయులు మరియు ఈ విద్యా సంవత్సరంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా అత్యధికంగా విద్యార్థుల సంఖ్య నమోదు కాబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంపిక కాబడినారు అని మండల విద్యాధికారి టి. సురేందర్ రెడ్డి తెలిపారు.ఎంపికైన ఉపాధ్యాయుల వివరాలు:ప్రాథమిక పాఠశాలల విభాగంలో:1. కొమ్మాయిగూడెం – కె. కోటేష్2. శోభనాద్రిపురం – పి. కళావతి3. వెల్లంకి – ఎం. వెంకటయ్య4. ఎన్నారం – ఎస్ కే. మస్తాన్5. రామన్నపేట – బి. సునీతఉన్నత పాఠశాలల విభాగంలో:1. కొమ్మాయిగూడెం – బి. బాలరాజు2. జానంపల్లి – ఆర్. శంకర్3. ఎన్నారం – ఎన్. శేఖర్4. ఇంద్రపాలనగరం – కె. శ్రీనివాస్ రెడ్డి. మునిపంపుల – ఎన్. మనోహర్6. వెల్లంకి – కసాని స్వప్నజిల్లా ఉత్తమ పురస్కార గ్రహీతలు:1. దుబ్బాక – కె. లలిత2. జనంపల్లి – కె. సందీప్ కుమార్3. రామన్నపేట బిసి కాలనీ – వి. జనార్ధన్‌బడిబాటలో అధిక నమోదు సాధించిన పాఠశాలలు:1. ఇంద్రపాలనగరం – కె. శేఖర్2. శోభనాద్రిపురం – జి. శ్రీనివాస్ రెడ్డి3. బాచుప్పల – వి. వెంకటయ్య.

త్రిపురారం పీహెచ్‌సీ భవనం ఖాళీ




త్రిపురారం సెప్టెంబర్ 25

మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మీడియా కథనాల ద్వారా విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు డీఈ సురేందర్‌రెడ్డి భవనాన్ని పరిశీలించారు.శిథిలావస్థకు చేరిన భవనాన్ని కూల్చివేసి, నూతన ఆసుపత్రి భవనం నిర్మాణానికి నివేదిక సమర్పిస్తామని డీఈ తెలిపారు. అప్పటివరకు పీహెచ్‌సీ ఓపీ సేవలను గ్రంథాలయ భవనంలో నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. తాత్కాలికంగా పీహెచ్‌సీ నిర్వహణకు గ్రంథాలయ భవనాన్ని ఎంపీడీవో కునిరెడ్డి విజయకుమారి, డాక్టర్ చింతపల్లి వనిత పరిశీలించారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు సహకరించాలని వైద్యాధికారి కోరారు. భవన సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

త్రిపురారం సబ్‌స్టేషన్ వద్ద సీపీఎం నాయకుల ధర్నా



త్రిపురారం సెప్టెంబర్ 25

మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. రైతుల సాగునీటి అవసరాలకు సరిపడా ప్రతిరోజూ 18 గంటల పాటు నాణ్యమైన వ్యవసాయ విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని వారు డిమాండ్ చేశారు.రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రభుత్వం వెంటనే 18 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించే చర్యలు చేపట్టాలని సీపీఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను పరిష్కరించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని సీపీఎం నాయకులు తెలిపారు.

ఆర్టీసీ ఎన్నికల్లో ఐఎన్‌టియుసి బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం సెప్టెంబర్ 25 2026:

-ఆర్టీసీ ఎన్నికల్లో బలపరిచిన ఐ ఎన్ టి యు సి అభ్యర్థుల విజయానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు.స్థానిక సంజీవరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొత్త సీతారాములు మాట్లాడుతూ అక్టోబర్ 9న జరగనున్న ఆర్టీసీ ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి బలపరిచిన అభ్యర్థుల విజయానికి జిల్లా, నగరలి, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9:30 గంటలకు ఖమ్మం బస్ డిపో వద్ద ఐ ఎన్ టి యు సి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా, నగర, మండల కాంగ్రెస్ నాయకులతో పాటు ఐ ఎన్ టి యు సి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించనున్న ఆర్టీసీ ఎన్నికల సన్నాహక సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్నికల కార్యాచరణపై చర్చించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నగర ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు నరేష్ మోహన్ నాయుడు, ఆర్టీసీ ఐఎన్టీయూసీ నాయకులు హనుమంతరావు, వినోదరావు, ఉపేందర్ రెడ్డి, వీరభద్రరావు, యాదగిరి, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

ఘనంగా'నషా ముక్త్ యువా'అవగాహన సదస్సు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,

సెప్టెంబర్ 25:రామన్నపేట,ప్రతినిధి



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువతలో మాదకద్రవ్యాల వ్యసనంపై అవగాహన కల్పించేందుకు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో "నషా ముక్త్ యువా ఫర్ విక్షిత్ భారత్" (100 వీక్స్ నషా ముక్త్ యువా అభియాన్ – రాష్ట్రీయ సంకల్ప్ సమరోహ్) కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) ఎట్టా ఏడుకొండలు మరియు వైద్య అధికారి గోపాల్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలు,శారీరక ఆరోగ్యం మరియు పౌష్టికాహార ప్రాముఖ్యతపై వారు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఎక్సైజ్ సీఐ ఎట్టా ఏడుకొండలు మాట్లాడుతూ, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. వైద్య అధికారి గోపాల్ మాట్లాడుతూ,సరైన పోషకాహారం మరియు ఆరోగ్యకరమైన అలవాట్లే యువత ఉత్సాహానికి, మేధస్సు అభివృద్ధికి మూలమని తెలిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రసున దేవి అధ్యక్షత వహించి, విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడంలో ఇటువంటి సదస్సులు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో విశిష్ట అతిథిలతో కలిసి మొక్కలు నాటించారు అలాగే విద్యార్థులు సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. విద్యార్థులు ఎలాంటి వ్యసనాల బారిన పడ మని సమాజంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహనను ప్రాప్తి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ (చీఫ్) ప్రోగ్రామ్ అధికారులు అశోక్ కుమార్ మరియు అశోక్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది మాలే వెంకట్ రెడ్డి,పున్నారావు, మందడి వెంకట్ రెడ్డి,నిర్మల, కిరణ్,నరసింహారావు, కవిత,నగేష్, కరుణ, ఉమారాణి,శ్రవణ్ కుమార్,పరశురాములు, నాగమణి,జానయ్య, నరసయ్య,పుష్పలత, వెంకటయ్యలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రశాంతినగర్‌లో ఘనంగా గణనాథుని పూజ, అన్నప్రసాద వితరణ




బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 25 న్యూస్

GHMC మీర్‌పేట్ పరిధిలోని ప్రశాంతిహిల్స్ 58వ డివిజన్ ప్రశాంతినగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ గణనాథుని ప్రత్యేక పూజా కార్యక్రమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తుల సందడితో వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ కార్పొరేటర్ సిద్ధల దశరథ్, మాజీ సర్పంచ్ పల్లె పాండు హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గణేశుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రశాంతిహిల్స్ 58వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ. సురేందర్‌రెడ్డి, టీపీసీసీ సోషల్ మీడియా కన్వీనర్ బావోజు సిద్ధేశ్వర్ చారి తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గూడూరు శ్యామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కుతాడి సుధాకర్, బాణావత్ శివకుమార్, జంగయ్య, జిల్లా వెంకటేష్, అరుపుల నరేష్‌కుమార్, క్రాంతికుమార్, బి. రాజు, వినోద్, ఏ. సురేష్, కన్నయ్య, రాము, అజయ్, జీవనరత్నం, టిల్లు, బిక్షపతి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే ప్రియాంక, సంధ్య, సుమిత్ర, సిరి తదితర మహిళలు, యువతీ యువకులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రశాంతినగర్‌లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులు పాల్గొన్నారు. దీంతో ప్రశాంతినగర్ ప్రాంతం "గణపతి బప్పా మోరియా" నినాదాలతో మార్మోగింది.కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా కొనసాగేందుకు సహకరిస్తున్న స్థానిక ప్రజలు, యువత, మహిళలు, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

బాలాపూర్ గణేశ్ లడ్డూకు రికార్డు ధర

రూ.39 లక్షలకు లడ్డూ ప్రసాదాన్నికైవసం చేసుకున్న అర్బన్ గ్రూప్ అధినేత సామ ప్రణీత్ రెడ్డి

గతేడాది రూ.35 లక్షలు.. ఈసారి మరింత పెరిగిన లడ్డూ వేలం ధర



బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 25 న్యూస్

తెలంగాణలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన బాలాపూర్ గణేశ్ లడ్డూ ప్రసాదం మరోసారి భారీ ధర పలికింది. బాలాపూర్ గణేశ్ ఉత్సవాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లడ్డూ వేలంలో ఈసారి రూ.39 లక్షల ధర పలికింది. వనస్థలిపురం సాహెబ్‌నగర్‌కు చెందిన అర్బన్ గ్రూప్ అధినేత సామ ప్రణీత్ రెడ్డి వేలంలో పాల్గొని రూ.39 లక్షలకు గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు.ప్రతి ఏడాది బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. భక్తులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొనే ఈ వేలం కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం ద్వారా అదృష్టం, శుభఫలితాలు కలుగుతాయని భక్తుల్లో విశ్వాసం ఉంది.గతేడాది బాలాపూర్ గణేశ్ లడ్డూ రూ.35 లక్షలకు వేలం వెళ్లగా, ఈసారి దాని ధర మరింత పెరిగి రూ.39 లక్షలకు చేరింది. దీంతో గతేడాది ధరతో పోలిస్తే ఈసారి లడ్డూ వేలం ధరలో రూ.4 లక్షల పెరుగుదల నమోదైంది.ఈసారి నిర్వహించిన వేలంలో గతంలో లడ్డూను దక్కించుకున్న 32 మంది పాల్గొనడంతో పాటు, కొత్తగా మరో 8 మంది భక్తులు వేలంలో పాల్గొన్నారు. మొత్తం 40 మంది భక్తులు ఉత్సాహంగా వేలంలో పాల్గొనడం బాలాపూర్ గణేశ్ లడ్డూపై ఉన్న ప్రత్యేక భక్తి, ఆదరణకు నిదర్శనంగా నిలిచింది.వేలం ప్రక్రియలో పోటీ ఆసక్తికరంగా సాగింది. చివరకు వనస్థలిపురం సాహెబ్‌నగర్‌కు చెందిన అర్బన్ గ్రూప్ అధినేత సామ ప్రణీత్ రెడ్డి రూ.39 లక్షలకు లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. భారీ మొత్తానికి లడ్డూను దక్కించుకోవడంతో అక్కడి భక్తులు, నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలం కార్యక్రమం ప్రతి ఏడాది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తూ వస్తోంది. వేలం ద్వారా లభించే మొత్తాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించే సంప్రదాయం కూడా కొనసాగుతోంది. దీంతో బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలం కేవలం వేలం కార్యక్రమంగానే కాకుండా భక్తి, సేవ, సామాజిక బాధ్యతలకు ప్రతీకగా నిలుస్తోంది.రూ.39 లక్షలకు బాలాపూర్ గణేశ్ లడ్డూను కైవసం చేసుకున్న సామ ప్రణీత్ రెడ్డికి పలువురు భక్తులు, గణేశ్ ఉత్సవ నిర్వాహకులు అభినందనలు తెలిపారు.

గ్రేస్ ఖాజియా రాణి విద్య రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయం



జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్ 25:

మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్‌కొడకండ్ల ప్రధానోపాధ్యాయురాలు మరియు మండల విద్యాశాఖాధికారిగా సేవలందించిన స్వర్గీయ వై. గ్రేస్ ఖాజియా రాణి సంస్మరణార్థం సంతాప సభను శుక్రవారం రోజు జెడ్ పి హెచ్ ఎస్ కొడకండ్లలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు సమీకరించిన రూ. ఒక లక్ష ఇరవై రెండు వేల ఐదు వందల రూపాయలు ఆర్థిక సహాయాన్ని స్వర్గీయ గ్రేస్ ఖాజియా రాణి కుమార్తె డి . హన్సిక మరియు కుటుంబ సభ్యులకు అందజేశారు.స్వర్గీయ గ్రేస్ ఖాజియా రాణి విద్యారంగానికి అందించిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఆమె కుటుంబానికి మండలంలోని ఉపాధ్యాయుల తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. అశోక్ రెడ్డి, జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం జి చంద్రమౌళి, జి హెచ్ ఎస్, టి జి ఎం ఎస్ ప్రిన్సిపల్స్, కె జి బి వి స్పెషల్ ఆఫీసర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని స్వర్గీయ గ్రేస్ ఖాజియా రాణి సేవలను స్మరించుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రక్తదాన శిబిరం విజయవంతం--బిజేవైఎం రామన్నపేట



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే

,సెప్టెంబర్ 25: రామన్నపేట,ప్రతినిధి

బిజేవైఎం నల్గొండ జిల్లా యువ నాయకులు అక్కేనపల్లి సైదులు ఆధ్వర్యంలోప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగాసెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం రోజు రామన్నపేట మండల కేంద్రంలో రక్తదాన శిబిరం అధిక సంఖ్యలో యువకులు పెద్దలు మహిళలు పాల్గొని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెవైయం నల్లగొండ జిల్లా యువ మొర్చ అధ్యక్షులు కంబాల పల్లి సతీష్ యాదవ్, నల్లగొండ బిజెపి ఉపాధ్యక్షులు మైల నరసింహ,బిజెపి నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏల్ల సంజీవరెడ్డి,జయరపు రామ కృష్ణ ,బిజెపి రాష్ట్ర నాయకులు కన్నేగంటి వేంకటేశ్వర చారి,మాజీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ, మండల కార్యదర్శి భాత్క నరేష్,రేపాక లింగస్వామి, బిజెపి సీనియర్ నాయకులు డోగుపర్తి సుభాష్,కొమ్ము యాదయ్య,సిందం లింగయ్య,ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్ ,కూనూరు సుధాకర్ గుండాల అంజయ్య గౌడ్,కొడారి వెంకటేష్ యాదవ్, మెడబోయిన ఉపేందర్,మందడి శ్రీధర్ రెడ్డి,సింగం లింగుస్వామి,గజం సత్యం,ఎలే వేంకటనర్సయ్య,జల్లా లక్ష్మీనారాయణ,బడూగు యాదగిరి,అప్పం లక్ష్మనర్సయ్య, తిరుమలేష్,యువ మొర్చ నాయకులు దావనూరి అజయ్,నూకలి సైదులు, రేఖ నరసింహ,సంతోష్,సురేష్,పరిమేష్,సైదులు,అజయ్, శివ,శేఖర్, అరవింద్,రామ,కూనూరు నవీన్ సింగం మత్స్య గిరి, షోషబోయిన మాధవ్ యాదవ్,ఎర్రబోయిన వేంకటేష్,సల్ల కార్తిక్,చేరుకు గణేష్,బైరు వేంకన్న,అక్కేనపల్లి రాంబాబు,పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఏఐకేఎస్.ఆల్.ఇండియామహాసభలకు,ఇంటికోమనిషిఊరికోబస్సుకదలాలి,

పాలేరు డివిజన్ కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు



నేలకొండపల్లి సెప్టెంబర్ 25 మీడియా టుడే ప్రతినిధి

ఒకటో తారీకు నుండి 30 తారీకు వరకు ఊరు ఊరు వీధి వీధి ప్రచారం నిర్వహించాలి. రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్ రావుపిలుపునిచ్చారు. శుక్రవారంనేలకొండపల్లి రావెళ్ల సత్యనారాయణ భవన్ లో, ఎలమద్ది లెనిన్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం మండల జనరల్ బాడీ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం డివిజన్ కార్యదర్శి గొడవర్తి నాగేశ్వరరావు డివిజన్ అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్ రావు మాట్లాడుతూ నవంబర్లో జరిగే నల్లగొండలో జరిగే ఆలిండియా కిసాన్ సంఘం 36వ జాతీయ మహాసభల సందర్భంగా మండలంలో అన్ని గ్రామాలలో ఏఐకేఎస్ జెండా ఆవిష్కరణలు జనరల్ బాడీలు అక్టోబర్ నెల 1వ తారీకు నుండి 30వ తారీఖు వరకు జరపాలని పిలుపునిచ్చారు,వ్యవసాయ రంగంలో అనేక ఒడిదుడుకులు వస్తున్న ఈ సందర్భంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని విద్యుత్తు సరళీకరణ చట్టాన్ని రద్దు చేయాలని ప్రతి రైతుకు పండించే పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని మంచి విత్తనాలు నాణ్యమైన పురుగు మందులు అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే డిమాండ్ చేశారు ఇప్పుడు రైతులకు 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించి పంటలు ఎండిపోకుండా కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటూరు అశోక్ కుమార్ రచ్చ నరసింహారావు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రామిరెడ్డి సర్పంచులు బొడ్డు రాంబాబు ఏలూరి రామారావు సంఘం నాయకులు మందడి కోదండ రామారావు పగిడి కత్తుల నాగేశ్వరరావు దండా సూర్యనారాయణ మారుతి కొండలరావు గిరిజాల ఉపేందర్ మేగడ లింగరాజు కంటూ పుల్లయ్య పెద్దిరాజు నరసయ్య గుండు వీరభద్రం ఎడ్ల తిరుపతిరావు భూక్య కృష్ణ అడపాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సహాయ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సిద్ధి వినాయక నిమజ్జనోత్సవం

లడ్డూను 1,36,116 లకు దక్కించుకున్న కౌన్సిలర్ గోలి మమత సంతోష్

గజ్వేల్:25 సెప్టెంబర్ మీడియా టూ డే

గజ్వేల్ పట్టణంలోని వాసవి నగర్‌లో సహాయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు గురువారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. సెప్టెంబర్ 14న ప్రారంభమైన ఉత్సవాలు పది రోజుల పాటు వైభవంగా కొనసాగాయి. ఉత్సవాల చివరి రోజున వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మహిళలు మంగళహారతులు సమర్పించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా వాసవి నగర్‌లో సహాయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం వద్ద పురోహితుడు నందగారి శ్యాంప్రసాద్ సమక్షంలో లడ్డూ వేలంనిర్వహించారు.పోటాపోటీగా సాగిన వేలం పాటలో స్థానిక 2వ వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ రూ.1,36,116కు లడ్డూను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేలంలో భారీ వినాయకుడి లడ్డు దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, వేలంపాటలో దక్కించుకున్న లడ్డూను కాలనీ వాసులందరికీ పంచిపెడతామని తెలిపారు.లడ్డూను దక్కించుకున్న కౌన్సిలర్ గోలి మమత సంతోష్‌ను కాలనీ వాసులు అభినందించారు. లడ్డూ వేలం అనంతరం ప్రత్యేకంగా




అలంకరించిన వినాయక విగ్రహాన్ని మంగళ వాయిద్యాలు, భక్తుల జైకారాల మధ్య ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. యువత ఉత్సాహంగా పాల్గొనగా,మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి వీడ్కోలు పలికారు.అనంతరం నిమజ్జన ప్రదేశానికి చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తిశ్రద్ధలతో వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

ఎమ్మెల్యే జిఎంఆర్ - 36 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 25 :

పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 83 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 35 లక్షల 30 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్దన్, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నర్రా బిక్షపతి, శ్రీకాంత్ బాలరాజు, వెంకటేష్, హమీద్, మధు,



లబ్ధిదారులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ గౌడ్ కుటుంబానికి మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే జిఎంఆర్ పరామర్శ

కుమార్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 25 :

పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడిల శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లు పరామర్శించారు. శ్రీకాంత్ గౌడ్ తండ్రి గడిల కుమార్ గౌడ్ రెండు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఇస్నాపూర్‌లోని శ్రీకాంత్ గౌడ్ నివాసానికి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెళ్లారు. ముందుగా కుమార్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, కుమార్ గౌడ్ మృతికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి ఈ క్లిష్ట సమయంలో అండగా ఉంటామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గడీల కుమార్ గౌడ్ ను పరామర్శించారు. ఇటీవల కుమార్ గౌడ్ తండ్రి గడిల ఈశ్వరయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రసాయన శాస్త్రంలో శ్రీనివాస్ నక్కాకు పీహెచ్‌డీ

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 25 :

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శ్రీనివాస్ నక్కా డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'డిజైన్ ద్వారా విశ్లేషణాత్మక నాణ్యత (ూఎఇ), గ్రీన్ కెమిస్ట్రీ సూత్రాలను ఉపయోగించి ఔషధాలలో నైట్రోసమైన్ ఔషధ పదార్థ-సంబంధిత మలినాల (చీణూ=xం) కోసం రాజ-మీ పద్ధతి అభివృద్ధికి వ్యూహాత్మక విధానాల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాస్ డాక్టరేట్ పరిశోధన, ఔషధాల సంశ్లేషణ, ఫార్ములేషన్, నిల్వ, తయారీ ప్రక్రియల సమయంలో ఏర్పడగల చీణూ=xం తో ముడిపడి ఉన్న, పెరుగుతున్న ఫార్మాస్యూటికల్, రోగి-భద్రతా ఆందోళనలను పరిష్కరిస్తుందని తెలియజేశారు. ఈ అధ్యయనం సిప్రోఫ్లోక్సాసిన్, మోక్సిఫ్లోక్సాసిన్, ఏక్లోఫెనాక్, మెఫెనామిక్ యాసిడ్, టామ్సులోసిన్ తో సహా ఎంపిక చేసిన యాంటీబయాటిక్, యాంటీ-ఇన్ ఫ్లమేటరీ, ఆల్ఫా-1 బ్లాకర్ ఔషధ పదార్థాలు, ఉత్పత్తులలో చీణూ=xం సంశ్లేషణ, విషపూరితత అంచనా, సున్నితమైన పరిమాణీకరణపై దృష్టి సారించిందన్నారు. ఔషధ తయారీలో కఠినమైన నియంత్రణ అవసరాలకు మద్దతునిస్తూ, నాణ్యత నియంత్రణ, రోగి-భద్రతా చర్యలను బలోపేతం చేస్తూ, ఈ మలినాలను ఖచ్చితంగా గుర్తించడానికి, వాటి పరిమాణాన్ని నిర్ధారించడానికి అత్యంత సున్నితమైన ఖూఞజ --మీ /మీ విశ్లేషణా పద్ధతిని అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు. డాక్టర్ శ్రీనివాస్ సిద్ధాంత వ్యాసం



పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించడమే గాక, ఔషధ మలినాల పరిశోధనకు ఆయన చేసిన విలువైన కృషిని అభినందించినట్లు తెలిపారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబును కూడా ప్రశంసించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కొండపోచమ్మ మల్లన్నసాగర్ నిర్వాసితులకు త్వరలో న్యాయం కలెక్టర్ హైమావతి

కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ఆర్‌అండ్ ఆర్ కాలనీల్లో కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన

చెరువుఎఫ్ టీ ఎల్ బౌండరీలు ఫిక్స్ చేయండి తహశీల్దార్ కు ఆదేశం

ఖాళీ భూములు అధీనంలోకి తీసుకోవాలని రెవెన్యూకు సూచన



గజ్వేల్ సెప్టెంబర్ 25మీడియా టూ డే

కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన ఆయా గ్రామాల నిర్వాసితుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి పరిష్కరిస్తామని తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.శుక్రవారం ములుగు మండలం కొండపోచమ్మ సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి పరిధిలోగల మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ లకు అర్ అండ్ ఆర్ కాలనీల సమస్యలు చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నాయని నిర్వాసితులకు సంబంధించిన పరిహారం పునరావాసం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలు ఇళ్ల స్థలాలు ఇతర పెండింగ్ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి వీటికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సంబంధించిన బడ్జెట్ మంజూరు కాగానే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పెండింగ్ అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ప్రభుత్వం అందించాల్సిన ప్రయోజనాలు అర్హత మేరకు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.కొండపోచమ్మ సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో చెరువు



పక్కన నిర్మాణం చేపడుతున్నారని చెరువు యొక్క ఎఫ్ టి ఎల్ బౌండరీ లు ఫిక్స్ చెయ్యాలని దీనికి ఆనుకొని ప్లాట్స్ చెయ్యకూడదని ములుగు తహసిల్దార్ ను ఆదేశించారు.ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్వాసితుల పునరావాసం కోసం భూ సేకరణ చేసి ఎవ్వరికి కేటాయించకుండా ఎలాంటి నిర్మాణం చేపట్టని భూములను వెంటనే అధీనంలోకి తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఇట్టి స్థలాలు ఆక్రమణకు ఎలాంటి పంటలు వెయ్యకుండా ఎల్లప్పుడూ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, సిద్దిపేట ఆర్డీఓ సదానందం, ఆయా మండల తహశీల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా అర్ అండ్ ఆర్ కాలనీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ క్యాంపు కార్యాలయంలో భక్తి సందడి



నిర్మల్, సెప్టెంబర్ 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహానికి శుక్రవారం ఘనంగా నిమజ్జనోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడికి పూజలు చేసి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు.పోలీస్ సిబ్బంది భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయం పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పోలీస్ సిబ్బంది కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్‌తో పాటు 14 మంది డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా: లెఫ్ట్ పోచంపాడ్:
సెప్టెంబర్ 25-2026 (మీడియా టుడే)

నిర్మల్ జిల్లా సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్‌లోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతులు, విద్యా బోధనపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్.. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రణాళికతో సిద్ధం కావాలని సూచించారు. ప్రతి సబ్జెక్టుకు సమయం కేటాయించి, సందేహాలను ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలని అన్నారు. బోర్డుపై గణిత సమస్యలను విద్యార్థులతో సాధింపజేసి, ప్రతిభ చూపిన వారికి పెన్నులను బహుమతిగా అందించారు.

అనాసాగరంప్రాథమికపాఠశాలలో భోజనాన్నిపరిశీలించిన కే రవిబాబు




నేలకొండపల్లి సెప్టెంబర్ 25 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని నేలకొండపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి కె రవి బాబు. పరిశీలించారు. ఆయనవిద్యార్థులనుమెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్కూల్ టాయిలెట్ కిచెన్ గార్డెన్ లను ఆయన పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులను చదివించడంతోపాటు విద్యార్థుల ప్రతిభను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి చలపతిరావు.పాఠశాల హెడ్మాస్టర్ కోటేశ్వరావు. టీచర్ గోవిందరావు. అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ వైర్ తెగిపడి పాడి గేదె మృతి

కన్నీరుమున్నీరవుతున్న రైతు




జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే సెప్టెంబర్25:

విద్యుత్ తీగ తెగిపడి ఓ రైతుకు చెందిన పాడి గేదె విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన కొడకండ్ల మండలం నరసింగపురం గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన రైతు కొడగని అంజయ్య రోజూలాగే తన గేదెను మేతకు తోలుకెళ్తుండగా, మార్గమధ్యలో విద్యుత్ స్తంభం నుంచి ప్రమాదవశాత్తు కిందపడి ఉన్న విద్యుత్ తీగ తగలడంతో గేదె తీవ్ర విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.కళ్లముందే జీవనాధారమైన పాడి గేదె మృతి చెందడంతో రైతు అంజయ్య కన్నీరుమున్నీరయ్యారు. సుమారు వేల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని, వ్యవసాయంతో పాటు పాడి ద్వారానే జీవనం సాగిస్తున్న తమ కుటుంబాన్ని ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు ఆదుకోవాలని రైతు వేడుకున్నారు. విద్యుత్ తీగలు వదులుగా, ప్రమాదకరంగా వేలాడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానిక గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడికి తక్షణమే తగిన నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

ఎఫ్ఎల్ఎన్ పర్యవేక్షణ పేరుతో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై పెడుతున్న ఒత్తిడి తగ్గించాలి

తపస్ కరీంనగర్ జిల్లా శాఖ



మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి సెప్టెంబర్ 25

తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు లో భాగంగా విద్యార్థులలో నిర్దేశించిన కనీస సామర్థ్యాల సాధన కొరకు ఎఫ్ ఎల్ ఎన్ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమం జరుగుతోంది. క్షేత్రస్థాయిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో తరగతి గదుల లేమి బహుళ తరగతుల బోధన అరకొర వసతులు ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల హాజరు తక్కువగా ఉండడం తల్లిదండ్రుల సహకారం సరిగా లేకపోయినప్పటికీ తరగతి గదిలో కనీస విద్యాసామర్థ్యాలు సాధనలో ఉపాధ్యాయులు నిరంతరం సేవా తత్పరత అంకితభావంతో విద్యార్థులలో నిర్దేశించిన సామర్థ్యాల సాధనలో శక్తి మేరకు కృషి చేయడం జరుగుతుంది. అంతేకాకుండా కాంప్లెక్స్ సమావేశాలు, మధ్యాహ్న భోజనం పర్యవేక్షణ, జజజు రిజిస్టర్ల నిర్వహణ,ఎఫ్ ఆర్ ఎస్ అటెన్ ఎంట్రీలు మొదలగు కార్యక్రమాల నిర్వహణతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో ఫ్రెండ్లీ అడ్వైజరి టీం ల పేరుతో అధికారులు ఎఫ్ ఎల్ ఎన్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి టీం లీడర్ మరియు సభ్యులు అదే క్యాడర్ కలిగిన వారితో పర్యవేక్షణ పేరుతో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేయడంపట్ల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు "అన్నమనేని తిరుపతిరావు ప్రధాన కార్యదర్శి జారతి నర్సయ్య ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు ఎఫ్ ఎల్ ఎన్ పర్యవేక్షక టీంలు పాఠశాలలను సందర్శించిన సమయంలో ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేయకుండా సామర్థ్యాల సాధన సంబంధించిన సూచనలు బెస్ట్ ప్రాక్టీస్ తెలియపరిచినట్లయితే లోపాలను సరిదిద్దుకొని ప్రభుత్వం ఆశించిన కనీస సామర్థ్యాల సాధనలో ఉపాధ్యాయులు సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తద్వారా విద్యార్థులకు ఉపయోగకరంగా ఉపాధ్యాయులకు ప్రోత్సాహకంగా ఉంటుందని ఆ దిశగా పర్యవేక్షణ ఉండాలని తెలియజేశారు.

నేడు గొర్రెలు-మేకల బీమా పథకం అమలు

గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల సమావేశం -ఇద్దరు రాష్ట్ర మంత్రుల రాక

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 25 :

కరీంనగర్ జిల్లా గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంఘం ఆధ్వర్యంలో, జిల్లాలో ఉన్న గొర్రెలు-మేకల పెంపకం దారులకు నేడు స్థానిక ఇందిరా భవన్ లో ప్రత్యేక సమావేశం జరగనుంది. రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమాభి వృద్ధి, మత్స్య శాఖ మరియు క్రీడలు యువజన వ్యవహారాల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర రవాణా శాఖ మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర గొర్రెలు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరితా, తిరుపతయ్య రాష్ట్ర గొర్రెలు-మేకల అభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ డా.బి.సుబ్బారాయుడు హాజరు కానున్నారు. సన్న జీవాల పెంపకంలో తరచుగా ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాల వలన నష్టాలు సంభవించడం సర్వసాధారణం. పెంపకం దారులు ఈ నష్టాలను తప్పించుకోవటానికి ఉన్న పరిష్కారం జీవాల బీమా.అలాంటి ఉపయోగకరమైన బీమా పథకం ప్రస్తుతం జీవాల పెంపకం దారులకు అందుబాటులోకి వచ్చింది. నేడు జరగబోయే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఈ గొర్రెలు-మేకల బీమా పథకాన్ని ప్రారంభిస్తారు. 3 వేల రూపాయల ప్రీమియం నుండి 8 వేల రూపాయల వరకు ప్రీమియం ఉండే గొర్రెల బీమా పథకంలోని పూర్తి వివరాలను నేడు కార్యక్రమంలో మంత్రి వివరిస్తారు. నేటి ప్రత్యేక సమావేశంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు, ఆస్తుల పంపిణీ గురించి పలు విషయాలు చర్చించడం జరుగుతుందని, కరీంనగర్ జిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖాధికారి డా. ఎన్. లింగారెడ్డి తెలియచేశారు. జిల్లా గొర్రెలు మేకల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు గా నూతనంగా ఎన్నికైన బాసవేని మల్లయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని జిల్లా అధికారి డా. లింగారెడ్డి తెలిపారు.

ఫామ్ పౌండ్‌లతో నీటి నిల్వ.. పంటలకు భరోసా

ఉద్యాన శాఖ జిల్లా అధికారి పి. సోమేశ్వరరావు

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,సెప్టెంబర్ 25.

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి. సోమేశ్వరరావు సూచించారు. పంటలకు అవసరమైన నీటి లభ్యతను పెంచుకునేందుకు రైతులు తమ పొలాల్లో ఫామ్ పౌండ్‌లను ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలని తెలిపారు.శుక్రవారం గుమ్మడిదల మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో రైతు సురేందర్‌రెడ్డి పొలంలో ఏర్పాటు చేసిన ఫామ్ పౌండ్‌ను జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి. సోమేశ్వరరావు, డివిజన్ ఉద్యాన శాఖ అధికారి జి. అనూషారెడ్డితో కలిసి పరిశీలించారు. ఫామ్ పౌండ్ ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం వల్ల అవసరమైన సమయంలో పంటలకు సాగునీటిగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనప్పుడు నీటి కొరతను కొంతమేర అధిగమించేందుకు ఫామ్ పౌండ్‌లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.టమాటాలో స్టేకింగ్ పద్ధతిపై పరిశీలన,అనంతరం నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రైతు సుధాకర్‌రెడ్డి పొలంలో సాగు చేస్తున్న టమాటా పంటను ఉద్యాన శాఖ అధికారులు పరిశీలించారు. టమాటాలో అమలు చేస్తున్న స్టేకింగ్ పద్ధతిని పరిశీలించి, రైతుకు పలు సూచనలు చేశారు.కూరగాయల సాగులో స్టేకింగ్ పద్ధతిని అవలంబించడం వల్ల మొక్కలు నేలపై పడిపోకుండా బలంగా పెరుగుతాయని అధికారులు తెలిపారు. దీని ద్వారా పంటకు గాలి, వెలుతురు సక్రమంగా అందడంతో పాటు పంటను ఎక్కువ కాలం కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఫలితంగా దిగుబడి పెరగడంతో పాటు నాణ్యమైన కాయలు లభించి రైతులకు మెరుగైన ధర వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు.రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించేలా ఉద్యాన



శాఖ తరఫున అవసరమైన సాంకేతిక సూచనలు, సలహాలు అందిస్తామని అధికారులు తెలిపారు. నీటి సంరక్షణతో పాటు పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు.

సఖి కేంద్రం సేవలు మరింత సమర్థవంతంగా అందించాలి

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్



కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

మహిళలకు రక్షణ, న్యాయ సహాయం, కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైన సేవలను అందిస్తున్న సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ సూచించారు. శుక్రవారం ప్యానల్ అడ్వకేట్లతో కలిసి కరీంనగర్ సఖి వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించిన ఆయన, కేంద్రంలో నమోదవుతున్న కేసులు, బాధితులకు అందుతున్న న్యాయ సహాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం తదితర సేవలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లు, కేసు ఫైళ్లు, రికార్డులను పరిశీలించి, కేసుల పురోగతిపై సమీక్షించారు. షెల్టర్ రూమ్, కౌన్సెలింగ్ గదులు, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో పాటు బాధితులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్, సఖి కేంద్రం ద్వారా దాఖలయ్యే గృహహింస కేసులను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖలు, లీగల్ కౌన్సిల్, సఖి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. బాధితుల గోప్యతను కాపాడుతూ వారి హక్కులు, అందుబాటులో ఉన్న న్యాయ పరిహారాలపై అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయ సహాయం అవసరమైన బాధితులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్ తణుకు, ప్యానల్ అడ్వకేట్లు ఏ. కిరణ్ కుమార్, పెరుక రంగయ్య, సి.హెచ్. చంద్రప్రకాష్ రెడ్డి, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ దామెర లక్ష్మి, లీగల్ కౌన్సిలర్ ఎన్. సంధ్యారాణి, సోషల్ కౌన్సిలర్ రేణుక, కేస్ వర్కర్ పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

రబీ సాగుకు సమగ్ర కార్యాచరణ

విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ముందస్తు ప్రణాళిక

సాగునీటి లభ్యతను బట్టి పంటల ఎంపికకు సూచనలు

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,సెప్టెంబర్ 25:

రానున్న రబీ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యత, పంటల సాగు పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రబీ కార్యాచరణ ప్రణాళిక--2026-27ను రూపొందించేందుకు శుక్రవారం సంగారెడ్డి ఐడీఓసీలోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని రబీ సాగుపై సమగ్రంగా చర్చించారు.తెలంగాణ వ్యవసాయ శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాబోయే రబీ సీజన్‌లో జిల్లాలోని వివిధ మండలాల్లో రైతులు చేపట్టనున్న పంటల సాగు, వాటికి అవసరమైన విత్తనాలు, ఎరువుల లభ్యత, సాగునీటి వనరులు తదితర అంశాలపై చర్చించారు. మండలాల వారీగా పంటల సాగు విస్తీర్ణాన్ని అంచనా వేసి, అందుకు అనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువులను ముందుగానే అందుబాటులో ఉంచేలా కార్యాచరణ రూపొందించినట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు సాగునీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకునేలా సూచనలు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. నీటి వనరులు, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను సాగు చేయడం ద్వారా రైతులు మెరుగైన ఫలితాలు సాధించేలా శాస్త్రీయ సలహాలు అందించాలని అధికారులకు సూచించారు.రబీ సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్ తెలిపారు. పంటల ఎంపిక నుంచి సాగు పద్ధతులు, చీడపీడల నివారణ, నీటి యాజమాన్యం వరకు రైతులకు అవసరమైన



సాంకేతిక సలహాలు అందించాలని పేర్కొన్నారు. మండలాల వారీగా పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైతులకు అవసరమైన సూచనలు చేయాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వసంతకుమారి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి జగన్నాథం, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె. అరుణ తదితరులు పాల్గొన్నారు.

బోసిలో వైభవంగా వినాయకుడి ఉత్సవాలు

- 12 రోజుల ఉత్సవాలకు ఘన ముగింపు - భక్తులతో కిక్కిరిసిన బోసి ఘనంగా వినాయకుడి ఊరేగింపు

- రూ 71 వేలకు లడ్డూ వేలం - భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు



తానూర్ సెప్టెంబర్ 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

తానూర్ మండలం బోసి గ్రామంలోని వరసిద్ధి కర్ర వినాయకుడి ఉత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. 12 రోజుల పాటు కొనసాగిన ఉత్సవాల్లో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలు, దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో గ్రామమంతా 12 రోజుల పాటు పండగ వాతావరణం నెలకొంది.ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు కలిసి వరసిద్ధి కర్ర వినాయకుడిని ట్రాక్టర్‌పై ఊరేగించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చెరువు నీటిని చల్లి సంప్రదాయబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించి, స్వామివారిని తిరిగి ఆలయంలో భద్రపరిచారు.

అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

12 రోజుల ఉత్సవాల సందర్భంగా బోసి గ్రామానికి దూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు అన్ని ఏర్పాట్లు చేశారు.

12 రోజుల పాటు అన్నదానం

ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 12 రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించారు.

వేలం పాటలో భక్తుల ఉత్సాహం

ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వరసిద్ధి కర్ర వినాయకుడికి సంబంధించిన లడ్డూ, పాలక బలపం, కాపీ-పెన్ను, కండువా తదితర వస్తువులను భక్తులు వేలం పాటలో దక్కించుకున్నారు. లడ్డూను పసుల భోజన్న (బోసి) రూ.71,000లకు దక్కించుకున్నారు. పాలక బలపాన్ని మదస్తు ఎంగులు (బోసి) రూ.12,000లకు దక్కించుకున్నారు. కాపీ-పెన్నును జక్క హన్మండ్లు (బోసి) రూ.5,100లకు, కండువాను కనకాపూర్ లక్ష్మణ్ (బోసి) రూ.5,500లకు దక్కించుకున్నారు. చిన్న కండువాను సబ్బన్ రఘు (బోసి) రూ.2,800లకు వేలం పాటలో దక్కించుకున్నారు.

కులమతాలకు అతీతంగా ఐక్యత

గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. 12 రోజుల పాటు కొనసాగిన ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో గ్రామస్థులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఉత్సవాల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



కేపీహెచ్‌బీ 3వ ఫేజ్ ఎల్ఐసీ ఫ్లాట్స్‌లో ఘనంగా వినాయక నవరాత్రి వేడుకలు

కేపీహెచ్‌బీ, సెప్టెంబర్ 25 (మీడియా టుడే ప్రతినిధి)



కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ ఎల్ఐసీ ఫ్లాట్స్‌లో వీఎస్‌బీ పంతులు, వెంకట్ నారాయణ ఆధ్వర్యంలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి కోఆర్డినేటర్ శ్రీ రెడ్డి సతీష్ ఆరోరా ముఖ్య అతిథిగా హాజరై శ్రీ వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాతూరి గోపి, గోర్తి రాజేష్, రాయ్, వలవల నాయుడు, బి. రవి, వెంకట్ నారాయణ, సత్యనారాయణ, చైతన్య, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తిరుమల, సెప్టెంబర్ 25 (మీడియా టుడే ప్రతినిధి)



ఓం నమో వెంకటేశాయకూకట్‌పల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ మాధవరం కృష్ణారావు శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయాన్ని సందర్శించి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ మామిడాల రవీందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, వెంకట్ రాజు, రామకృష్ణ చౌదరి తదితరులు శ్రీవారిని దర్శించుకున్నారు.

రూ.76 వేలకు గణపతి లడ్డూ

ఊట్లలో వైభవంగా నిమజ్జనోత్సవం



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 25.

జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఊట్లలో గణపతి నిమజ్జనోత్సవం గురువారం ఘనంగా జరిగింది. వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంలో మాజీ ఉపసర్పంచ్ ప్రతాప్‌రెడ్డి రూ.76 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం లడ్డూను ఆయన కుమారుడు సుప్రీత్‌రెడ్డికి అందజేశారు.గణపతి శోభాయాత్ర గ్రామ పురవీధుల్లో కన్నులపండువగా సాగింది. మహిళలు, చిన్నారుల కోలాటాలు, బతుకమ్మ పాటలు.. యువకుల నృత్యాలతో సందడి నెలకొంది. కౌన్సిలర్లు బత్తుల మహేష్‌యాదవ్, బి. వెంకటేష్, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బొజ్జ గణనాథులకు ఘన స్వాగతం పలికిన టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 25 న్యూస్

గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో భాగంగా కొత్తపేట చౌరస్తాలో గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్రకు ఘన స్వాగతం లభించింది. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నిమజ్జనానికి తరలివెళ్తున్న బొజ్జ గణనాథులకు ఘన స్వాగతం పలికారు.గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ చైర్మన్ పున్న గణేష్ నేత, సెక్రటరీ బండి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి గారు గణనాథుల విగ్రహాలపై పూలవర్షం కురిపించి భక్తులకు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గణేష్ నిమజ్జన శోభాయాత్రను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో బాధ్యతాయుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనరాజ్ గౌడ్, ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పిడి లింగస్వామి గౌడ్, బీసీ సంఘం నాయకులు గట్ల రవీంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కుల్ల శివ ప్రసాద్, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, యాదవ్ రెడ్డి, పందుల వెంకటేష్ గౌడ్, జ్ఞానేశ్వర్ యాదవ్, జగన్నాథం, భూపాల్ రెడ్డి, జంగారెడ్డి, పగడాల ఎల్లయ్య, బర్రె రాజకుమార్, ఇమ్రాన్ అలీ, పెద్దపూర సైదులు, లక్ష్మీనారాయణ, చిలుకరాజు సాయి జగదీష్, రంజిత్, సంతోష్, భాస్కర్, భార్గవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.

ఉప్పరపల్లిలో రూ.25,116కు లడ్డూ వేలం



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, చెన్నారావుపేట

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భీమ్ సేనా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంపాటలో బొమ్మెర రాజు--కల్పన దంపతులు రూ.25,116కు లడ్డూను దక్కించుకున్నారు. దీంతో వరుసగా మూడోసారి రూ.20 వేలకు పైగా లడ్డూ వేలం పలకడం విశేషం.భీమ్ సేనా యూత్ వ్యవస్థాపకులు బొమ్మెర సతీష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తమ గ్రామంలో లడ్డూ వేలం అధిక ధరకు జరగడం సంతోషంగా ఉందన్నారు. వేలంపాటలో పాల్గొన్న భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు నవీండ్ల సుమన్, ప్రధాన కార్యదర్శి నవీండ్ల పవన్, కోశాధికారి బొమ్మెర మహేందర్, ఉపాధ్యక్షులు అఖిల్, మణికంఠతో పాటు కార్యవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులు తప్పక ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి:ఏఈఓ వెంకట్ రెడ్డి



నడిగూడెం, సెప్టెంబర్ 25. మీడియా టుడే:

మండల పరిధిలోని రామాపురం గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట్ రెడ్డి నిర్వహించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి హాజరై రైతులకు సూచనలు చేశారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి అనేది ఆధార్ తరహాలో రైతుకు ప్రత్యేక గుర్తింపు నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోపోతే పీఎం కిసాన్, రైతు భరోసా డబ్బులు జమ కావని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ వర్క్ ఫెర్టిలైజర్ సేల్ యాప్ లో రైతులకు యూరియా కట్టలు రావని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నట్లు తెలిపారు. తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్లు నరసింహారావు, మోహన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం యువత కృషి చేయాలి



నడిగూడెం, సెప్టెంబర్ 25 మీడియా టుడే:

మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం యువత పాటుపడాలని మత్తు వ్యసనాల నుండి దూరంగా ఉండాలని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఫణీశ్వర్ విద్యార్థులను కోరారు. శుక్రవారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నషాముక్తుభారత్ కార్యక్రమంలో పాల్గొని మత్తు పదార్థాల వల్ల కలిగే హాని గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు .కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ జాతీయ సేవా పథకం అధికారులు శ్రీధర్ నాగరాజు అధ్యాపకులు కృష్ణ మహేష్ ఉపేందర్ కొల్లు శ్రీనివాస్ డి శ్రీనివాస్ వీరన్న తదితరులు పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు.

కూకటపల్లి లోని మూసాపేట్ కా రాజా మహా గణపతి నిమజ్జన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు

కూకట్పల్లి, సెప్టెంబర్ 25 (మీడియా టుడే ప్రతినిధి)



నవ యువక యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆహ్వానం మేరకు మూసాపేట్‌లో నిర్వహించిన 'కా రాజా మహా గణపతి' నిమజ్జన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మహా గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా ప్రశాంతంగా సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.కార్యక్రమంలో రాజేందర్, లక్ష్మణ్, రమణ, అస్లాం, కుమారస్వామి, జగదీష్, వాసు తదితరులతో పాటు నవ యువక యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టకు తరలిరండి

ఉద్యమకారుల ఫోరం వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి- దొమ్మటి కిరణ్ కుమార్

- 33 జిల్లాల నుంచి ఉద్యమకారులు తరలిరావాలి

- ఈ నెల 27న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 25:



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవాన్ని ఈ నెల 27న యాదగిరిగుట్టలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర మీడియా కన్వీనర్ దొమ్మటి కిరణ్ కుమార్ రావు, కో-కన్వీనర్ కీర్తి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఉద్యమకారులు, ఉద్యమకారిణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. గత తొమ్మిదేళ్లుగా ఉద్యమకారులను ఏకం చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి ఫోరం నిరంతరం పోరాడుతోందన్నారు. వేలాది మంది ఉద్యమకారులకు అండగా నిలిచి, ఉద్యమ కమిటీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించడంతో పాటు హైకోర్టును ఆశ్రయించి విజయం సాధించిన ఘనత ఫోరంకు దక్కుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గరిక సుధాకర్, శ్రీనివాస్, శివకుమార్, నర్రా శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రావు, శ్రీకాంత్, మహి తదితరులు పాల్గొన్నారు.

చలో యాదగిరిగుట్ట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తొమ్మిదవ వార్షికోత్సవం

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్

ఉప్పల్, సెప్టెంబర్ 25, మీడియా టుడే:



ఉద్యమకారుల ఫోరం 9వ వార్షికోత్సవాన్ని లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సన్నిధిలో నిర్వహించుటకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. చీమ. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు యాదగిరిగుట్ట లోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో జరగబోయే సమావేశానికి రాష్ట్రంలోని నలుమూలల నుండి 33 జిల్లాల ఉద్యమకారులు, ఉద్యమ కారినీలు తరలి వచ్చి ఉద్యమకారుల ఫోరమ్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్ కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 9 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఉద్యమ కారులను ఫోరం ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఉద్యమ కారులను ఏకం చేసి ఉద్యమ స్ఫూర్తిని చాచిన ఉద్యమకారుల ఫోరమ్ అలుపు ఎరగని పోరాటం చేసి వేలాది మంది ఉద్యమ కారులకు అండగా నిలిచినది ఈ సమావేశం (ఆదివారం) ఈనెల 27వ తేదీన ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని గరిక సుధాకర్ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కీర్తి శ్రీనివాస్ , దొమ్మటి కిరణ్ కుమార్ రావు,శ్రీనివాస్, శివ కుమార్,ఎరువా అశోక్, బండ వినేష్, రాజేశ్వర్ రావు, శ్రీకాంత్, మహి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు ఆధార్ తరహాలో "విశిష్ట" గుర్తింపు కార్డులు

ఏవో డాకేశ్వర్ గౌడ్



చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 25

చిన్నంబావి :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు పొందాలంటే రైతులకు ఇకనుంచి కచ్చితంగా విశిష్ట గుర్తింపు కార్డు ఉండాలి. " 11 నెంబర్లతో ఐడి కార్డ్ ఉన్న రైతులకు కేంద్ర పథకాలు సక్రమంగా అందుతాయి అకాల వర్షాలు ,ప్రకృతి విపత్తులు సమయంలో నమోదు చేస్తే రైతు పంట సాగు చేసిన పూర్తి వివరాలు తెలుస్తాయి మరియు పీఎం కిసాన్, పంటల బీమా ఇతర కేంద్ర పథకాలు రైతులకు సకాలంలో అందుతాయి.ప్రతి రైతు ఆధార్ మరియు ఆధార్ తో అనుసంధానమైన మొబైల్ నెంబరు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి సంప్రదించగలరు అని ఏవో డాకేశ్వర్ గౌడ్ అన్నారు. చిన్నంబావి మండలం సంబంధించి మొత్తము రైతులు10869ఇందులో8051రైతులు నమోదు చేసుకున్నారు. ఇంకా2818 రైతులు నమోదు చేసుకోలేదు. ఈ విషయం గమనించి నమోదు చేసుకోగలరని ఆయన అన్నారు. అందులో భాగంగా అయ్యవారిపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. కార్య క్రమంలో సర్పంచ్ పద్మావతమ్మ , ఉప సర్పంచ్ లింగస్వామి , వార్డ్ నెంబర్ కృష్ణ , ఏవో డాకేశ్వర్ గౌడ్ , ఏ ఈ ఓ మేఘన, పంచాయతీ సెక్రటరీ, మరియు రైతులు పాల్గొన్నారు.

వందేమాతరం సామూహిక గాన కార్యక్రమం ఘనంగా నిర్వహణ

"ఒకే సమయం -- ఒకే స్వరం -- వందేమాతరం" నినాదంతో కరీంనగర్‌లో దేశభక్తి వెల్లువ.

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే సెప్టెంబర్ 25 :

కరీంనగర్‌లో " నమామి భారతమ్" లక్ష్యంతో, వందేమాతరం గీతం 150వ సంవత్సరాన్ని పురస్కరించుకుని "ఒకే సమయం – ఒకే స్వరం వందేమాతరం" అనే నినాదంతో విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సామూహిక వందేమాతరం గాన కార్యక్రమం కరీంనగర్‌లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సరస్వతీ శిశుమందిర్ హైస్కూల్, కరీంనగర్లో సుమారు 1200 మంది విద్యార్థులు, 100 మంది సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని ఒకే సమయానికి ఒకే స్వరంతో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు, ఆచార్యులు, తల్లిదండ్రుల్లో దేశభక్తి, జాతీయ భావం ఉప్పొంగేలా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వందేమాతరం 150 వ ఉత్సవ సమితి అధ్యక్షులు డా. ఎడవెల్లి విజయేందర్ రెడ్డి ముఖ్య వక్తగా హాజరై వందేమాతరం గీతం చారిత్రక ప్రాధాన్యతను, స్వాతంత్ర్యోద్యమంలో అది పోషించిన పాత్రను వివరించారు. వందేమాతరం కేవలం ఒక గీతం మాత్రమే కాకుండా భారతమాత పట్ల భక్తి, దేశం పట్ల గౌరవం, జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి అతిథులుగా బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ బొడ్ల గీతారాణి, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, బొడ్ల శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, కాటం రవీందర్, పోలు సత్యనారాయణ, సముద్రాల నాగేశ్వరరావు, తణుకు మహేష్, అప్పిడి వకుళాదేవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ మాట్లాడుతూ, వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని రగిలించిన మహత్తర గీతమని పేర్కొన్నారు. 150 సంవత్సరాల వందేమాతరం చరిత్రను స్మరించుకుంటూ, నేటి తరం విద్యార్థులకు దేశభక్తి, జాతీయ సమైక్యత, భారతీయ సంస్కృతి పట్ల గౌరవభావాన్ని పెంపొందించడం ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఒకే సమయంలో దేశవ్యాప్తంగా కోట్లాది మంది భారతీయులు వందేమాతరం ఆలపించడం ద్వారా దేశ ఐక్యతను, సమగ్రతను చాటడం ఈ కార్యక్రమం ప్రత్యేకత అని అన్నారు.

పలు విద్యాసంస్థల్లోనూ సామూహిక గానం :

కరీంనగర్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పలు విద్యాసంస్థల్లో కూడా విద్యాభారతి ఆధ్వర్యంలో వందేమాతరం సామూహిక గాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యాభారతి కార్యకర్తలు, ఆచార్యులు వివిధ పాఠశాలలకు వెళ్లి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమాల్లో జాన్సన్ అండ్ గ్లోబల్ హై స్కూల్, అచీవర్స్ ఆక్టివ్ హై స్కూల్, విజ్ఞాన్ హై స్కూల్, రిషి కాన్వెంట్, బ్లూ బెల్స్, ణణఖ--ఖ్, విద్యాదరి, కాకతీయ, మాతృశ్రీ, మానేర్, సాయి మానేర్, శ్రీరామ విద్యాలయం--తిమ్మాపూర్, చాణక్య హై స్కూల్, వేద హై స్కూల్, కేంబ్రిడ్జి ప్రైమరీ స్కూల్, శ్రీ సరస్వతీ విద్యాలయం--గంగిపెల్లి, నేచర్ స్కూల్, శారదా విద్యానికేతన్, సిద్ధార్థ స్కూల్ హై స్కూల్, ూ= ప్రైమ్, ఢిల్లీ డిఫెన్స్ కాలేజీ, వాణినికేతన్ తదితర విద్యాసంస్థల విద్యార్థులు, ఆచార్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ పాఠశాలల్లో ఒకే సమయానికి విద్యార్థులు, ఆచార్యులు కలిసి "వందేమాతరం" ఆలపిస్తూ జాతీయ



ఐక్యతను, దేశభక్తిని చాటారు. పాఠశాలల మధ్య సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో దేశ చరిత్ర, స్వాతంత్ర్యోద్యమం, భారతీయ సంస్కృతి పట్ల అవగాహనను పెంపొందించేలా సాగింది.వందేమాతరం 150వ సంవత్సరాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సామూహిక గాన కార్యక్రమం ద్వారా దేశ ఐక్యత, జాతీయ సమైక్యత, భారతీయ సంస్కృతి పట్ల గౌరవం, దేశభక్తి భావాలను విద్యార్థుల్లో పెంపొందించడం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.కరీంనగర్‌లోని వివిధ విద్యాసంస్థలు ఒకే కార్యక్రమంలో భాగస్వాములై, ఒకే సమయంలో ఒకే స్వరంతో వందేమాతరం ఆలపించడం ద్వారా "భిన్నత్వంలో ఏకత్వం -- ఏకత్వంలో భారతీయత" అనే భావనను చాటిచెప్పారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ఆచార్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభారతి కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బుర్ర పరశురామ్ గౌడ్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 25

సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర పరశురామ్ గౌడ్ మాట్లాడుతూ కల్లు గీత వృత్తిదారులు ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడి మరణించినా శాశ్వత వికలాంగులైనా ప్రభుత్వం వెంటనే గీత కార్మికుని కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదానికి గురైన గీత కార్మికుల పంచినామా విషయంలో ఎక్సైజ్ శాఖ వారు వివిధ నిబంధనలు విధించి ఇబ్బందులు చేయకూడదన,ఏండ్ల తరబడి గీత కార్మికుల హక్కుల గురించి గౌడ సామాజిక వర్గ సమస్యల పైన ఎన్నిసార్లు ప్రభుత్వాలకు విన్నవించు కున్నా పట్టించుకోవడం లేదు గీత వృత్తికి ప్రాధాన్యత ఇవ్వాలని మారుతున్న సమాజంలో కళ్ళు వృత్తికి గౌడ సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ,ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియా డబ్బులను వెంటనే విడుదల చేయాలని జనగామ జిల్లాకు



తీసుకురావాలని ప్రభు త్వానికి విజ్ఞప్తి చేయడం జరిగినది. చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని సర్వాయి పాపన్న చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్పించాలని గీత కార్మికుల ప్రమాదాల నివారణ కొరకు ప్రభుత్వం వెంటనే ప్రమాదాల నివారణ అమలు చేయాలని గీత వృత్తిని ఒక పరిశ్రమగా మార్పు తీసుకురావాలని ఔషధ సహజ గుణాలు కలిగిన నీరాను నీరా సెంటర్లు ఏర్పాటు చేసి నిలువ ఉండే విధంగా ఉపయోగములోకి

భూముల రీ సర్వే ప్రక్రియపై అవగాహన సదస్సు



మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 (మీడియా టుడే):

మిర్యాలగూడ మండల పరిధిలో భూముల రీ సర్వే ప్రక్రియపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు గోగువారిగూడెం గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఆర్డీవో రమణారెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ భూముల రీ సర్వే ద్వారా భూ రికార్డులను పకడ్బందీగా రూపొందించడంతో పాటు, భూ యజమానులకు స్పష్టమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రీ సర్వే ప్రక్రియపై రైతులకు, ప్రజలకు ఉన్న సందేహాలను అధికారులు నివృత్తి చేయాలని సూచించారు. భూ రికార్డుల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వియత్నాం పర్యటనకు ఎంపికైన మర్కూక్ ఉపాధ్యాయుడు

ఓంకార్ రాధాకృష్ణకు ఎంఈవో ఘన సత్కారం

మర్కూక్ సెప్టెంబర్ 25మీడియా టూ డే

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వియత్నాం విద్యా పర్యటనకు మర్కూక్ మండలానికి చెందిన ఉపాధ్యాయుడు ఎంపిక య్యారు. మండల పరిధిలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు ఓంకార్ రాధాకృష్ణ అంత ర్జాతీయ అధ్యయన బృం దంలో చోటు దక్కించుక ోవడం పట్ల మండల విద్యాధికారి హర్షం వ్యక్తం చేశారు వియత్నాం దేశ విద్యా వ్యవస్థ, ఆధునిక బోధనా పద్ధతులను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక బృందాన్ని పంపిస్తోంది.ఈ సందర్భంగా మర్కూక్ మండల విద్యాధికారి వెంకటరాములు, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశం ఓంకార్ రాధాకృష్ణను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంఈవో వెంకటరాములు మాట్లాడుతూ.. మన మండల ఉపాధ్యాయుడికి అంతర్జాతీయ స్థాయి పర్యటన అవకాశం రావడం గర్వకారణమన్నారు. వియత్నాంలోని నూతన బోధనా విధానాలను నేర్చుకొని మన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుమ్మ కుమార్, భూపతిరెడ్డి, కమలాకర్ రెడ్డి, రవీందర్, కనకారావు, వెంకటేష్, సంధ్యారాణి, ఉమారాణి, సరితాదేవి తదితరులు పాల్గొన్నారు.

శనగల రాధాకృష్ణ అనాధశ్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న ఆదిత్య



కోదాడ సెప్టెంబర్ 25 (మీడియా టుడే-:)

కోదాడలో శుక్రవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ఐపిసి చల్లా లక్ష్మీనరసయ్య, కుమారుడు ఆదిత్య పుట్టినరోజు సందర్భంగా స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రంలోని పిల్లలకు అల్పాహారం,, అరటి పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ బాబు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని తెలియజేయడం జరిగింది ఇంతకుముందు కూడా ఎన్నో సేవా కార్యక్రమాలను వాసవి క్లబ్ ఐపిసి చల్లా లక్ష్మీ నరసయ్య, నిర్వహించడం జరిగిందని ఇంకా ముందుముందు కూడా ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ వాసవి మాత అమ్మవారిని కోరుకుంటూ వారి కుటుంబం పై ఆశీస్సులు ఉండాలని కోరుకోవడం జరిగింది, హాజరైన వాసవి క్లబ్ అధికారులు,, ఆశ్రమం స్టాఫ్ ,,ఆశ్రమం పిల్లలు అందరూ కూడా ఆదిత్య కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి పాండు, సెక్రెటరీ ఉప్పల అశోక్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్ సి వంగవీటి నాగరాజు, సెక్రటరీ సర్వీసెస్ జగిని ప్రసాద్, జెడ్ సి సేకు శ్రీనివాసరావు, ఐపిసి వంగవీటి లోకేశ్వరరావు, ఐపిసి చల్లా లక్ష్మీనరసయ్య , డిస్టిక్ అడిషనల్ సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు, డిస్టిక్ అడిషనల్ ట్రెజరర్ బండారు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గుడుగుంట్లసాయి,, చిత్తలూరి భాస్కరరావు ఆర్యవైశ్య నాయకులు రాయపూడి వెంకటనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మౌనిక

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 25):



నాగర్ కర్నూల్ జిల్లాకోడేరు మండలం రాజాపూర్ హైస్కూల్లో 8వ, తరగతి చదువుతున్న ఇప్పటూరి మౌనిక జాతీయ స్థాయి అత్య పత్య పోటీలకు ఎంపికైంది.ఇటీవల సిద్దిపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, అక్టోబర్ 2, 3, 4 తేదీలలో హైద్రాబాద్ లోని ఎల్ బి స్టేడియంలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మౌనిక జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయుల తో పాటు నాగర్‌కర్నూల్ జిల్లాకు గర్వకారణమని పాఠశాల ఉపాధ్యాయులు అభినం దించారు.ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ "జాతీయ స్థాయి పోటీలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన రాష్ట్రానికి పతకం సాధించడమే నా లక్ష్యం" అని తెలిపింది.

గద్వాలలో 80 ఫీట్లు రోడ్డు ఉన్నచోటే ఆర్ఓబి

సెకండ్ రైల్వే గేట్ వద్ద కాకుండా, కిలోమీటర్ 186/6-7 వద్ద గల 80 అడుగుల రోడ్డులోనే నిర్మాణం..

స్థానికులు ఎవరు ఆందోళన చెందవద్దు-డికె.స్నిగ్ధ రెడ్డి..



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
నాగరాజు (సెప్టెంబర్ 25)

గద్వాల పట్టణంలోని డికె.బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ రెండవ రైల్వే గేటు దగ్గర ఆర్ఓబి నిర్మిస్తామని వచ్చిన వదంతులను నమ్మవద్దని 80 ఫీట్ల రోడ్డు ఉన్నచోటే ఆర్ఓబి నిర్మించడం జరుగుతుందని తెలిపారు మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఆదేశాల మేరకు రైల్వే శాఖ ఇచ్చిన జీవో ప్రకారం 80 ఫీట్ల రోడ్డు ఉన్నచోట ఆర్ఓబి నిర్మితం అవుతుందని రెండవ రైల్వే గేట్ ప్రాంతంలో ఉన్నవారు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని సూచించారుసెకండ్ రైల్వే గేట్ వద్ద కాకుండా, కిలోమీటర్ 186/6-7 వద్ద గల 80 ఫీట్లు రోడ్డులోనే కొత్త ఆర్ఓబీ నిర్మిస్తున్నట్లు రైల్వే శాఖ స్పష్టం చేసిందని తెలిపారు. పాత రికార్డుల వల్ల చిన్న కన్ఫ్యూజన్ తలెత్తిందని, క్షేత్రస్థాయి సర్వే ప్రకారం ఇదే సరైన ప్రదేశమని పేర్కొన్నారు.ఇందులో ఎవరు ఎలాంటి ప్రకటనలు చేసిన చెల్లవని తుది నిర్ణయం రైల్వే శాఖ ఇచ్చిన 80 ఫీట్ల రోడ్డు వద్ద ఆర్ఓబి నిర్మిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు జిల్లా కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి,ఓబీసీ మోర్చ,దేవా దాస్ కౌన్సిలర్ చంద్రశేఖర్ మహిళా మోర్చ సంధ్యా, భారతి సీనియర్ నాయకులు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి, మధు గౌడ్, నరసింహ శెట్టి,తదితరులు పాల్గొన్నారు

14 మంది విద్యార్థులను కరిచిన ఎలుకలు

ఘటనపై స్పందించి వెంటనే గురుకుల పాఠశాల చేరుకొని ఘటనకు గల కారణాలు

విద్యార్థులను అడిగి తెలుసుకోనుటకు పాఠశాల వద్దకు చేరుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

పాఠశాల లోనికి అనుమతించని పోలీసులు, పాఠశాల సిబ్బంది.

విద్యార్థుల పరిస్థితి గురించి మాట్లాడాకే వేళ్తామని చెప్పిన చెప్పిన ఎర్రబెల్లి.

అనుమతించకపోవడంతో హాస్టల్ ముందు ధర్నా



జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం
మీడియా టుడే సెప్టెంబర్ 25:

పాలకుర్తి మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో మంగళవారం రోజు సాయంత్రం 14 మంది విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ఈ ఘటనపై ఎర్రబెల్లి స్పందించి విద్యార్థులను పరామర్శించడానకి పాలకుర్తి లోని హాస్టల్ కు చేరుకున్నాడు. ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకునేందుకు లోనికి వెళ్తున్న ఎర్రబెల్లిని పోలీసులు అడ్డుకోవడం జరిగింది. దానికి నిరసనగా హాస్టల్ ముందు ధర్నా చేశారు. అనంతరం హాస్టల్ వార్డెన్ మరియు ప్రిన్సిపాల్ తో మాట్లడి విద్యార్థులకు కల్పించాల్సిన వసతులు కల్పించకపోవడం పై ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారుఈ ఘటనపై ఎర్రబెల్లి మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో విద్యాశాఖ మంత్రి గా ఉన్న రేవంత్ రెడ్డి సోషల్ వెల్ఫేర్ పాఠశాలను నిర్వీర్యం చేయడం వలన రాష్ట్రంలో పరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఈ హాస్టల్ 8,9,10 తరగతి కి చెందిన విద్యార్థినిలకు ఎలుకలు మంగళవారం వారం రోజు కరిస్తే ఇప్పటి వరకు కూడా హాస్టల్ వార్డెన్ కానీ ఉపాధ్యాయులు, అధికారులు నిర్లక్ష్యం చేయడం చాలా బాధాకరం. ఈ ఘటనపై స్పందించకుండా నిర్లక్ష్యం వహించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సాంఘీక సంక్షేమ పాఠశాల సెక్రటేరి శారదా తో మాట్లడి వివరాలు తెలిపారు. ఆమె స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. హాస్టల్ ఆవరణ మొత్తం తిరిగి పేరుకుపోయి ఇక్కడే పని చేస్తున్న సిబ్బందికి కూడా గతంలో పాము కూడా కరిచిందని తెలిపారు. ఈ అజాగ్రత్తగా ఉంటూ విద్యార్థులకు సౌకర్యాలు ఎలా కల్పిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే కి చిత్త శుద్ది ఉంటే ఇప్పటికైనా పాఠశాలలను పట్టించుకోని విద్యార్థినీల భవిష్యత్తుకు బరోస కల్పించాలని డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా హాస్టల్ లో విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించక పోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు చేటు అని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు ఎల్లప్పుడు పర్యవేక్షిస్తూ విద్యార్థుల సౌకర్యాల కోసం అన్ని విధాలా కృషి చేశాను కానీ ఇప్పుడు పట్టించుకునే నాథుడే లేదని అన్నారు. రేవంత్ రెడ్డికి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచన లేదు. తన భవిష్యత్తు కోసం రాష్ట్రంలో నియంత పాలన నడిపిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏదో ఒక విధంగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వినాయక చవితి సందర్భంగా 4వ ఫేజ్‌లో బండి రమేష్ ప్రత్యేక పూజలు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 25 (మీడియా టుడే ప్రతినిధి):

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను సందర్శించి శ్రీ గణేష్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ వినాయకుడిని ప్రార్థించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: రోడ్డు విస్తరణలో గందరగోళం

మీడియా టుడే సెప్టెంబర్ 25

కోస్గి పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులపై గందరగోళం నెలకొంది. కోస్గి–దౌల్తాబాద్ రోడ్డు విస్తరణలో అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఒకవైపు ఇళ్లను కూల్చివేస్తూ, మరోవైపు ఖబ్రస్తాన్ వద్ద ఎందుకు కూల్చివేతలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులు అందరికీ సమానంగా నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ద్విచక్ర వాహనం.. వ్యక్తి మృతి

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (సెప్టెంబర్ 25)



గద్వాల మున్సిపాలిటి పరిధిలో నదీఅగ్రహారం రోడ్డులో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గద్వాల పట్టణం చింతలపేటకు చెందిన మునగాల శీను(54) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి ఈశ్వరన్నకు తీవ్రగాయలయ్యాయి.నదీ అగ్రహారం నుంచి గద్వాల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వీరి బైక్ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలైన శీను(54) అక్కడికక్కడే మృతి చెందాడు గాయపడిన ఈశ్వరన్న ను గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు

మహిళలకు - దరఖాస్తు ఫారాల అందజేత

మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సెప్టెంబర్ 25




మహిళల అధిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు చేపడుతున్నది. దీనిలో భాగంగా ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం మరియు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాల క్రింద సబ్సిడీతో రుణాలు మరియు ట్రైనింగ్ క్యాంపులునిర్వహించి,సర్టిఫికెట్ అందజేస్తున్నామని మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ సంబంధిత అధికారిని వరలక్ష్మి తెలిపారు. శుక్రవారం చీర్యాల గ్రామం రెడ్డి సంఘంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు చేపడుతున్నారని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఆసక్తి ఉన్నవారికీ అప్లికేషన్ ఫార్మ్ అందచేయడం జరిగినది.ఈ కార్యక్రమశీలో మహిళలు, ముద్ర లోన్ సంబంధించి లబ్ధిదారులు, డ్వాక్రా గ్రూప్ మహిళలు, డివిజన్లోని వివిధ గ్రామాల మహిళలు కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తు ఫారాలు సంబంధిత అధికారికి పూర్తి చేసి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లాల తిరుమలరెడ్డి, బోడ శ్రీనివాస రావు, కోల బాలరాజు యాదవ్, ఏలూరు సత్యనారాయణ , కోల మల్లేష్ యాదవ్ , సింగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, రామిడి ప్రభాకర్ రెడ్డి, బత్తుల కుమార్, శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బదిరుల.రాబిస్.వ్యాధిపైఅవగాహన కార్యక్రమం
వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్

నేలకొండపల్లి సెప్టెంబర్ 25
మీడియా టుడే ప్రతినిధి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ గురుకుల బాలికల విద్యాలయంలో వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్. కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమారి. అధ్యక్షతన బదిరుల ఆరోగ్య అవగాహన మరియు రాబిస్ వ్యాధి అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రత్యేకంగా సెప్టెంబర్ చివరి మాసములో నిర్వహించబడు బదిరుల అవగాహన వారోత్సవాల ప్రాముఖ్యత వివరిస్తూ సమాజములో వినికిడి లోపం కలిగిన వారిని అందరిలాగా జనజీవన స్రవంతిలోకి కలపటానికి గాను అనువైన వాతావరణం కల్పిస్తూ వారిని ఏ విధంగాను కించపరచకుండా ప్రవర్తించాలని కోరారు.వారు శారీరకంగా మానసికంగా వారి ఆరోగ్యం ఇంకా క్షమించకుండా ఉండుటకు వీలుగా అందరిలాగే వారికి సమాన అవకాశాలు కల్పించాలని. ప్రస్తుతం సమాజంలో ఒక వింత పోకడ నడుస్తుందని అదే డీజే సౌండ్ గ్రామాలలో పట్టణాలలో ఎటువంటి శుభకార్యమైన ఎటువంటి అశుభకార్యమైన రాజకీయ నాయకుల ర్యాలీలైన అన్ని సందర్భాలలో ఉపయోగిస్తున్న డీ జే ల వల్ల బదురులు మానసిక శోభ కి గురవుతూ పూర్తి వినికిడి లోపాన్ని ఎదుర్కొంటున్నారని శ్రావణ్ కుమార్ చెప్పారు. ఇటువంటి డీజే ల వల్ల సామాన్య ప్రజల ఆరోగ్యంపై కూడా అధిక ప్రభావం చూపిస్తుందని. విద్యార్థులు ముఖ్యంగా యువత డిజేలను ప్రోత్సహించకుండా జాగ్రత్తలు వహించాలని ఆయన చెప్పారు.అదేవిధంగా ఈరోజు 25 సెప్టెంబర్ ప్రపంచ రాబిస్ నివారణ వారోత్సవాలు కూడా నిర్వహించబడుతున్నాయని అందులో భాగంగా రాబిస్ వ్యాధిపట్ల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వీధి కుక్కలు కలిసినప్పుడు తక్షణమే రాబిస్ టీకాను తీసుకొని జాగ్రత్తగా పడాలని.అదేవిధంగా పెంపుడు కుక్కలు కూడా సరైన సమయంలో టీకాలు ఇప్పించడం ద్వారా వాటినుండి రాబిస్ వ్యాధి సోకేటువంటి అవకాశాన్నినివారించవచ్చునని చెప్పారు. రాబిస్ వ్యాధి అనే ది వైరస్ సూక్ష్మ క్రిముల వల్ల కుక్కల నుండి మనుషులకు సంక్రమించు వ్యాధి అని. కుక్క కాటుకు గురైన వ్యక్తి నీటికి భయపడటంగాలికి భయపడటం జ్వరము ఒళ్ళు నొప్పులు వంటి లక్షణాలను కనబరిచినట్లయితే దాన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి తక్షణమే వైద్యశాల కు తీసుకురావాలని లేనిచో ఇది మరణానికి దారి తీయవచ్చు నని శ్రావణ్ కుమార్.చెప్పారు .ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్,ఆరోగ్య కార్యకర్తలు ఆశా సిబ్బంది మరియు జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



నర్సంపేట రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో 'రాజ్' రాజ్యం

.రిజిస్ట్రేషన్ పేరుతో లక్షల దందా!

.ట్రైబల్ భూములే టార్గెట్.. తెరవెనుక నడుస్తున్న పెద్ద తతంగం.. ఎవరి వాటా ఎంత?

.1/70 చట్టాన్ని తుంగలో తొక్కుతున్న దళారీ మాఫియా

వడ్లకొండ పవిత్రన్, సెప్టెంబర్ 25, మీడియా టుడే :

గిరిజన, గిరిజనేతరుల బలహీనతను ఆసరా చేసుకుని ఓ దళారి రాజ్ రిజిస్ట్రేషన్ ల పేరుతో అక్రమ దందాకు తెరలేపాడు. వరంగల్ జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గంలో ని ట్రైబల్ భూములే అతని టార్గెట్. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తన ఇష్టారాజ్యం నేనే చూసుకుంటాను అంటూ లక్షల రూపాయలు దండుకుంటూ రిజిస్ట్రేషన్ల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇందులో కీలకంగా వ్యవహరిస్తున్న దళారీ 'రాజ్' పేరు ఇప్పుడు ఏజెన్సీలో హాట్ టాపిక్ గా మారింది. ఒక్కొక్కరి వద్ద ఉంది లక్ష రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.అసలు దందా ఎలా సాగుతోంది?బాధితుల కథనం ప్రకారం.. ఈ ముఠా పనితీరు పక్కా ప్లాన్ తో సాగుతోంది. అమాయక గిరిజనులు, భూమి వివాదాల్లో ఉన్నవారు, 1/70 యాక్ట్ గురించి తెలియని నిరక్షరాస్యులే వీరి టార్గెట్. "మీ భూమి రిజిస్ట్రేషన్ అవ్వదు, మేము చేయిస్తాం. ఆఫీస్ లో మాకు అందరూ తెలుసు, పెద్ద సార్లకు మామూళ్లు ఇవ్వాలి" అంటూ భయపెడతారు. ప్రభుత్వ ఫీజు కేవలం కొన్ని వేలు ఉంటే, ఒక్కో రిజిస్ట్రేషన్ కు రూ. 50 వేల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని రిజిస్ట్రేషన్ కాకముందే బయటే వసూలు చేస్తున్నారు."నా ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ కోసం రూ. 80 వేలు అడిగారు. ప్రభుత్వ ఫీజు కాకుండా ఇది సెపరేట్ అన్నారు. ఇవ్వకపోతే ఫైల్ కదలదని బెదిరించారు" అని ఓ గిరిజన రైతు ఆవేదన వ్యక్తం చేశారు.తెరవెనుక ఎవరున్నారు? ఎవరి వాటా ఎంత? ఇది ఒక్క దళారీతో అయ్యే పని కాదనేది స్థానికుల వాదన. రిజిస్ట్రేషన్ ఆఫీస్ లోపలి సహకారం లేకుండా ఒక్క డాక్యుమెంట్ కూడా కదలదు. ఈ దందాలో వచ్చిన మొత్తంలో దళారీకి 30%, డాక్యుమెంట్ రైటర్లకు, ఆఫీస్ లోని కీలక ఉద్యోగులకు, బయట ఉన్న పెద్దలకు వాటాలు వెళ్తున్నాయనే చర్చ ఏజెన్సీ వ్యాప్తంగా జరుగుతోంది. అందుకే ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు.1/70 చట్టానికి తూట్లు:ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరులు గిరిజనుల భూములు కొనడానికి వీల్లేదు. ఇది చట్టం. కానీ ఈ దళారీ ముఠా నకిలీ ధ్రువీకరణ పత్రాలు, బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనివల్ల రేపు కొన్న గిరిజనేతరుల భూములు కూడా చెల్లవని తెలియక వారు మోసపోతున్నారు. పార్టిషన్ ల పేరుతో కొత్తదందా ట్రైబల్ ఏరియాలో ఇప్పటివరకు రిజిస్ట్రేషన్లు జరగలేదు. కానీ ఈ మధ్య కాలంలో కాలంలో పార్టిషన్ పేరుతో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. సరే ఇంతవరకు బాగా నే డ్రైవర్ లే రా గిరిజనులు మాత్రమే నివాసం ఉండాలి వారే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి ఎందుకు దళారీ వ్యవస్థ కొత్త దందా కు తెరలేపినట్టు తెలుస్తుంది. ట్రైబల్ ఏరియా రాజ్ వ్యవహారం కలకలం సృష్టిస్తున్నది నియోజకవర్గంలోని ట్రైబల్ ఏరియాలో దళారి రాజ్ వ్యవహారం కలకలం రేపుతున్నది. ఇప్పటివరకు పందలాది రిజిస్ట్రేషన్ లెటర్ తో లక్షల రూపాయలను గిరిజన గిరిజనేతల నుండి వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. రిజిస్ట్రేషన్ అయితే తమ ఇంటికి లోన్ వస్తుందని ఆశతో సదరు దళారి అడిగిన డబ్బులను అప్పులు చేసి రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. లోన్ మాట దేవుడడుగు.. రిజిస్ట్రేషన్ లో పేరుతో అప్పులు కుప్పలుగా మారుతున్నాయని బాధిత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా రిజిస్ట్రార్, ఐటీడీఏ పీవో, కలెక్టర్ స్థాయిలో సమగ్ర విచారణ జరిపించాలి. గత ఆరు నెలల రిజిస్ట్రేషన్లను ఆడిట్ చేసి, ఈ దళారీ వ్యవస్థను అరికట్టాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



రికార్డు స్థాయిలో రూ.7,00,116కు బొజ్జ గణపయ్య మహా లడ్డూ ప్రసాదం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 25 (మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ బొజ్జ గణపయ్య (బీజేపీ గణేష్) స్వామివారి మహా లడ్డూ ప్రసాదం 2026 సంవత్సరానికి గాను రికార్డు స్థాయిలో వేలం పాటలో దక్కింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు రూ.7,00,116లకు మహా లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. 11 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య మహా లడ్డూ ప్రసాదం ఈ ఏడాది రికార్డు స్థాయి ధరకు వేలం కావడం విశేషంగా నిలిచింది. గత వేలం రికార్డులను అధిగమిస్తూ రూ.7,00,116లకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఈ అవకాశాన్ని స్వామివారి ఆశీస్సులుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 51 సంవత్సరాలుగా కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అద్వాని సూర్యారావు, చౌదరి సూర్యారావు, జలంధర్ రావులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అర్ధ శతాబ్దానికి పైగా భక్తి, సంప్రదాయం, సేవా భావాలతో వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కల్పిస్తున్న నిర్వాహకుల సేవలు అభినందనీయమని అన్నారు.గణనాథుని సేవలో భాగంగా మహా లడ్డూ ప్రసాదాన్ని వేలం ద్వారా దక్కించుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, ఈ ఏడాది బొజ్జ గణపయ్య మహా లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.శ్రీ బొజ్జ గణపయ్య ఆశీస్సులు కూకట్‌పల్లి ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తున్నట్లు వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు.కార్యక్రమంలో వినాయక భక్త బృందం నిర్వాహకులు, సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



విజ్ఞానపురి కాలనీలో ఘనంగా గణనాథుని పూజ

- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సామిడి గోపాల్ రెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 25 న్యూస్

ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 పరిధిలోని విజ్ఞానపురి కాలనీలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మహా గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి.విజ్ఞానపురి కాలనీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామిడి గోపాల్ రెడ్డి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం కాలనీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐక్యతాభావంతో నిర్వహిస్తున్న విజ్ఞానపురి కాలనీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కాలనీ సభ్యులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న పూజలు, అన్నదానం వంటి కార్యక్రమాలకు స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాలనీ సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు. "గణపతి బప్పా మోరియా" అంటూ భక్తులు నినాదాలు చేయడంతో విజ్ఞానపురి కాలనీ ఆధ్యాత్మిక వాతావరణంతో సందడిగా మారింది.

జాతీయస్థాయిలో జోగులాంబ గద్వాల జిల్లా ఖ్యాతి

ఉత్తమ నీటి నిర్వహణపై ప్రసంగించడం గొప్ప అవకాశం.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్- కలెక్టర్ ను సన్మానించిన అధికార యంత్రాంగం.



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
జీ నాగరాజు (సెప్టెంబర్ 25)

ఉత్తమ నీటి నిర్వహణపై ఢిల్లీలో తనకు ప్రసంగించే అవకాశం లభించడంతో జాతీయస్థాయిలో జోగులాంబ గద్వాల జిల్లా ఖ్యాతి ఇనుమడించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఈ నెల 20-26వ తేదీ వరకు కేంద్ర జల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఇంటర్నేషనల్ వాటర్ వీక్ లో ఈనెల 24న కలెక్టర్ పాల్గొని వచ్చిన నేపథ్యంలో శుక్రవారం జిల్లా అధికార యంత్రాంగం తరపున పలువురు అధికారులు ఐడిఓసి లోని చాంబర్ లో జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి వనరులను సంరక్షించుకునేందుకు ప్రణాళికలు రూపొందించడమే కాక వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసినప్పుడే అనుకున్న ఫలితాలు వస్తాయన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున ఉన్న నీటి వనరులను కాపాడుకునేందుకు ప్రజల భాగస్వామ్యంతో చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, డిపిఓ శ్రీకాంత్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, డిఐఈఓ హృదయ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్దకల్ శాఖ 46వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహణ



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 25)

మల్దకల్ ప్రాంత ప్రజల ఆర్థిక అభివృద్ధి మరియు స్థానిక అభివృద్ధికి తోడ్పడేలా బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తామని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎ.మురళీకృష్ణ తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్దకల్ శాఖ 46వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎ.మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 సెప్టెంబర్ 25న ప్రారంభమైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్దకల్ శాఖ 46 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ 46 సంవత్సరాల కాలంలో ఖాతాదారులకు నాణ్యమైన,మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందిస్తూ,వ్యాపార పరంగా అనేక మైలురాళ్లను సాధించడంతో పాటు,మల్దకల్ ప్రాంత ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుని నిరంతరం సేవలను కొనసాగిస్తోందని తెలిపారు. మల్దకల్ శాఖ అందిస్తున్న సేవలను, సాధించిన వ్యాపార వృద్ధిని ఆయన అభినందించారు. మల్దకల్ శాఖ ప్రస్తుతం రూ. 38 కోట్లకు పైగా డిపాజిట్లు మరియు రూ. 116 కోట్లకు పైగా రుణాలను కలిగి ఉందని తెలిపారు. ఖాతాదారుల విశ్వాసాన్ని మరింత పెంపొందిస్తూ,వారికి వేగవంతమైన,నాణ్యమైన మరియు మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించాలని శాఖ సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక ఆలయ చైర్మన్ ప్రహ్లాద్ తో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 2 కోట్ల రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం శ్రీనివాస్,శాఖ మేనేజర్ నరేష్ యాదవ్,శాఖ సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల్లో కూన శ్రీశైలం గౌడ్ సందడి

రాయదుర్గ్, మెట్కన్ గూడలో గణనాథుడికి ప్రత్యేక పూజలు

నవరాత్రి వేడుకల్లో భక్తులతో కలిసి పాల్గొన్న

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 25

: గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్న నేపథ్యంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి నవరాత్రి వేడుకల్లో పాల్గొన్నారు.రాయదుర్గ్‌లో మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్తో కలిసి కూన శ్రీశైలం గౌడ్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, మెట్టు సాయికుమార్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని మెట్కన్ గూడలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చిరెడ్డి ఆహ్వానం మేరకు గణేష్ మండపాన్ని సందర్శించిన కూన శ్రీశైలం గౌడ్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ నిమజ్జన వేడుకల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో నేమూరి రాములు గౌడ్, నరేష్ గౌడ్, రాకేష్ గౌడ్, అంజి ముదిరాజ్ తదితర స్థానిక నాయకులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

దేగాంలో ఘనంగా గణనాథుడి వీడ్కోలు

- 11 రోజుల పూజలకు ఘనంగా ముగింపు.

- భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు అన్నదానం,

- డీజే భక్తిగీతాలతో సందడిగా సాగిన శోభాయాత్ర.. ఎస్సై సుప్రియ ఆధ్వర్యంలో బందోబస్తు.

ఖైంసా సెప్టెంబర్ 25 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

మండలం దేగాం గ్రామంలో గురువారం గణేశ్ నిమజ్జన వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. 11 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథుడికి గ్రామస్థులు కన్నీటి పర్యంతమై వీడ్కోలు పలికారు. నిమజ్జన వేడుకల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.గ్రామ పంచాయతీ సర్పంచ్, విడిసి ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గణేశ్ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై ఉంచి గ్రామ పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. డీజేల్లో భక్తి గీతాలు మార్మోగుతుండగా యువకులు, భక్తులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ గణనాథుడిని సాగనంపారు.'మళ్లీ రావయ్యా.. మళ్లీ మా కోసం' అంటూ భక్తులు భావోద్వేగానికి గురయ్యారు. 11 రోజుల పాటు తమను అనుగ్రహించిన గణనాథుడికి వీడ్కోలు పలుకుతూ పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. చిన్నారులు, మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఖైంసా గ్రామీణ పోలీస్‌స్టేషన్ ఎస్సై సుప్రియ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల పర్యవేక్షణలో నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగింది. దీంతో 11 రోజుల గణేశ్ ఉత్సవాలకు ఘనంగా ముగింపు పలికినట్లయింది.



నీటినివృథాచేయకుండా సద్వినియోగంచేసుకునేలా కార్యాచరణ

క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



నేలకొండపల్లిసెప్టెంబర్ 25 మీడియా టుడే ప్రతినిధి

ఎగువ ప్రాంతాల నుంచి పాలేరు జలాశయానికి వస్తున్న వరద నీటిని జిల్లాలోని చెరువులకు మళ్లిస్తూ, నీటిని వృథా కాకుండా సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గం లోని పలు మండలాలలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయాన్ని కలెక్టర్ సందర్శించి, రిజర్వాయర్‌లో నీటి మట్టం, కాలువల ద్వారా విడుదలవుతున్న నీటి ప్రవాహం, అలుగు వద్ద నీటి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సంబంధిత అధికారులను, కలెక్టర్ వివరాలు అడిగితెలుసుకుని పలుసూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.మాట్లాడుతూ అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలోజిల్లాయంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని అధికారులు తమ తమ పరిధిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లాలోని పలు చెరువుల్లో 25 నుంచి 30 శాతం వరకు నీరు చేరిందని కలెక్టర్ తెలిపారు. పాలేరు జలాశయానికి చేరుతున్న అదనపు నీటిని కూడా ప్రణాళికాబద్ధంగా జిల్లాలోని చెరువులకు మళ్లిస్తున్నామని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ, పాలేరు పాతకాలువ, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం, మంచుకొండ ఎత్తిపోతల పథకంతో పాటు జిల్లాలోని ఇతర ఎత్తిపోతల పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చి, అవసరమైన ప్రాంతాలకు నీటిని తరలించేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.పాలేరు రిజర్వాయర్‌లో నీటి నిల్వలను నిర్దేశిత స్థాయిలకు అనుగుణంగా నిర్వహిస్తూ, అదనపు నీటిని చెరువులకు మళ్లించే కార్యాచరణను ఇప్పటికే రూపొందించామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత నీటి ప్రవాహాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని చెరువుల నీటి నిల్వలను పెంచేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పాలేరు రిజర్వాయర్ ద్వారా చెరువులను నింపే అవకాశం ఉందని, నీటి లభ్యత, ప్రవాహం, స్థానిక పరిస్థితుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.జిల్లాలో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నీటి వనరులను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు .రిజర్వాయర్లు,చెరువుల్లో నీటి నిల్వలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న నీటిని రాబోయే సద్వినియోగం చేసుకునేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.అల్పపీడనం నేపథ్యంలో జిల్లాలోని మండల స్థాయి అధికారులు, మున్సిపల్ అధికారులు తమ పరిధిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి, నీరు నిలిచే ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టేందుకు జేసీబీలు, ఇతర అవసరమైన యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అవసరమైన పునరావాస కేంద్రాలను గుర్తించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన పరిస్థితులు ఏర్పడితే తక్షణమే స్పందించేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు.జిల్లాలో ప్రస్తుతానికి వర్షాల ప్రభావం పెద్దగా ఇబ్బందులు కలిగించనప్పటికీ, వాతావరణ హెచ్చరికలు పూర్తిగా ముగిసే వరకు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షాలు, వరదల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.౨ందురోజుల నుండి కురిసిన వర్షాల వలన పత్తి, మిర్చి, వరి తదితర పంటలు సాగు చేసిన రైతులకు కొంత ఉపశమనం కలిగించాయని కలెక్టర్ తెలిపారు. అయితే వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్‌లో వ్యవసాయ రంగంలో పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో రాబోయే రెండు,మూడుసంవత్సరాల్లోనూ మారుతున్న వర్షపాత పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులు, వర్షపాత పరిస్థితులు, నేల స్వభావం ఆధారంగా పంటల ఎంపికపై వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పాలేరు జలాశయానికి వస్తున్న నీటి ప్రవాహం, రిజర్వాయర్‌లో నీటి మట్టం, కాలువల ద్వారా విడుదలవుతున్న నీటి స్థాయిలను పరిశీలించేందుకే క్షేత్రస్థాయిలో పర్యటించామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన నీటిని సాధ్యమైనంత సమర్థవంతంగా వినియోగించుకునేలా అవసరమైన నిర్ణయాలు తీసుకున్నామని, చెరువులకు నీటిని మళ్లించే ప్రక్రియను అధికారులు సమన్వయంతో కొనసాగిస్తున్నారని వివరించారు. పాలేరు జలాశయంలో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సాగునీరు, తాగునీటి అవసరాలు, చెరువుల నింపుదల వంటి అంశాలను సమన్వయంతోనిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, నేలకొండపల్లి మండలం కొంగర, కూసుమంచి మండలం ఈశ్వర మాధారం గ్రామంలలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. రైతులు, భూ యజమానుల సమక్షంలో రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి భూ రీ-సర్వే ఉద్దేశ్యం, చేపడుతున్న ప్రక్రియపై అవగాహన కల్పించారు. రైతుల సందేహాలు, అనుమానాలను అడిగి తెలుసుకుని, వాటిని నివృత్తి చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పరాస్ కుమార్, నీటిపారుదల శాఖ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వేయర్ ఎడీ రాజేందర్, డీఈఈ రమేశ్ రెడ్డి, కూసుమంచి తహసీల్దార్ సైదులు, నేలకొండపల్లి తహసీల్దార్ రాంప్రసాద్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ వినేంద్రర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచ్ లు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

కేజీబీవీలో సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విద్యార్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా.. ఆర్ఓ ప్లాంట్ అందుబాటులోకి

ఖానాపూర్ మండలం సెప్టెంబర్ 25,మీడియా టుడే.

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం అశోక్‌నగర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఎంపీడీవో వి. అద్వైత శుక్రవారం ఎంఈఓ వెంకట్రామ్‌తో కలిసి సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, డార్మిటరీలు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఫ్యాన్లు, లైట్ల మరమ్మతులతో పాటు బాత్‌రూమ్‌లకు అవసరమైన బోల్ట్‌ల ఏర్పాటు వంటి చిన్నచిన్న విద్యుత్, మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఆర్ఓ ప్లాంట్‌ను శుక్రవారం నుంచే అందుబాటులోకి తీసుకువచ్చారు.విద్యార్థులు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసేందుకు వీలుగా తరగతి గదిలో ఉన్న ఫిర్యాదుల పెట్టెను సులభంగా అందుబాటులో ఉండే ప్రదేశానికి తరలించారు. విద్యార్థులు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలు, ఫిర్యాదులను తెలియజేసేలా పాఠశాలలో అనుకూల వాతావరణం కల్పించాలని సూచించారు.పాఠశాల పరిసరాల్లో కోతులు, కుక్కల బెడదను నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సరిపడా పరిమాణంలో నాణ్యమైన ఆహారం అందించాలని, వంటశాల, భోజన ప్రదేశం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా డార్మిటరీల సమీపంలో ఎలుకల బెడద లేకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.అనంతరం పాఠశాల ఎస్ఓ, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను కూడా తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు



తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంతో పాటు అవసరమైన మౌలిక వసతులు అందేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో తెలిపారు.

విద్యాభివృద్ధికే అత్యధిక ప్రాధాన్యం

భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడమే లక్ష్యం.- ఎంవీఎస్ జూనియర్ కళాశాల ఉ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల అభివృద్ధిక

15 కోట్ల మంజూరు. --ఏఐ యుగంలో టెక్నికల్, స్కిల్ ఎడ్యుకేషన్‌కు పెద్దపీట..

-పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



మహబూబ్‌నగర్. సెప్టెంబర్25(మీడియా టుడే):-


మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో విద్యా రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య, మౌలిక వసతులు, క్రీడలు, నైపుణ్యాభివృద్ధిపై సమగ్ర దృష్టి సారించి విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని వెల్లడించారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల అభివృద్ధికి 6.86 కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామని అలాగే, ఎంవీఎస్ జూనియర్ కళాశాలలో శిథిలావస్థకు చేరిన భవనాల కారణంగా ప్రస్తుతం ఒకే భవనంలో తరగతులు నిర్వహిస్తున్న పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. పాత భవనాల స్థానంలో ఆధునిక వసతులతో కొత్త భవనాలను నిర్మించి కళాశాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎంవీఎస్ జూనియర్ కళాశాలను భవిష్యత్తులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలో కేజీ నుంచి 12వ తరగతి వరకు విద్య అందించే సమగ్ర విద్యాసంస్థగా తీర్చిదిద్దే ఆలోచన ఉందన్నారు. సుమారు రూ.7.95 కోట్లతో భవన నిర్మాణం పూర్తయిన అనంతరం హైస్కూల్‌ను కూడా అక్కడికి తరలించి, పాఠశాల--జూనియర్ కళాశాలకు ఒకే ప్రాంగణంలో సమగ్ర విద్యా విధానం అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. కొత్త బ్లాక్ నిర్మాణంతో పాటు కళాశాల సమగ్ర అభివృద్ధికి సుమారు రూ.70 కోట్ల అంచనాతో దశలవారీగా పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కళాశాల 60వ వార్షికోత్సవాన్ని ఈ విద్యా సంవత్సరంలో ఘనంగా నిర్వహించాలని భావిస్తున్నామని తెలిపారు. గత ఆరు దశాబ్దాల్లో కళాశాలలో చదివి పట్టాలు పొందిన పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేసి భారీ స్థాయిలో వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆహ్వానించి ఘనంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని వెల్లడించారు.విద్యార్థుల వసతి సమస్యల పరిష్కారానికి ఇప్పటికే రెండు హాస్టల్ బ్లాకుల నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. ఎస్సీ బాలురు, బాలికల కోసం కూడా హాస్టళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను విద్యార్థుల వసతి అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పాలమూరు యూనివర్సిటీలో అత్యంత వేగంగా ఇంజనీరింగ్ కళాశాల మరియు లా కళాశాల భవనాలు నిర్మాణం జరుపుకుంటున్నాయని, తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత పాలమూరు యూనివర్సిటీలో రెండు హాస్టల్ భవనాలను ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జిల్లా క్రీడా మైదానం వెనుక భాగంలో బాలికల హాస్టల్ నిర్మాణానికి స్థల కేటాయింపు అంశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తూ స్టేడియం అభివృద్ధికి అవసరమైన స్థలం, మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో చర్చిస్తున్నామని చెప్పారు. మైనారిటీ విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు భవిష్యత్తులో రెండు మైనారిటీ విద్యాసంస్థలను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీరన్న పేటలో రెండు మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయని, త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి, వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో వేగంగా మార్పులు వస్తున్నాయని, ఇప్పటికే పలు దేశాల్లో డ్రైవర్‌లెస్ రవాణా వ్యవస్థలు, ఆటోమేటెడ్ టెక్నాలజీలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. అమెరికా వంటి దేశాల్లో డ్రైవర్‌లెస్ ట్యాక్సీల వంటి సాంకేతికతలు వినియోగంలోకి వస్తున్న నేపథ్యంలో మనం కూడా భవిష్యత్ సవాళ్లకు ఇప్పటి నుంచే సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. 'రాబోయే రోజుల్లో టెక్నాలజీ మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ మార్పులను ముం...

విద్యార్థుల ప్రగతిపై ప్రత్యేక దృష్టి

నజీతండ ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీవో అద్వైత తనిఖీ

ఖానాపూర్ మండలం సెప్టెంబర్ 25,మీడియా టుడే

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని నజీతండ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో వి. అద్వైత, ఎంఈఓ వెంకటరామ్, పంచాయతీ కార్యదర్శి సతీష్ కలిసి శుక్రవారం సందర్శించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో విద్యా బోధన, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో ఎంపీడీవో, ఎంఈఓ నేరుగా మాట్లాడి పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు ఎంతో చురుకుగా స్పందిస్తూ ప్రశ్నలకు సమర్థవంతంగా సమాధానాలు ఇవ్వడంతో అధికారులు అభినందించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాల క్యాష్‌బుక్‌ను పరిశీలించి, నిర్వహిస్తున్న రికార్డులను ధ్రువీకరించారు. పాఠశాల ఆర్థిక లావాదేవీలు, రికార్డుల నిర్వహణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నిర్వాహకురాలు నిర్ణీత మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. భోజనం తయారీ, వడ్డింపు సమయంలో పరిశుభ్రత పాటించాలని తెలిపారు. ఉపాధ్యాయులు నిర్దేశిత సమయపాలనను తప్పనిసరిగా పాటిస్తూ పాఠశాల విద్యా ప్రమాణాలను పెంచేందుకు కృషి చేయాలని అధికారులు సూచించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించి మరింత మంది విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలని సూచించారు.



పోషణ మాసంపై అవగాహన కార్యక్రమం



ములుగు, సెప్టెంబర్ 25 (మీడియా టుడే):
పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా ములుగులోని కృష్ణ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కావ్య మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని, పోషక స్థితిని మెరుగుపరుచుకోవచ్చని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, బాలల సహాయ విభాగం సిబ్బంది, జిల్లా మహిళా సాధికారత విభాగం సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాలికలకు చట్టాలపై అవగాహన

బాల్యవివాహాలు, పోక్సో, సైబర్ నేరాలపై న్యాయ విజ్ఞాన సదస్సు



ములుగు, సెప్టెంబర్ 25(మీడియా టుడే):
వెంకటాపూర్ మండలం జవహర్‌నగర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె.చండీశ్వరి దేవి బాల్యవివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, బాల కార్మికుల నిషేధ చట్టం, ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు అందుతున్న భోజన సౌకర్యాలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జి.జె.వి.లక్ష్మి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం రమణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంతలమయంగా మారిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

పల్లివాడ,మునిపంపుల, దుబ్బాక గ్రామాల రోడ్లపై ప్రమాదాల ముప్పు --- ఆర్‌అండ్‌బీ ఈఈకి సర్పంచుల వినతి




యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 25:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట మండలంలోని దుబ్బాక, మునిపంపుల,పల్లివాడ, ఇంద్రపాలనగరం గ్రామాల పరిధిలో గుంతలమయంగా మారి ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని కోరుతూ పల్లివాడ,మునిపంపుల గ్రామాల సర్పంచులు కమ్మంపాటి శ్రీనివాసులు, బొడ్డుపల్లి వెంకటేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌అండ్‌బీ ఈఈకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ రోడ్లు పూర్తిగా ధ్వంసమై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో నిత్యం వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు,రైతులు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొందన్నారు.వర్షాలు పడిన సమయంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో రోడ్డు ఎక్కడ గుంత ఉందో తెలియని పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.ప్రజల రాకపోకలకు అత్యంత కీలకమైన ఈ రోడ్డును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, తక్షణమే గుంతలను పూడ్చడంతో పాటు అవసరమైన చోట రోడ్డు మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. సమస్యను తాత్కాలికంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు సురక్షితమైన రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రోడ్ల సమస్యపై ప్రభుత్వం, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

బండమిడి మామిడితండలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అద్వైత పరిశీలన

ఖానాపూర్ మండలం సెప్టెంబర్ 25,మీడియా టుడే.
వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం బండమిడి మామిడితండ గ్రామపంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో పారిశుధ్య పరిస్థితులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి అద్వైత శుక్రవారం పరిశీలించారు. గ్రామంలోని వీధులు, పరిసర ప్రాంతాలను పరిశీలించి పారిశుధ్య నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.గ్రామంలో అక్కడక్కడా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి.. ఆయా ప్రాంతాల్లో మొరం పోసి నీటి నిల్వ సమస్యను పరిష్కరించాలని సూచించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా పారిశుధ్య పనులను నిరంతరం కొనసాగించాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి గ్రామంలోని పారిశుధ్య సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని సూచించారు.గ్రామంలో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు పంచాయతీ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అద్వైత పేర్కొన్నారు. పారిశుధ్య కార్యక్రమాల అమలును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు.



పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దాలి -ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



మల్లంపల్లి 25 సెప్టెంబర్ (మీడియా టుడే)
పల్లెలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.శుక్రవారం మల్లంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో మంత్రి అనసూయ సీతక్క, రూరల్ డెవలమెంట్ ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మి ఐ ఫ్ ఎస్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కల పెంపకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు .'స్వచ్ఛత హి సేవ' పక్షోత్సవాల్లో భాగంగా చేపట్టిన 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో మంత్రి సీతక్క మొక్కను నాటారు. పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.నిత్యం గ్రామాల పరిశుభ్రత కోసం సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులను మంత్రి ఘనంగా సన్మానించారు. కార్మికులకు సబ్బులు, కొబ్బరి నూనె, మాస్కులు, గ్లౌజులతో కూడిన పీపీఈ కిట్లను పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ అడవులు, పచ్చదనం కారణంగానే ములుగు జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. ప్రకృతే మానవాళికి, జీవరాశులకు జీవనాధారమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్‌ను పూర్తిగా దూరం చేయాలని పిలుపునిచ్చారు.పరిశుభ్రతను పాటిద్దాం.. పచ్చదనాన్ని పెంచుదాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందామని మంత్రి పేర్కొన్నారు. 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయాలని కోరారు.మహిళా సంఘాల సభ్యులతో పాటు ప్రజలంతా శ్రమదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి సూచించారు. శారీరక శ్రమతోనే ఆరోగ్యంగా, దృఢంగా ఉండగలమని తెలిపారు. ఎండ, వాన, చలిని తట్టుకుంటూ కష్టపడే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని, ప్రకృతితో మమేకమై జీవించాలని సూచించారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంచి విద్యార్థులుగా ఎదిగి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ డైరెక్టర్ సురేష్ బాబు,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి పి ఓ వెంకయ్య, డి ఆర్ డి ఓ రవీందర్, యం పి ఓ రహీం, ఏ పి డి, స్వచ్ఛ భారత్ మిషన్ డిస్టిక్ కో ఆర్డినేటర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన భవిష్యత్తుల కోసం ఫార్మసిస్ట్‌ల సశక్తీకరణ!

సెప్టెంబర్ 25 ప్రపంచ ఫార్మసిస్ట్ ల దినోత్సవం





జనగామ, పాలకుర్తి, సెప్టెంబర్ 25, మీడియా టుడే:-
ప్రపంచంలో ఔషధం అవసరం లేని మనిషి లేడంటే అతిశయోక్తి కాదు. ఔషధ ప్రయోక్తలైన ఫార్మసిస్ట్ లు ప్రతి నిత్యం ప్రపంచవ్యాప్తంగా ఔషధాలతో పాటు క్లిష్టమైన ఆరోగ్య అవసరాలను తీర్చుతున్నారు. ఫార్మసిస్ట్ లు కీలకమైన ఔషధాల ఉత్పత్తి, సరఫరా, వితరణ, చికిత్స, నవీన శాస్త్రీయ ఆవిష్కరణలు వంటి రోగి సంరక్షణ క్షేత్రంలో ప్రత్యేక స్థానమందు ఉన్నారు. ఫార్మసిస్ట్ లు తమ నిపుణతను పూర్తి స్థాయిలో ప్రదర్శించి ప్రాక్టీస్ చేయకలిగే పరిస్థితులు కల్పిస్తే, ఆరోగ్య వ్యవస్థలు ప్రజలకు మరింత చేరువ, మరింత బాధ్యత, మరింత సుస్థిరతగ ఉంటాయి. మరింత మంచి ఆరోగ్య ఫలితాల కోసం ఫార్మసిస్ట్ లు చేస్తున్న ప్రదానాలను దృశ్యీకరించటానికి, వేడుక చేసుకోవటానికి సెప్టెంబర్ 25 వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే మనకు ఒక అవకాశం. కనుక, 2026 వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే కోసం "ఎంపవరింగ్ ఫార్మసిస్ట్స్ ఫర్ హెల్దియర్ ఫ్యూచర్స్" అనే నినాదాన్ని ఎంపిక చేసింది ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫార్మసిస్ట్స్ (ఎఫ్ ఐ పి). ఫార్మసిస్ట్ లను సశక్తీకరించటం అంటే మారుతున్న ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా వారిని నైపుణ్యాలతో సిద్ధం చేయటం, గుర్తింపు, అనువైన పని వాతావరణం కల్పించటం అంటారు ఎఫ్ ఐ పి అధ్యక్షుడు పాల్ సింక్లెయిర్. ఈ సశక్తీకరణ ఐచ్ఛికం కాదు, బలమైన భవిష్యత్ సంసిద్ధ వ్యవస్థల నిర్మాణం కోసం ఆవశ్యకం అని నొక్కి చెబుతుంది ఎఫ్ ఐ పి. ఇంక మన భారతదేశం విషయానికి వస్తే, దేశంలో 12 లక్షల రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ లు ఉన్నారు. 8 లక్షల 50 వేల మంది ఫార్మసిస్ట్ లు కమ్యూనిటీ, హాస్పిటల్, ఇండస్ట్రీ, ఆకాడమియ మరియు రెగ్యులేటరీ రంగాలలో చురుకుగా పని చేస్తున్నారు. వీరిలో 58 శాతం మహిళలు. 35 సంవత్సరాల లోపు వయసున్న యువత 40 శాతం. దేశంలో ఫార్మసిస్ట్ ల సాంద్రత 10 వేల జనాభాకు 9.1. ఇది ప్రపంచ సగటు 9.55 కు చాలా దగ్గర. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ మరియు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఫార్మసిస్ట్ ల హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రీ చేస్తున్నాయి. ఇన్ని సానుకూల అంశాలు ఉన్నందున ప్రభుత్వం, ఆరోగ్య వ్యవస్థలు, ప్రజలు ఫార్మసిస్ట్ ల సేవలను పూర్తి స్థాయిలో సమర్థవంతంగా వినియోగించు కొన్నట్లయితే "స్వస్థ్ భారత్" సాకారం సుసాధ్యమే! ప్రభుత్వ బాధ్యత: మన దేశంలో ఫార్మసిస్ట్ లకు సరియైన గుర్తింపు ఈయక, వారి విజ్ఞానాన్ని సరిగా వినియోగించుకోక చాలా నష్టపోతున్నాం. ప్రభుత్వ సంకల్పంతో ఫార్మసిస్ట్ లకు సరియైన గుర్తింపు కల్పించి, వారి సేవలను సద్వినియోగం చేసుకొని, సత్ఫలితాలు సాధించవచ్చు. అన్ని వైద్యశాలలలో హాస్పిటల్ అండ్ క్లినికల్ ఫార్మసీ డిపార్ట్మెంట్స్ నెలకొల్పాలి. సహేతుక ఔషధ వినియోగం, విచక్షణాయుత ఆంటీ మైక్రోబియల్ వాడకం అమలు పరచాలి. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో ఫార్మసిస్ట్ లకు సముచిత స్థానం కల్పించాలి. ప్రాథమిక వైద్యం, దీర్ఘ వ్యాధుల నిర్వహణ, వ్యాక్సినేషన్, వైద్య శిబిరాలు, మహామారులు, ప్రకృతి విపత్తులు వంటి సందర్భాలలో ఔషధ చికిత్స కోసం ప్రిస్క్రిప్షన్ అధికారాలు ఇచ్చి పరిధి పెంచాలి. ఔషధ నియంత్రణ శాఖను పటిష్ట పరచాలి. ఇతర హెల్త్ ప్రొఫెషనల్స్ పాత్ర: ఔషధం లేని చికిత్స ఊహించ లేము. ఔషధ నిపుణులైన ఫార్మసిస్ట్ లు చికిత్సా బృందంలో కీలకమైన సభ్యులు. మెడికల్ ప్రాక్టీషనర్ లు, నర్స్ లు ఈ విషయం గ్రహించి ఔషధ చికిత్సలో ఫార్మసిస్ట్ లను కలుపుకొని పని చేయాలి. సమిష్టి పనితీరు మరియు పరస్పర రెఫరల్ ఉండాలి. ఫార్మసిస్ట్ ల ఔషధ పరిజ్ఞానం వారికీ, క్లయింట్ లకు ఉభయతారకం కాగలదు. ప్రజల పాత్ర: ఫార్మసిస్ట్ ను ఏదో ఒక ఆరోగ్య అవసరానికి కలువని వ్యక్తి ఉండరు. ప్రాథమిక చికిత్స, స్వీయ చికిత్స, దీర్ఘ కాలిక వ్యాధుల చికిత్స, సీజనల్ వ్యాధులు, ఎపిడెమిక్స్, వ్యాధి నివారణ, వాక్సినేషన్ వంటి అవసరాలు తీర్చడానికి తక్షణం అందుబాటులో ఉండే హెల్త్ ప్రొఫెషనల్ ఫార్మసిస్ట్ మాత్రమే! ఫార్మసిస్ట్ ల సేవలకు కృతజ్ఞత తెలుపటానికి, వారిని మరింత సశక్తీకృతులను చేయటానికి వరల్డ్ ఫార్మసిస్ట్ డే ఒక మంచి సందర్భం!డాక్టర్ రాపోలు సత్యనారాయణ ఫోన్: 9440163211 (వ్యాసకర్త ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ జీవితకాల సభ్యుడు)

కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను తొలగించాలి

సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్


మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 25
దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల ఓటు చోరీకి పాల్పడిన కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని ప్రతి పౌరుడి హక్కు అని పౌరుల హక్కులను కాపాడవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. అలాంటి బాధ్యతాయుతమైన ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ గా బాధ్యత వహిస్తున్న జ్ఞానేష్ కుమార్ భారత రాజ్యాంగ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వంతో కుమ్మక్కై ఎన్నికల కమిషన్ లో సభ్యులుగా ఉన్న సుఖ్ బీర్ సింగ్ సందు, వివేక్ జోషిలు 14 సార్లు సర్ ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు చెప్పిన జ్ఞానేష్ కుమార్ వాటిని ఖాతార్ చేయకుండా నిరంకుశత్వంతో వ్యవహరించాడన్నారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల డేటా బేస్, ఎన్నికల నిర్వహణ, ఎన్నికల జాబితా సాఫ్ట్‌వేర్ సంబంధించిన అంశాలపై ఇద్దరు సభ్యులు అభ్యంతరాలు చెప్పిన వాటిని పక్కనపెట్టి కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల ఏజెంటుగా వ్యవహరించిన జ్ఞానేశ్ కుమార్ కు ఎన్నికల చీఫ్ కమిషనర్ గా కొనసాగే అర్హత లేదన్నారు. ఆయనను వెంటనే ఆ పదవి నుండి కేంద్ర ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు ఎన్నికల సంఘం స్వతంత్రతను ప్రజాస్వామ్య పద్ధతిలో దాని కార్యకలాపాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలో సూచించిన విధంగా ప్రధానమంత్రి, ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ ద్వారా ఎన్నికల కమిషనర్లను నియమించే విధానాన్ని తీసుకురావాలని ప్రస్తుతం కొనసాగుతున్న విధానాన్ని మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, కందాడి సత్తిరెడ్డి, వాకిటి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి, మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచంద్రర్, దుబ్బ లింగం,



నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య,శీలం ఇందిర,చేగూరి నరసింహ, చేగూరి నగేష్, వేముల అమరేందర్, గంగాపురం వెంకటేశం, పోలేపల్లి ఉప్పలయ్య, సలిగంజి రాజయ్య, రుద్రపల్లి రామలింగం, కోరబోయిన మహేందర్, మైసోల్ల నరేందర్, కందుల మత్స్యగిరి, సంగపాక నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడిలోకి గణపయ్యను చేర్చుతున్న లక్ష్మమ్మ

జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 25
జగిత్యాల పట్టణంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా గణేష్ నిమజ్జోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి .. ఈరోజు శుక్రవారం సాక్షాత్తు లక్ష్మీదేవి తన స్వహస్తాలతో ఆ విగ్నేశ్వరుని ఆ గంగమ్మ చెంతకు చేర్చడానికి తరలివస్తున్నట్టుగా ఉంది.. అత్యంత భక్తిశ్రద్ధలతో గణపయ్యను నవరాత్రులు కొలిచి ధూప దీప నైవేద్యాలు సమర్పించిన భక్తులు ఎంతో కోలాహలం గా ఆ గణనాధుని పూజిస్తూ ఊరేగిస్తూ నిమజ్జనం చేస్తున్నారు.. అయితే శుక్రవారం రోజున ఒక బాలిక తన స్వ హస్తాలతో ఆ గణపయ్యను తీసుకువచ్చి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయడానికి అన్న ముందు కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తూ.. వెళ్లిరా గణపయ్య...! వెళ్ళిరావయ్య ...!వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా అంటూ విగ్నేశ్వరునికి వీడుకోలు పలుకుతు



చెరువులో నిమజ్జనం చేస్తున్న దృశ్యం చూడడానికి అక్కడ ఉన్న భక్తులకు రెండు కళ్ళు సరిపోలేదు అంటే నమ్మగలరా బోలో విఘ్నేశ్వర్ మహారాజ్ కి అంటూ భక్తితో సాగనంపుతున్న జగిత్యాల జనాలు..

వరుసగా 8వ సారి రూ. లక్షకు గణేశ్ లడ్డూ కైవసం

గజేంద్ర యూత్ అసోసియేషన్ వేలంలో నిలిచిన సోను భాయ్ రాకేష్ గైక్వాడ్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 25
హైదరాబాద్,గజేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి నవరాత్రోత్సవాల ముగింపు సందర్భంగా చేపట్టిన లడ్డూ వేలం పాట భక్తిశ్రద్ధలు, తీవ్ర ఉత్కంఠ నడుమ ఉత్సాహంగా సాగింది. ఈ వేలంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, హరిబౌలి డివిజన్ నేత 'సోను భాయ్' రాకేష్ గైక్వాడ్ రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) పలికి స్వామివారి లడ్డూ ప్రసాదాన్నిదక్కించుకున్నారు. గత ఎనిమిదేళ్లుగా వరుసగా ఆయనే లడ్డూను వేలంలో కైవసం చేసుకుంటూ వస్తుండటం స్థానికంగా విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా సోను భాయ్ రాకేష్ గైక్వాడ్ మాట్లాడుతూ..విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో జలంతాసుఖసంతోషాలతోవర్ధిల్లాలనిఆకాంక్షించారు. వరుసగా





ఎనిమిదో ఏడాది కూడా గణనాథుని ప్రసాదం దక్కడం తన పూర్వజన్మ సుకృతమని, ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మంధన్ గైక్వాడ్, అనిల్ గౌడ్, సురేష్, పవన్, క్రాంతి, సాయి, చింటూ, అభిషేక్, అఖిల్ గౌడ్, వినయ్ గౌడ్, నరేంద్రతో పాటు స్థానిక భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వినాయక లడ్డూ వేలంలో రూ.1,11,111

లడ్డూను దక్కించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీఎస్ వీర్‌శెట్టి



నారాయణఖేడ్: పట్టణంలోని మంగళ్‌పేటలో శివాజీ గణేష్ మండపం వద్ద శుక్రవారం నిర్వహించిన వినాయక లడ్డూ వేలంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీఎస్ వీర్‌శెట్టి పాల్గొని రూ.1,11,111కు లడ్డూను దక్కించుకున్నారు.వేలంలో లడ్డూను దక్కించుకున్న బీఎస్ వీర్‌శెట్టిని మండప నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్ , అజయ్ స్వామి, సాయి,మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈనెల 27న చలో యాదగిరిగుట్ట ఉద్యమకారుల

ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు : జోగు అంజన్న



మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 25

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని గత తొమ్మిది సంవత్సరాల క్రితం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను కదిలించి ప్రభుత్వానికి ఉద్యమకారుల మధ్య వారధిగా ఉద్యమకారుల ఫోరం పని చేస్తుందని అన్నారు. ఈ నెల 27న యాదగిరిగుట్టలో జరిగే 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ కోదండరాం, అద్దంకి దయాకర్, మోతే శోభన్ రెడ్డి, రాములు నాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రం కోసం ఆనాడు జరిగిన పోరాటంలో అనేకమంది లాఠీ దెబ్బలకు రబ్బర్ బుల్లెట్లను లెక్కచేయకుండా జైలు నిర్బంధాలను ఎదిరించి బలిదానాలను ఇచ్చి రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించిన ఉద్యమకాలందరినీ ప్రభుత్వం వెంటనే గుర్తించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మన పిల్లల చదువు కోసం విద్యకు 18 శాతం బడ్జెట్ కేటాయించాలి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 25 (మీడియా టుడే):

విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 18 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి కోరారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో టీపీఎఫ్ సభ్యులు స్థానిక ప్రజలతో కలిసి 'బడినిద్ర' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గజ్వేల్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రతి మండలానికి మూడు తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని ఆకునూరి మురళి సూచించారు.విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎం.వి. రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, ఉపాధ్యాయుల ప్రమోషన్లకు ఎలాంటి ఆటంకం ఉండదని తెలిపారు. సమావేశంలో ప్రొఫెసర్ పద్మజ, సృజనా యాదవ్, నిఖిల్ కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల పనితీరు,గ్రామీణాభివృద్ధిపై అధ్యయనం చేసిన మాల్దీవుల ప్రతినిధులు



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
గీసుకొండ,సెప్టెంబర్ 25

మండలం లోని గంగదేవిపల్లి గ్రామంలో మాల్దీవులకు చెందిన 30 నగరాల ప్రజాప్రతినిధులు అధ్యయన పర్యటన నిర్వహించారు. చీ×=ణూ= ఆధ్వర్యంలో జరుగుతున్న నాయకత్వ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన జరిగింది.ఈ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలు, పంచాయతీరాజ్ కార్యక్రమాలు, మహిళా సాధికారత, జీవనోపాధి, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతినిధులు పరిశీలించారు. పార్వతి మహిళా పొదుపు సంఘం, అభ్యుదయ గ్రామ సంఘం కార్యకలాపాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల తయారీ, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం, అంగన్వాడీల్లో చిన్నారుల ఆరోగ్యం--పోషణ, పేదలు, అనాథ పిల్లలకు గుప్పెడు బియ్యం కార్యక్రమాలు తమను ఆకట్టుకున్నాయని మాల్దీవుల ప్రతినిధులు తెలిపారు. తెలంగాణలో మహిళా సంఘాల ద్వారా జరుగుతున్న అభివృద్ధి తమకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ పి. శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అనిల్, ఏపీఎంలు ఈశ్వర్, రాజు, సీసీ సురేష్, సర్పంచ్ కూసం స్వరూప రమేష్, ఉప సర్పంచ్ మేడిద ప్రశాంత్, గ్రామ కమిటీ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ 131 వ జయంతి కార్యక్రమానికి కన్వీనర్ గా ఎంపికైన మాడరాజు యాకన్న



పాలకుర్తి సెప్టెంబర్ 25, మీడియా టుడే:-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా నిర్వహిస్తున్న తెలంగాణ తల్లి వీరనారి విప్లవ కెరటం చిట్యాల ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం,ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన మాడరాజు యాకన్నా ను నియమించినట్లు అయన తెలిపారు. శుక్రవారంమాడరాజు యాకన్నా మాట్లాడుతూ తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తమన్నారు.తన మీద నమ్మకం తో ఐలమ్మ 131 జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ గా నియమించినందుకు ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. రజక కార్పొరేషన్ చైర్మన్ దాసరాజు అజయ్ కుమార్. ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కేతురీ వెంకటేశం.ఉద్యమ నేత గంపల శ్రీనివాస్. కల్లెట్ల పెళ్లి వెంకట్ లకు మాడరాజు యాకన్న ధన్యవాదాలు తెలిపారు.

అబద్ధం ఆడినా... అతికినట్లు ఉండాలి

బి ఆర్ ఎస్ వి జిల్లా సమన్వయకర్త అత్తినారపు విష్ణు సాగర్.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 25):

"గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడటం చూస్తుంటే... చరిత్ర మర్చిపోయారో, ప్రజల జ్ఞాపకశక్తిని తక్కువ అంచనా వేస్తున్నారో అర్థం కావడం లేదని రేషన్ కార్డులు ఇచ్చామా? లేదా? అనేది మాటలతో కాదని ప్రభుత్వ రికార్డులతో తేల్చుకుందాంఅని మా నాయకుడు మర్రి జనార్దన్ రెడ్డి పక్కన నిలబడి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న మీ తండ్రి ని ఒకసారి అడగండి.అప్పుడు తెలుస్తుందని,ప్రజల కళ్లముందు జరిగిన కార్యక్రమాలను కూడా "జరగలేదు" అని చెప్పడం రాజకీయ విమర్శ కాదని ప్రజల జ్ఞాపకాలను అవమానించడం ఎంతవరకు సబబు అని బి.ఆర్.ఎస్ నేతలు ప్రశ్నించారు.రేషన్ కార్డుల విషయంలో నిజం కావాలంటే మైక్ ముందు మాటలు కాదని,సివిల్ సప్లయస్ శాఖ అధికారిక లెక్కలు బయటపెట్టండని సవాల్ విసిరారు.మీరు ఒక్క కార్డు కూడా ఇవ్వలేదంటున్నారు.అయితే ప్రభుత్వ రికార్డులు ఏమంటున్నాయో ప్రజల ముందే చెప్పే ధైర్యం ఉందా?అబద్ధాలకు కాలం చెల్లిందని.రికార్డులతో మాట్లాడే రోజులు వచ్చాయని, రాజకీయాల్లో విమర్శలు చేయండి కానీ ప్రజల కళ్లముందు జరిగిన నిజాలను మాత్రం వక్రీకరించకండని హితవు పలికారు.

పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపును తీవ్రంగా ఖండిస్తున్నాం

దిగుమతి సుంకాన్ని 27 శాతానికి పెంచాలి -రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 25:రామన్నపేట,ప్రతినిధి

ఆయిల్ ఫామ్ పై ప్రాథమిక దిగుమతి సుంకాన్ని 27 శాతం నుంచి 11 శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.దిగుమతి సుంకం తగ్గించడం వల్ల చౌకగా విదేశీ పామాయిల్ దేశీయ మార్కెట్లోకి వచ్చి, ఇప్పటికే పెరిగిన సాగు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న దేశీయ ఆయిల్‌పామ్ రైతులపై మరింత భారం పడుతుందని ఆయన అన్నారు.రైతులకు మార్కెట్ రక్షణ కల్పించాల్సిన సమయంలో దిగుమతులను ప్రోత్సహించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు.ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పామాయిల్‌పై ప్రాథమిక దిగుమతి సుంకాన్ని 27 శాతానికి పెంచాలని టన్నుకు కనీస మద్దతు ధరను రూ.25,000కు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.దేశీయ ఆయిల్‌పామ్ సాగును, వంటనూనెల ఉత్పత్తిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునఃపరిశీలించి రైతులకు రక్షణ కల్పించాలని కోరారు.ఇప్పటికే ఎలినో సమస్యతో దిగుబడి తగ్గి రైతులు ఇబ్బంది పడే ప్రమాదం ఉన్నది. క్రిమి సంహారక మందులు, సస్యరక్షణ ఖర్చులు పెరిగి అప్పుల భారం పెరిగే అవకాశం ఉన్నది.దీని మూలంగా తెలంగాణ రాష్ట్రంలో మూడు లక్షలు ఎకరాల రైతులు రోడ్డున పడే ప్రమాదం ఉన్నది. వెంటనే దిగుమతి సుంకాన్ని పెంచకపోతే రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు.

గురుకులాల్లో గురువుల గోడు

మారని జీతాలు, తీరని కష్టాలు - ప్రభుత్వాలు మారినా.. పార్ట్‌టైం టీచర్ల బతుకులు మారలేదు

వేసవిలో వేతనాలు లేవు.. ప్రతి ఏటా డెమోతో ఉద్యోగ భద్రత కరువు - నర్సంపేట పార్ట్ టైం హిందీ బోధకుడు మొగిలి సార్ ఆవేదన



నర్సంపేట, సెప్టెంబర్ 25:మీడియా టుడే న్యూస్:

ప్రభుత్వ గురుకులాల్లో పార్ట్‌టైం ఉపాధ్యాయుల పరిస్థితి దయ నీయంగా మారిం దని నర్సంపేట పార్ట్‌టైం హిందీ బోధకుడు మొగిలి సార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా తమ బతుకుల్లో మాత్రం మార్పు రావడం లేదని ఆయన పేర్కొన్నారు. రోజంతా విద్యార్థులకు బోధిస్తూ, రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమకు మాత్రం అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. కొందరు పార్ట్‌టైం ఉపాధ్యాయులకు రోజుకు రూ.600 నుంచి రూ.800 వరకు మాత్రమే, మరికొందరికి రూ.400 నుంచి రూ.500 వరకు మాత్రమే వేతనం అందుతున్నట్లు తెలిపారు.

కూలీ పనులకే ఎక్కువ.. గురువులకు తక్కువ!

రోడ్లపై కూలీ పనులకు రోజుకు రూ.900 నుంచి రూ.1,200 వరకు వేతనం లభిస్తుండగా, రెస్టారెంట్లలో సర్వర్లకు రోజుకు సుమారు రూ.1,500 వరకు, హోటళ్లలో ప్లేట్లు తీసే పనులకు సైతం రూ.800 వరకు వేతనాలు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే పార్ట్‌టైం ఉపాధ్యాయులకు మాత్రం ఇంత తక్కువ వేతనాలు చెల్లించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలు.. పెరగని వేతనాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నా పార్ట్‌టైం ఉపాధ్యాయుల వేతనాలు మాత్రం పెరగడం లేదని తెలిపారు. పని భారం పెరుగుతున్నప్పటికీ వేతనాల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదన్నారు."మూడేళ్లుగా వేతనాలు పెంచుతామని చెబుతున్నారు. కానీ ఇప్పటికీ అమలు కాలేదు. వేసవి సెలవుల్లో వేతనాలు రావు. రెగ్యులర్ టీచర్లతో సమానంగా పనిచేస్తున్నా వారికి లభించే వేతనంలో సగం కూడా మాకు రావడం లేదు" అని మొగిలి సార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం డెమో ఎందుకు ?పార్ట్‌టైం ఉపాధ్యాయుల ఉద్యోగాలకు ప్రతి సంవత్సరం డెమో నిర్వహించడం వల్ల ఉద్యోగ భద్రతపై అనిశ్చితి నెలకొంటోందని తెలిపారు. తక్కువ వేతనాలకు పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రతి సంవత్సరం డెమో నిర్వహించడం వల్ల మరింత ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు.ప్రతి సంవత్సరం డెమో విధానాన్ని తొలగించి ఆటో రెన్యువల్ విధానం తీసుకురావాలని కోరారు. అలాగే 12 నెలల పాటు వేతనాలు చెల్లించడంతో పాటు హెచ్ఆర్ఏ, ఇతర అలవెన్సులు, ఇంక్రిమెంట్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు." పొట్ట నిండదు.. బట్ట చినగదు "పార్ట్‌టైం ఉపాధ్యాయులకు అందుతున్న వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని తెలిపారు. పేరుకు మాత్రమే టీచర్లుగా ఉన్నామని, తమకు సమాజంలో దక్కాల్సిన గౌరవం మాత్రం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు."ఈ వృత్తిపై ఇష్టంతోనే పనిచేస్తున్నాం. ఏదో ఒక రోజు మా వేతనాలు కూడా పెరుగుతాయన్న చిన్న ఆశతో కొనసాగుతున్నాం. మాకు కూడా సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం కల్పించాలి" అని మొగిలి సార్ కోరారు. మహిళా ఉపాధ్యాయులకు మరిన్ని ఇబ్బందులు పార్ట్‌టైం మహిళా ఉపాధ్యాయులు సెలవుల విషయంలో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రసూతి సమయంలో కూడా ఉద్యోగం కొనసాగించడం లేదా ఉద్యోగాన్ని వదులుకోవడం తప్ప మరో అవకాశం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా ఉపాధ్యాయులకు తగిన సెలవులు, ప్రసూతి ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులకు గౌరవం దక్కాలి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును నిర్మించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, అలాంటి ఉపాధ్యాయులకు గౌరవప్రదమైన వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని మొగిలి సార్ పేర్కొన్నారు.పార్ట్‌టైం ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి వేతనాల పెంపు, 12 నెలల వేతనం, ఉద్యోగ భద్రత, సెలవులు, ఇంక్రిమెంట్లు, ఆటో రెన్యువల్ విధానం అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పాలడుగుల రవిమీడియా టుడే న్యూస్

వేలంలో రూ.36 లక్షలకు వినాయకుడి లడ్డూ

జిల్లాలోనే అత్యధిక ధరకు దక్కించుకున్న భక్తుడు.. ఖేడ్ ప్రాంతంలో సంచలనం

నారాయణఖేడ్: రాఘవాపూర్‌లోని పంచవటి క్షేత్రంలో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూ వేలం పాటలో రికార్డు ధర పలికింది. జిల్లాలోనే అత్యధికంగా రూ.36,00,001కు లడ్డూను కోహీర్ మండలం చింతల్‌గట్టు గ్రామానికి చెందిన అవుసలి వీరన్న దంపతులు దక్కించుకున్నారు. వీరన్న పంచగామ పీఠాధిపతి కాశీనాథ్ బాబా శిష్యుడు కావడం విశేషం.పంచవటి క్షేత్రంలో ఏర్పాటు చేసిన నాలుగు లడ్డూలలో మొదటి లడ్డూను వేలం వేయగా కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన అమర్ పాటిల్ రూ.35 లక్షలకు పోటీ పడ్డారు. అయితే అవుసలి వీరన్న దంపతులు రూ.36,00,001కు వేలం పాడి లడ్డూను దక్కించుకున్నారు. నాలుగు లడ్డూల్లో ఏదైనా ఒకదాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో వేలంలో పాల్గొని మొదటి లడ్డూనే సొంతం చేసుకున్నారు.ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం పంచగామలో నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలంలో కామారెడ్డి జిల్లా మాచాపూర్ గ్రామానికి చెందిన రంగ సంగమేశ్వర్‌గౌడ్ రూ.17,00,001కు లడ్డూను దక్కించుకున్నారు. ఆయన కూడా కాశీనాథ్ బాబా శిష్యుడే కావడం మరో విశేషం.మారుమూల ప్రాంతమైన ఖేడ్ ప్రాంతంలో వినాయకుడి లడ్డూలు ఇంత భారీ ధరలకు వేలం కావడం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కాశీనాథ్ బాబా శిష్యులు



రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ భక్తి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తున్నారు.

డిజిటల్ రీ -- సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట, సెప్టెంబర్ 25, మీడియా టుడే ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్రంలో భూ వివాదాల పరిష్కారం, భూ రికార్డుల ఆధునీకరణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ రీ--సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రియాంక శుక్రవారం ఉట్కూర్ మండలం వెంకటాపూర్ రెవెన్యూ గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ద్వారా సర్వే మ్యాప్‌తో పాటు ప్రత్యేక భూధార్ (దీష్టబఎష్ణుఖుతీ) సంబర్ ఆధారంగా శాశ్వత భూ హక్కుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. మొదటి విడతలో వెంకటాపూర్ రెవెన్యూ గ్రామంలోని 45 సర్వే నంబర్ల పరిధిలో 646.39 ఎకరాల్లో రెవెన్యూ రీ--సర్వే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతులు వాస్తవంగా అనుభవిస్తున్న భూమి విస్తీర్ణం ఆధారంగా సమగ్రంగా సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ముందుగా గ్రామం మొత్తం సరిహద్దులను (విలేజ్ బౌండరీ) గుర్తించి, అనంతరం గ్రామకంఠం సరిహద్దులు, ప్రభుత్వ భూములకు సంబంధించిన సర్వే నంబర్లు, ప్రభుత్వ భూముల్లో రైతుల వారీగా ఉన్న పొజిషన్, ఆ తర్వాత పట్టా భూముల్లో రైతుల వారీగా సర్వే నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. రీ--సర్వే ప్రక్రియ ప్రారంభానికి ముందు గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని, అనంతరం గ్రామంలో టామ్‌టామ్ ద్వారా సమాచారం అందించి, నిర్ణీత ప్రకారం రీ--సర్వే ప్రక్రియను చేపడతామని తెలిపారు. రైతులు, ప్రజలు రీ--సర్వే ప్రక్రియకు సహకరించి తమ భూములకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ అశోక్ కుమార్, సర్వేయర్ జయ శంకర్, సర్వేయర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గుల్ మోహర్ పార్కులో గణేష్ లడ్డూ దక్కించుకున్న పులిపాటి కుటుంబం

హైదరాబాద్ మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 25:

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గుల్మోహర్ పార్క్ కాలనీ గణేష్ మండపం వద్ద నిర్వహించిన స్వామివారి ప్రసాద లడ్డూ వేలం పాట ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ వేలంలో కాలనీకి చెందిన పులిపాటి కుటుంబం రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు కు లడ్డూను దక్కించుకుంది.కాలనీలోని ప్లాట్ నంబర్ 6-103/113 నివాసస్తులైన పులిపాటి శ్రీనివాస్, శారద, కౌశల్, కాశ్యప్ల కుటుంబం తీవ్ర పోటీ మధ్య ఈ వేలంలో పాల్గొని లడ్డూను స్వంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా పులిపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ, గణనాథుని ప్రసాద లడ్డూను దక్కించుకోవడం తమ కుటుంబానికి ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని, స్వామివారి కృపతో కాలనీవాసులందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. వేలం ద్వారా వచ్చిన ఈ నిధులను మండప నిర్వహణకు మరియు స్థానిక ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు వినియోగిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పులిపాటి



కుటుంబాన్ని అభినందించారు.

దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆశయాలే బీజేపీ కార్యకర్తలకు మార్గదర్శకం

పనకబండలో ఘనంగా జయంతి వేడుకలు -- చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు, అనంతరం పండ్ల పంపిణీ



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25(మీడియా టుడే):

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పనకబండ గ్రామం బీజేపీ మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పనకబండ గ్రామంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారికి పండ్లు పంపిణీ చేశారు.అంత్యోదయ,ఏకాత్మ మానవవాద సిద్ధాంతాల రూపకర్తగా,సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా,రాజకీయ నాయకుడిగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ దేశానికి అందించిన సేవలను నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన ఆశయాలు ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గూదె మధుసూదన్ యాదవ్, మండల ఇంచార్జి గౌరు శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సమాజంలోని చివరి వ్యక్తి సంక్షేమం కోసం పనిచేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పనకబండ ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, నల్లపోగుల వెంకటేష్, మహేశ్వరం నికిత, బత్తిని మురళి, కలిమెర రామ నరసింహ, వల్లమాల మహేందర్, నారాయణ మల్లయ్య, నరసింహ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్టోబర్ 6న చలో ఉస్మానియా

ఎంఎస్ఎఫ్ జాతీయ మహాసభ ను జయప్రదం చేయండి

ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ సందే కార్తీక్ మాదిగ

యాదగిరిగుట్ట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ కమిటీ ఏర్పాటు



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25(మీడియా టుడే):
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఎంఎస్ఎఫ్ కమిటీల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా, అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో శుక్రవారం యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి మాదిగ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ సందె కార్తీక్ మాదిగ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థుల హక్కులు మరియు సామాజిక న్యాయం కోసం ఎంఎస్ఎఫ్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా దళితుల హక్కులు, సామాజిక న్యాయం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా కొనసాగించిన పోరాటం, సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహనీయులు డా. బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలతో సమానత్వ సమాజ నిర్మాణం కోసం మాదిగ విద్యార్థులు ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు .నూతన ఎంఎస్ఎఫ్ విద్యార్థి కమిటీ:అధ్యక్షుడిగా దర్శనం ధనుష్, ఉపాధ్యక్షుడిగా దుబ్బాక భానుప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా శనివారం గౌతమ్,కమిటీ సభ్యుడిగా నీరటి శ్రీ వాది మాదిగ, ఉపాధ్యక్షురాలుగా కంది అనూష,సహాయ కార్యదర్శిగా ఎర్ర నవ్యశ్రీ,సంయుక్త కార్యదర్శిగా దత్తపు చైతన్య,కమిటీ సభ్యురాలుగా బిచ్చగారి దీపిక,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్-ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, మండల ఇంచార్జ్ చుంచు ప్రేమ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బీబీనగర్ లక్ష్మణ్ మాదిగ, జీవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అలీరాజుపేటలో అగ్ని అస్త్రం తయారీ పై రైతులకు అవగాహన



జగదేవపూర్ :సెప్టెంబర్ 25 ,(మీడియా టుడే)
జగదేవ్‌పూర్: మండల పరిధిలోని అలీరాజుపేట గ్రామంలో గ్రామీణ వ్యవసాయ కార్యానుభవ కార్యక్రమం (ూఔజ్రూ)లో భాగంగా వ్యవసాయ విద్యార్థులు రైతులకు అగ్ని అస్త్రం తయారీ, వినియోగంపై అవగాహన కల్పించారు. వేప ఆకులు, పచ్చిమిర్చి, వెల్లుల్లి, గోమూత్రం తదితర సహజ పదార్థాలతో అగ్ని అస్త్రం తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా వివరించారు. పంటల్లో కీటక నియంత్రణకు సహజ పద్ధతుల వినియోగం, పిచికారీ విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు డింపుల్, మేఘన, అంకిత, సుచిత్ర, నవ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి రాష్ట్రస్థాయి వేడుకలకు బుచ్చయ్యకు ఆహ్వానం



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25(మీడియా టుడే):
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వేడుకలు నేడు (సెప్టెంబరు 26న) రవీంద్రభారతిలో జరగనున్న రాష్ట్రస్థాయి ఉత్సవాలకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎలిమినేటి బుచ్చయ్యకు ఆహ్వానం అందింది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఐలమ్మ జయంతి వేడుకలకు ఆహ్వానం అందడం సంతోషంగా ఉందన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నాయకులు

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25 (మీడియా టుడే):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన కొల్లు నర్సింహ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఉ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్, మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న, బి సి సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేష్, బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నోముల యాదగిరి, మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి మురళి, తవిటి రాజు,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ మండల నాయకులు లోడి మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్, నాయకులు బొబ్బలి అంజిరెడ్డి, పాశం అనంత రెడ్డి, తవిటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.


కొల్లు నర్సింహారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన మండల రెడ్డి సంక్షేమ సంఘం



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25 (మీడియా టుడే):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం)మండల కేంద్రం వాస్తవ్యులు కొల్లు నర్సింహ రెడ్డి తండ్రి స్వర్గీయ వీరా రెడ్డి వయస్సు 45 సంవత్సరాలు 24-09-2026 రాత్రి 9:30 సమయంలో ఆసుపత్రిలో మరణించడం జరిగింది. ఆత్మకూరు(ఎం)రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం మండల అధ్యక్షులు బొబ్బల ఇంద్రారెడ్డి, సంఘం పెద్దలు పిఏసిఎస్ ఛైర్మెన్ యాస లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు యాస ఇంద్ర రెడ్డి,సిపిఐ మండల నాయకులు బొబ్బల లాల్ రెడ్డి,టిడిపి మండల అధ్యక్షులు బొబ్బల పద్మరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి,ఆత్మకూరు మాజీ ఎంపిటిసి యాస కవిత, సోలిపురం అరుణ, యాస అంజమ్మ, యాస పద్మ రెడ్డి, పాశం అనంత రెడ్డి, పిన్నింటి మోహన్ రెడ్డి, మెట్టు శేఖర్ రెడ్డి, జిల్లాల మల్లా రెడ్డి, నాగం లక్మా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఏనుగు జాన్ రెడ్డి, జక్క కొండల్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగం నర్సింహ రెడ్డి, నాగం మల్లా రెడ్డి,బి అంజి రెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగినది.

భువనగిరి పట్టణంలో కుక్కలు కోతులను పట్టుకుని ప్రజల ప్రాణాలు కాపాడండనీ బిఆర్ఎస్ డిమాండ్


ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25 (మీడియా టుడే):



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో పలు వార్డులలో కుక్కలు మరియు కోతులు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరియు పిల్లల పైన దాడి చేయడం జరుగుతుంది. మరియు వార్డులలో పందుల సంచారం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే గతంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున ధర్నాలు చేయగానే మున్సిపల్ అధికారులు నామమాత్రంగా కొన్ని పట్టి మిగిలినవి వదిలేయడం జరిగింది.అయ్యా కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఫోటోలు దిగి భువనగిరి నియోజక వర్గంలో ఏసమస్యలు లేవు అన్నట్టు ఫోటోలకు ఫోజులు ఇవ్వడం బంజేసి ఫస్ట్ ప్రతి వార్డులో ఉన్న కుక్కలను,కోతులను మరియు పందులను మొత్తం 2,3 రోజులలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి 35 వార్డులలో ఉన్న కుక్కలు, కోతులు,పందులను పట్టి భువనగిరి పట్టణ ప్రజలను కాపాడాలని లేని యడల బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. మున్సిపల్ కార్యాలయంలో డీఈకి బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.

భక్తిశ్రద్ధలతో ఘనంగా అనంత చతుర్దశి వేడుకలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 25



హైదరాబాద్, అనంత చతుర్దశి పర్వదినాన్ని పురస్కరించుకుని బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నివాసంలో గణపతి నవరాత్రోత్సవాల ముగింపు వేడుకలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఆయన గణనాథుడికి ఘనంగా మహామంగళహారతి నిర్వహించారు.అనంతరం ఆధ్యాత్మిక వాతావరణంలో లార్డ్ గణేశుడి నిమజ్జన ఊరేగింపు వైభవోపేతంగా సాగింది. భక్తులు ఉత్సాహంగా పాల్గొని "గణపతి బప్పా మోరియా.. మంగళ్ మూర్తి మోరియా" అంటూ చేసిన నామస్మరణలతో పరిసరాలు మార్మోగాయి. సమాజంలో శాంతి, సౌభాగ్యాలు, సకల జనులకు సుఖసంతోషాలు కలగాలని ప్రార్థిస్తూ భక్తులు గణనాథుడికి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో నీలేశ్, నరేశ్, కొండల్ రెడ్డిలతో పాటు ఇతర ముఖ్య నాయకులు, కాలనీవాసులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలునిర్వహించారు.ఐక్యత, భక్తిభావాల కలబోతగా సాగిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం మోటకొండూరులో కరపత్రం విడుదల




ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25(మీడియా టుడే):
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ పిలుపు మేరకు శుక్రవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేళ్ల రమేష్ మాదిగ అధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన మోటకొండూర్ మండలంలో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.అంబేద్కర్ అభయస్తం పథకాన్ని అమలు పరచడానికి మరియు ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని అలాగే అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పాలక ప్రభుత్వంపై ఒత్తిడికై అక్టోబర్ 5 వ తేదీన అడ్డగూడ నుండి భువనగిరి వరకు జరుగు బైకు ర్యాలీని జయప్రదం చేయాలని శుక్రవారం రోజు మోటకొండూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ రాష్ట్ర కార్యదర్శి సంఘీ స్వామి, మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్, మాదిగ, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి వెంకట్ మాదిగ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం మహేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు పోలేపాక బిక్షపతి,జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల అనిల్ ,జిల్లా ఉపాధ్యక్షులు వెల్మజాల యాదయ్య జిల్లా ఉపాధ్యక్షులు,కలకుంట్ల రమేష్ ,మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు బైరపాక సురేష్ మాదిగా జిల్లా కార్యదర్శి వంగపల్లి చిరంజీవి,ఆలేరు మండల ఒత్తిడి కైఅధ్యక్షులు ముద్దేపాక కృష్ణ, ఆత్మకూరు (ఎం)మండల అధ్యక్షుడు కూరేళ్ల మచ్చగిరి,భువనగిరి మండల అధ్యక్షులు ఇటికాల బాలరాజు, బోగారం మురళి, మండల, జేరిపోతుల గిరి, దత్తారం నరేష్, గంధమల్ల చంద్రయ్య, కొల్లూరి మధు,తదితరులు పాల్గొన్నారు.

యూనిటీ ఫార్మసీ కళాశాలలో ఘనంగా వరల్డ్ ఫార్మసిస్ట్ డే



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25 (మీడియా టుడే):
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిధిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో వరల్డ్ ఫార్మసిస్ట్ డే ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ర్యాలీ,ఫార్మా క్విజ్ మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ మాట్లాడుతూఏంటి మైక్రోబియల్ మందులను తెలియకుండా వాడడం వల్ల చాలా నష్టాలు ఉన్నాయని మనం తీసుకునే ట్రీట్మెంట్ ఫెయిల్ కావచ్చని, సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువగా కావచ్చని, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది అని అలాగే దీనివల్ల కుటుంబం మరియు సమాజం మీద కూడా ప్రభావం ఉంటుందని కావున వైద్యుల సలహా మీద ఏ వ్యాధికి ఏ మందు వాడాలో తెలుసుకున్న తర్వాతనే వాడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ ప్రభాకర్ రెడ్డి,కళాశాల డైరెక్టర్ సోమ చంద్,గోవర్ధన్ రెడ్డి,యూనిటీ పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత,కళాశాల ఏఓ సునీత, రాజీవ్,ఎండీ ఇస్మాయిల్,షేక్ అహ్మద్,అనిత,పారిజాత, అమర్నాథ్,అమూల్య, ప్రియాంక, నాగరాజు,మహేష్, బాలరాజు,మోహిని,శ్వేత, శైలజ,ఉమ,రవీందర్,కృష్ణ, మల్లేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లక్కాకుల రాములు మృతదేహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25(మీడియా టుడే):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన డాక్టర్ లక్కాకుల రాములు మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రాములు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

యాదగిరిగుట్ట ఫ్లైఓవర్ తొలగింపునకు గ్రీన్ సిగ్నల్

మాట ఇచ్చి నెరవేరుస్తున్న బీర్ల ఐలయ్యకు స్థానికుల కృతజ్ఞతలు



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25(మీడియా టుడే):
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో అనాలోచితంగా నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి తొలగింపునకు గ్రీన్ సిగ్నల్ రావడంతో స్థానిక దుకాణదారులు, నివాస ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని స్థానికులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి,శాలువాలు కప్పి తమ అభినందనలు తెలియజేశారు. ఎన్నికల సమయంలో యాదగిరిగుట్ట ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఫ్లైఓవర్ కారణంగా దుకాణదారులు, నివాస ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు త్వరలో తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. ఇప్పటికే బ్రిడ్జి తొలగింపునకు సంబంధించి అనుమతులు, చర్యలకు గ్రీన్ సిగ్నల్ లభించిందని చెప్పారు. వారం రోజుల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి కుదింపు పనులు ప్రారంభమవుతాయని ప్రజలకు హామీ ఇచ్చారు.యాదగిరిగుట్ట అభివృద్ధి, భక్తులు, స్థానిక ప్రజలు, వ్యాపారుల సౌకర్యం కోసం అవసరమైన చర్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఫ్లైఓవర్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి స్థానిక దుకాణదారులు, నివాస ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫ్లైఓవర్ కుదింపు పనులు త్వరలో ప్రారంభం కానుండటంతో తమకు ఎంతో ఉపశమనం కలుగుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు.

త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో శ్రీ గణనాథుని శోభాయాత్ర



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25(మీడియా టుడే):
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక నవరాత్రోత్సవాలు ముగించుకున్న సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి శోభాయాత్ర కార్యక్రమాని యూత్ సభ్యులు ప్రారంభించారు.వార్డు సభ్యులను కర్రె చంద్రశేఖర్ కి మరియు స్థానిక వార్డు సభ్యులు ఒగ్గ భవిత కృష్ణంరాజుకి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. లడ్డు వేలంపాటలో ఒగ్గ స్వాతి మల్లేష్ గెలుపొందడం జరిగింది.వారికి అర్చకుల వెన్నకుచ్చి రామ్మూర్తి శర్మతో లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో త్రినేత్ర యూత్ సభ్యులు ఒగ్గ శ్రీధర్,కర్రె పుల్లోల శేఖర్, ఒగ్గ రాజు, కర్రె భూషోల్ల శ్రీనాథ్, ఒగ్గ గణేష్, రాజు, భూషోల కృష్ణ ,ఒగ్గ శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

పిఏసిఎస్ అర్ధవార్షిక మహాజన సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25(మీడియా టుడే):
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్ధవార్షిక మహాజనసభ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.

దళిత యువకుడు పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

దళిత హక్కుల పోరాట సమితి మాజీ అధ్యక్షులు కొమ్ము భరత్



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 25):
నల్లగొండ జిల్లా మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామంలో గురువారం నాడు వినాయక నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా దళిత యువకుడు పోతే పాక సాయి కుమార్ పై దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిని అరెస్టు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) నాగర్ కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షులు కొమ్ము భరత్ శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ లో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. బాధితుడి వాంగ్మూలం ప్రకారం తండు తరుణ్, పండు వేణు, తండు వెంకన్న, తండు లింగమయ్య తో పాటు మరికొందరు వ్యక్తులు కలిసి సాయి కుమార్ పై దాడి చేసి కులం పేరుతో దూషిస్తూ ఎడమ పక్క భాగంలో పొడిచి గొంతు కోశారని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించాలని కోరారు. నిందితులను చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన పరిస్థితులు, బాధితుడు వాంగ్మూలం, సాక్షాలను అందుబాటులో ఉన్న ఆధారాలను పూర్తిగా పరిశీలించి కేసు దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. బాధితుడికి మెరుగైన వైద్యం ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం-ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, సెప్టెంబర్ 25 (మీడియా టుడే)-:



పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రాధాన్యతతో అమలు చేస్తోందని కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మొదటి విడతగా 211 మంది అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను స్వయంగా అందజేశారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలోని అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు నేరుగా అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇండ్ల మంజూరు ప్రక్రియ పారదర్శకంగా సాగుతుందని, పట్టణ పరిధిలో అర్హులైన మిగిలిన లబ్ధిదారులకు కూడా నిరంతర ప్రక్రియగా ఈ మంజూరు పత్రాలను అందజేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి,పట్టణ కౌన్సిలర్లు,వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

సిద్దాపురంలో వర్షం పడితే అంతే సంగతి నడవడానికి కూడా విలు ఉండదు

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25 (మీడియా టుడే):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పల్లెర్ల గ్రామం మధిర సిద్దాపురంలో వర్షం పడితే అంతే సంగతి అన్నట్టు ఉన్నది. నడవడానికి కూడా విలు ఉండదు. రాకపోకలకు ఇబ్బందిగా మారింది.ఈ సందర్భంగా గ్రామస్తుడు రాంపాక మల్లయ్య మాట్లాడుతూ వర్షం పడితే రోడ్డు మధ్యలో గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిల్వ ఉండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు మీద నిల్వ ఉన్న నీరు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలి అలాగే రోడ్డు మార్మతులు చేయాలని తెలిపారు.

ఎంజే మార్కెట్ చౌరస్తా వద్ద ఘనంగా అన్నదానం, అల్పాహార పంపిణీ

మహేశ్వరి బంధు సంస్థ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు నిరంతర సేవలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 25



హైదరాబాద్,నగరంలో జరిగిన 47వ సామూహిక గణేష్ నిమజ్జన ఉత్సవాలను పురస్కరించుకుని ఎంజే మార్కెట్ చౌరస్తా సమీపంలో 'మహేశ్వరి బంధు బేగంబజార్' సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శోభాయాత్రకు తరలివచ్చిన వేలాది మంది భక్తులకు శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు నిర్విరామంగా అన్నదానం, అల్పాహారం, తాగునీటిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరి బంధు సంస్థ ప్రతినిధులు లక్ష్మీనారాయణ రాఠీ, నారాయణదాసు, రాజేష్ కరువా, జుగల్ బల్దేవా, బ్రిజ్‌గోపాల్ బంగ్, కమల్ బజాజ్, సురేందర్ బియాని, వసంత్ కాసెట్, కైలాస్ మంత్రి, మనోజ్ బంగ్, కమల్ అటల్, గోవింద్, దినేష్ దూత్, మహేందర్ బజాజ్, రాజగోపాల్ కరువా, మున్నాలాల్ జవహర్, ఓం నారాయణ కరువా తదితరులు పాల్గొని భక్తులకు స్వయంగా సేవలందిస్తూ తమ సేవా నిరతిని చాటుకున్నారు.

శిల్పారామంలో మొదలైన గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్ మేళ

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 25:



శిల్పారామం మాదాపూర్ లో "గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ " పది రోజుల మేళ ను ప్రారంభించారు. కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ భారత ప్రభుత్వం అమ్రితా రాజ్ , స్పెషల్ ఆఫీసర్ శిల్పారామం జి. కిషన్ రావు ఐఏఎస్ , ఇండెక్స్-సి మేనేజర్ స్నేహాల్ మఖ్వాన మరియు గుజరాత్ నుండి విచ్చేసిన హస్తకళాకారులు పాల్గొన్నారు. అద్దాల డ్రెస్ మెటీరియల్స్, బ్లౌజ్ లు, పటోళ్ల చీరలు, పప్పెట్ బొమ్మలు, తోలు ఉత్పత్తులు, నైల్ పెయింటింగ్, అజ్రాక్ చీరలు, బందీని చీరలు, అద్దాల గొడుగులు, ఆర్టిఫిషల్ జ్యువలరీ, మొదలైనవి ఎన్నో సందర్శకులకు అందుబాటులో ఉంటాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సంధ్య కార్తీక్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో శివాష్టకం, కృష్ణం కలయసఖి, కామాక్షి, గజవదాన, జగదోద్ధారణ, మరకత , జయ జయ దుర్గే అంశాలను కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

గణనాథుడి సన్నిధిలో కూన శ్రీశైలం గౌడ్

రాయదుర్గ్, మెట్కన్‌గూడలో గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు.భక్తులతో కలిసి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 25

గణేష్ మండపాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలురాయదుర్గ్, మెట్కన్‌గూడలో గణనాథుడిని దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్.. రాయదుర్గ్‌లో గణేష్ మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయికుమార్ కలిసి.గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండప కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, మెట్టు సాయికుమార్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. గాజులరామారం సర్కిల్ పరిధిలోని మెట్కన్‌గూడలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి ఆహ్వానం మేరకు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ నిమజ్జన వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో శ్రీ నేమూరి రాములు గౌడ్, నరేష్ గౌడ్, రాకేష్ గౌడ్, అంజి ముదిరాజ్ తదితర స్థానిక నాయకులతో పాటు స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

తులిప్స్ హాస్పిటల్ ప్రారంభం

కేపీ వివేకానంద్ చేతుల మీదుగా వైద్య సేవలకు శ్రీకారం



కుత్బుల్లాపూర్ ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 25

రంగారెడ్డినగర్: 127-రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని రంగారెడ్డి నగర్ ప్రధాన రహదారిపై డాక్టర్ అర్పితా సంజయ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తులిప్స్ హాస్పిటల్‌ను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధునాతన వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. తులిప్స్ హాస్పిటల్ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తూ దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు కాప సుబ్బారెడ్డి, యాదిరెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, బాలు నేత, ఎస్.కె. షకీల్, టింకు గౌడ్, గంజి ఉదయ్, సోను, మేరీ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా బాలుర జూనియర్ కబడ్డీ జట్టుకు క్రీడా దుస్తులు అందించిన

వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ లిడాక్టర్,, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఎ సెప్టెంబర్ 25(మీడియా టుడే న్యూస్)

వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా సైనిక్ స్కూల్ అశోక్ నగర్ లో కొనసాగుతున్న జూనియర్ బాలుర కబడ్డీ శిక్షణ శిబిరంలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ అధ్యక్షతన నిర్వహించిన క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ వరంగల్ డాక్టర్,, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ విచ్చేసి వరంగల్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తూ తెలంగాణ రాష్ట్ర స్థాయి బాలుర కబడ్డీ పోటీల్లో పాల్గొనే వరంగల్ జిల్లా బాలుర కబడ్డీ జట్టుకు క్రీడా దుస్తులు అందించారు... ఈ సందర్భంగా ముఖ్య అతిథి వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో వరంగల్ జిల్లా జట్టు విజయం సాధించాలని క్రీడాకారులు క్రమశిక్షణతో తమ నైపుణ్యాలను కనబరిచి తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనాలని, క్రీడాకారుల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని, కబడ్డీ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.. వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ కబడ్డీ శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని వరంగల్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు వచ్చే విధంగా కృషి చేయాలని వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నుండి క్రీడాకారులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.. ఈ యొక్క కార్యక్రమ ప్రత్యేక అతిథులు సైనిక్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ అనూష, సైనిక్ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సాయిల్ గార్లు మాట్లాడుతూ వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సైనిక్ స్కూల్లో కబడ్డీ క్యాంపు నిర్వహించడం ఆనందదాయకమని, క్రీడాకారులు ప్రతిరోజు క్రమశిక్షణతో శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారని రాష్ట్రస్థాయి పోటీలో వరంగల్ జిల్లా జట్టు విజయం సాధించాలని కోరారు.. యొక్క కార్యక్రమంలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి ముఖర్జీ ,సహాయ కార్యదర్శి కక్కెర్ల మల్లికార్జున్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవీందర్, నర్సంపేట స్టేడియం ఇన్చార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, సైనిక్ స్కూల్ లెఫ్టెనెంట్ కల్నల్ కిరణ్, సైనిక్ స్కూల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం మహేష్,తిరుపతి మరియు కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

మహాదేవపురం గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



పవన్, అనిల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, దిలీప్, చందు తదితరులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మీడియా టుడే కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25

ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించిన ఎమ్మెల్సీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం 277వ డివిజన్‌లో మహాదేవపురం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ, వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తాయని అన్నారు.అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మహాదేవపురం అసోసియేషన్ కాలనీ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జగదీశ్వర్ రెడ్డి, 125 డివిజన్ ప్రెసిడెంట్ విజయరాం రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, కమలాకర్, తెలంగాణ సాయి, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ పర్వ శ్రీనివాస్, కాలనీ జనరల్ సెక్రటరీ దుగ్గిల ప్రసాద్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు సాయిబాబా, అజయ్ ప్రసాద్ గుప్తా, నగేష్, గాలి పోచమ్మ నరసింహ, శివ నాయక్, గౌస్, భాస్కర్, గోవింద్, ప్రముఖులు సంజయ్ బద్రినారాయణ, ఆర్. సంతోష్ కుమార్, అసోసియేషన్ ప్రతినిధులతో పాటు స్థానిక కాలనీవాసులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కిరాయి చెల్లించడం లేదని ఈఎస్ఐ ఆసుపత్రికి తాళం వేసిన యజమాని



మిర్యాలగూడ, సెప్టెంబర్ 25 (మీడియా టుడే):

మిర్యాలగూడ పట్టణంలోని పాత లలిత టాకీస్ వద్ద భాగ్యలక్ష్మి కాంప్లెక్స్ లో నడుస్తున్న ఈఎస్ఐ ఆసుపత్రి 18 నెలల కిరాయ ఇవ్వకపోవడంతో యజమాని కర్నాటి కృష్ణ శుక్రవారం ఆసుపత్రి భవనానికి తాళాలు వేశారు. ఈ సందర్భంగా విలేకరులతో కృష్ణ మాట్లాడుతూ ఈఎస్ఐ ఆసుపత్రి భవనానికి 18 నెలల కిరాయి, కరెంటు బిల్లులతో కలిపి 15 లక్షల రూపాయల వరకు రావాల్సి ఉందని, పలుసార్లు ఈఎస్ఐ ఉన్నత శాఖ అధికారులకు కిరాయి విషయంలో అడగడం జరిగిందన్నారు. ఆసుపత్రి భవన కిరాయి ఎన్నిసార్లు అడిగిన అధికారులు స్పందించకపోవడంతో నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో భవనానికి తాళాలు వేశామన్నారు. రోగులు ఇబ్బందులు పడుతున్నందున మానవతా దృక్పథంతో ఈనెల 29 వరకు ఆసుపత్రి భవనానికి చెల్లించవలసిన కిరాయి బకాయిలు కోసం గడువు ఇస్తున్నాననీ, ఈ లోగా చెల్లించని పక్షంలో ఈ నెల 30 నుండి శాశ్వతంగా భవనానికి తాళాలు వేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై ఈఎస్ఐ ఆసుపత్రి డాక్టర్ నాగేందర్ మాట్లాడుతూ ఆసుపత్రి కిరాయి చెల్లించవలసి ఉందని అధికారులకు సమాచారం అందించామని, మంజూరు కాగానే ఆస్పత్రి బిల్డింగ్ కిరాయి చెల్లిస్తామని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వము ప్రైవేట్ భవనాలలో నడుస్తున్న ప్రభుత్వకార్యాలయాలకు కిరాయి చెల్లించమని, వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాలలోకి వెళ్లాలని ఆదేశాలు ఇచ్చారని, ఈఎస్ఐ ఆసుపత్రి కు కావలసిన సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ భవనం లభించకపోవడంతో ఈ విషయాన్ని ఈఎస్ఐ ఉన్నత అధికారులకు తెలియజేసి, ప్రైవేట్ భవనంలోనే ఆసుపత్రి కార్యకలాపాలు నడపవలసి వస్తుందన్నారు. సుమారు 45 వేల మంది కార్మికులు ఈఎస్ఐ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారని, ప్రతిరోజు 100 నుంచి 200 మంది రోగులు వైద్య సేవ కోసం వస్తుంటారని డాక్టర్ నాగేందర్ తెలిపారు. 18 నెలల నుండి బకాయిలు ఉన్న మాట వాస్తవమేనని, ఈ విషయాన్ని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరింప చేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

రూ. 1.25 లక్షలు పలికిన కుబ్బిగూడ గణనాథుడి లడ్డూ

పోటీపడి దక్కించుకున్న అన్నపూర్ణ హోటల్ యజమాని కుమారస్వామి -లడ్డూ ప్రసాదాన్ని అందజేసిన మాజీ మంత్రి సి. కృష్ణాయాదవ్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 25

కాచిగూడ డివిజన్ పరిధిలోని కుబ్బిగూడలో వినాయక చవితి నవరాత్రోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన గణేశ్ లడ్డూ వేలం పాట ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. నవ్య కళా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడి మండపం వద్ద శుక్రవారం సాయంత్రం నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లడ్డూ వేలం పాటను ప్రారంభించారు.భక్తుల పోటాపోటీ నడుమ సాగిన ఈ వేలంలో అన్నపూర్ణ హోటల్ (తెలంగాణ రుచులు) అధినేత కుమారస్వామి అత్యధికంగా రూ. 1,25,000 (ఒక లక్షా పాతిక వేల రూపాయలు) పలికి స్వామివారి లడ్డూ ప్రసాదాన్నిదక్కించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి సి. కృష్ణాయాదవ్ వేలంలో గెలుపొందిన కుమారస్వామికి శాలువా కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించిన యువత, అసోసియేషన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ వేలం పాట కార్యక్రమంలో అడ్వకేట్ గోవింద్, ప్రముఖులు సంజయ్ బద్రినారాయణ, ఆర్. సంతోష్ కుమార్, అసోసియేషన్ ప్రతినిధులతో పాటు స్థానిక కాలనీవాసులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు రేషన్ కార్డు భరోసా -- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25(మీడియా టుడే):

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంలో రేషన్ కార్డులు ఎంతో కీలకమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే ముఖ్యమైన గుర్తింపు పత్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. రేషన్ కార్డు చేతిలో ఉంటే పేద కుటుంబాలకు ప్రభుత్వం తమ వెంట ఉందనే నమ్మకం, భరోసా కలుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం 1.06 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా 3.42 కోట్ల మందికి ఆహార భద్రత యూనిట్లను అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రజలకు మరింత విస్తృతంగా ఆహార భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రాష్ట్రంలో 15 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాటు, 62 లక్షల మందికి ఆహార భద్రత కార్డుల ద్వారా ప్రయోజనం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని బీర్ల ఐలయ్య తెలిపారు. మహిళలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు.మహిళల ప్రయాణ సౌకర్యం కోసం మహాలక్ష్మి పథకం, గృహ విద్యుత్ భారం తగ్గించేందుకు గృహజ్యోతి, అలాగే ఇతర సంక్షేమ కార్యక్రమాల ద్వారా మహిళా కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.పేద ప్రజల జీవితాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మార్పు తీసుకురావాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని, సంక్షేమ పథకాల ప్రయోజనాలు చివరి లబ్ధిదారుడి వరకు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కులకచర్లలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణి



కులకచర్ల,(మీడియా టుడే): సెప్టెంబర్ 25:

కులకచర్లలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణి చేశారు.శుక్రవారంనాడు కులకచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బొలసాని భీమ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, బ్లాక్-బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, పాంబండ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్, చౌడాపూర్ మండల అధ్యక్షులు శేఖర్, వైస్ చైర్మన్లు ఎల్పటి అశోక్, రామ్మోహన్ శర్మ, ఎస్టీ సెల్ అధ్యక్షులు శివరాం, సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు రవీందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, పెంటమీది వెంకటయ్య, నర్సింహులు, సర్పంచులు సీతారాం,మల్లేష్, పృథ్వి, రాములు నాయక్, సత్యనారాయణ, తులసీరామ్, లాలునాయక్, మణెమ్మ, కేశవులు, యూత్ అధ్యక్షులు జంగయ్య, తమ్మలి రామచ ంద్రయ్య, నాగని ఎల్లయ్య బోయిని కృష్ణయ్య, వడ్డే రాములు, వడ్డే వెంకటయ్య, మోత్కూర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా కల్యాణ లక్ష్మి ఆర్థిక సాయం



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 25 (మీడియా టుడే ప్రతినిధి):

పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ పథకం అండగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.కూకట్‌పల్లి నియోజకవర్గం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ కాలనీకి చెందిన జమ్ముల లక్ష్మీ--సాంబశివరావు కుటుంబానికి కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన రూ.1,00,116 ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును గ్రూజ చైర్మన్, ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాజేందర్ పటేల్, ఎం.డి. యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లా ఎస్పీని కలసిన సోషల్ జస్టిస్ పోరం జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్

భూపాలపల్లి/ మీడియా టుడే సెప్టెంబర్ 25



భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ ని మర్యాద పూర్వకముగా కలవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ ఉద్యోగా నోటిఫికేషన్ దృష్టిలో ఉంచుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా నిరుద్యోగ యువతకు ఎస్పీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు 75 రోజుల పాటు నిర్వహించడం పట్ల హర్షించి వారిని కలిసి అభినందనలు తెలపడం జరిగిందని ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఏషబోయిన సాంబయ్య యాదవ్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ పెరబోయిన రాజన్న లు పాల్గొన్నారు

ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సెప్టెంబర్ 25



పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా శుక్రవారం కీసర డివిజన్ లోని చీర్యాల ఎక్స్ రోడ్డులో కీసర డివిజన్ -1 భాజపా అధ్యక్షుడు కోల బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లాల తిరుమలరెడ్డి, జిల్లా నాయకుడు ఏలూరు సత్యనారాయణ ముదిరాజ్ హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వేచ్ఛ, సమానత్వమే ఆయన లక్ష్యమన్నారు. పండిట్ దీన్‌దయాళ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమా రెడ్డి, కోల మల్లేష్ యాదవ్, బర్లపాటి ఆంజనేయులు, కంచె మీరు సుదర్శన్, శివ ముదిరాజ్, మహేందర్, కంచుగంటి బాలకృష్ణ, వీరస్వామి, భాస్కర్ ముదిరాజ్ , రామిడి ప్రభాకర్ రెడ్డి, భత్తుల ఆంజనేయులు, బత్తుల కుమార్, కోల శ్రీనివాస్ యాదవ్,నాగేష్, చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైటప్: 25 దమ్మాయిగూడ 01, పండిత్ దీన్ దయాళ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

నాగర్ కర్నూల్ లో అర్ధరాత్రి ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించిన వ్యవసాయ అధికారులు.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 25):



నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న నాగార్జున ఫర్టిలైజర్స్ హోల్సేల్ అండ్ రిటైల్ దుకాణాల్లో గురువారం రాత్రి 11 గంటల సమయంలో పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారా ఎరువులు విక్రయిస్తున్నారా అధిక ధరలకు విక్రయిస్తున్నారా? సంబంధించిన రసీదులు ఉన్నాయా? అనే అంశాలను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు, యూరియా, డిఏపి తదితర ఎరువుల నిల్వతో పాటు స్టాక్ వివరాలు విక్రయాల రికార్డులు రసీదులను అధికారులు పరిశీలించారు. గురువారం రాత్రి 11:00 దాటిన తర్వాత టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. తనిఖీల్లో ఏ మేరకు అక్రమాలకు గుర్తించారనేది అధికారులు వెల్లడించాల్సి ఉంది. తనిఖీల వివరాలతో పాటు నివేదికను శుక్రవారం జిల్లా కలెక్టర్కు అందజేయనున్నట్లు తెలిపారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉందని తనిఖీల్లో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, డివిజన్ వ్యవసాయ అధికారి పూర్ణచంద్రారెడ్డి, స్థానిక వ్యవసాయ అధికారి రాజు, నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు, సిఐ తదితర అధికారులు పాల్గొన్నారు.

పారఖ్ పరీక్షకు పకడ్బందీగా సిద్ధం కావాలి

ప్రతి సబ్జెక్టు, సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



మంథని, సెప్టెంబర్ 25 (మీడియా టుడే): పారఖ్ పరీక్షను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులను ఇప్పటి నుంచే పకడ్బందీగా సిద్ధం చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ ఎండీ షేక్ అంజద్ ఉపాధ్యాయులకు సూచించారు. మంథని మండలంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాలల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై పాఠశాలల్లో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యసన స్థాయి, రెమిడియేషన్ కార్యక్రమం, 2027లో నిర్వహించనున్న పారఖ్ పరీక్షకు సంబంధించిన అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను మరింతగా పెంపొందించేందుకు బోధనలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి సబ్జెక్టులోని ప్రతి సామర్థ్యాన్ని గుర్తించి, విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన కొనసాగించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ రెమిడియేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ఎంతవరకు అర్థం చేసుకున్నారో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన చోట అదనపు బోధన అందించాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహించే విద్యా సర్వేలో పెద్దపల్లి జిల్లా టాప్--50లో నిలిచేలా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు బోధించే విషయంలో ఉపాధ్యాయులకు పూర్తి స్వేచ్ఛ ఉందని, తమ జ్ఞానం, అనుభవాన్ని ఉపయోగించి బోధనా పద్ధతులను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ఉదాహరణలు, కార్యకలాపాల ద్వారా బోధించాలని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అందించే సేవ ఎంతో కీలకమని ఎండీ షేక్ అంజద్ పేర్కొన్నారు. బోధనలో ఉపాధ్యాయులు ఎలాంటి ఒత్తిడికి గురికావాల్సిన అవసరం లేదని, విద్యార్థుల అభ్యసనలో నాణ్యత పెంచడంపైనే ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉపాధ్యాయులకు అవసరమైన సహాయ సహకారాలు, ప్రోత్సాహం అందిస్తూ జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొని పారఖ్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయడం, రెమిడియేషన్ కార్యక్రమం అమలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుపై చర్చించారు.

అట్టహాసంగా ఆర్ఆర్ నగర్ గణేష్ శోభాయ యాత్ర



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 25 :

పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్లోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో గల వినాయకుని శోభాయ యాత్ర గురువారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని ఉత్సవాలు చివరి రోజు ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. డప్పు వాయిద్యాలు, మంగళహారతులు, బాణా సంచాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలు పూలతో గణనాధునికి ప్రత్యేక పూజలు జరిపి వీడ్కోలు పలికారు. మహిళలు చిన్నారుల నృత్యాలు ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 11 రోజులపాటు కాలనీవాసులు వివిధ రకాల పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వినాయక మండపం వద్ద జరిపిన కార్యక్రమాలు శోభాయ యాత్రతో ముగిసాయి. మహిళల లడ్డు కాలనీకి చెందిన కీర్తి రామకృష్ణారెడ్డి 2,60,000 లకు దక్కించుకోగా, జనరల్ లడ్డు ఆంజనేయ రెడ్డి 3,15,000 లకు కైవసం చేసుకున్నారు. అనంతరం లడ్డును వేలంలో తీసుకున్న వారికి మరియు దాతలకు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ రావు సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

వినాయక లడ్డూ వేలంలో రూ.లక్ష.. వరుసగా 8వసారి సోను భాయ్‌దే!

గజేంద్ర యూత్ అసోసియేషన్ లడ్డూ వేలం.. రూ.1 లక్షకు దక్కించుకున్న రాకేష్ గైక్వాడ్

గణనాథునిపై భక్తి.. లడ్డూ వేలంలో సోను భాయ్ మరోసారి విజయం

ఎనిమిదేళ్లుగా వినాయక లడ్డూపై సోను భాయ్ ప్రత్యేక అభిమానం



అఖిల్ గౌడ్, వినయ్ గౌడ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సెప్టెంబర్ 25 (మీడియా టుడే):

గజేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన లడ్డూ వేలంపాట భక్తిశ్రద్ధల మధ్య ఉత్సాహంగా సాగింది. ఈ వేలంపాటలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, హరిబోలి డివిజన్ నాయకులు సోను భాయ్ రాకేష్ గైక్వాడ్ రూ. 1 లక్షకు వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు.ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా సోను భాయ్ లడ్డూ వేలంలో పాల్గొని దక్కించుకున్నారు. గత 8 సంవత్సరాలుగా వరుసగా వినాయకుడి లడ్డూను వేలంపాటలో దక్కించుకుంటూ వస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సోను భాయ్ రాకేష్ గైక్వాడ్ మాట్లాడుతూ.. గణపతి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా లడ్డూను వేలంపాటలో దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మంధన్ గైక్వాడ్, అనిల్ గౌడ్, సురేష్, పవన్, క్రాంతి, సాయి, చింటూ, అభిషేక్,

మహిళల ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

ఎంఎస్ఎంఈ అధికారిని వరలక్ష్మి

కేంద్ర పథకాలపై అవగాహన -సబ్సిడీతో రుణాలు.. ఉచిత శిక్షణ

మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సెప్టెంబర్ 25

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా మహిళలు సొంతంగా వ్యాపారాలు, పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ వంటి పథకాలను అందిస్తోందని ఎంఎస్ఎంఈ అధికారి వరలక్ష్మి అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించేందుకు చీర్యాల గ్రామంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఎస్ఎంఈ అధికారి వరలక్ష్మి పాల్గొని ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం (పీఎంఈజీపీ), ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎంఈ) గురించి వివరించారు. ఈ పథకాల ద్వారా సబ్సిడీతో రుణాలు పొందే విధానం, శిక్షణ కార్యక్రమాలు, శిక్షణ అనంతరం ద్రువపత్రాల అందజేత తదితర అంశాలను వివరించారు. ఆసక్తి ఉన్న మహిళలకు దరఖాస్తు ఫారాలను అందజేశారు. ముద్ర రుణాల లబ్ధిదారులు, డ్వాక్రా సంఘాల మహిళలు, డివిజన్‌లోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు సదస్సులో పాల్గొన్నారు. దరఖాస్తు ఫారాలను పూరించి సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు జిల్లాల తిరుమలరెడ్డి, బోడ శ్రీనివాసరావు, కోల బాలరాజు యాదవ్, ఏలూరు సత్యనారాయణ, కోల మల్లేష్ యాదవ్, సింగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, రామిడి ప్రభాకర్‌రెడ్డి, బత్తుల కుమార్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైటప్: 25 దమ్మాయిగూడ 02, మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఎంఎస్ఎంఈ అధికారిని వరలక్ష్మి

ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్

-రూ.2.75 కోట్ల రూపాయల పనులపై సోషల్ ఆడిట్

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు చెక్ -రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంపై అధికారుల ఆగ్రహం



చిన్నంబావి, మీడియా టుడే సెప్టెంబర్ 25

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 5వ సామాజిక తనిఖీ చిన్నంబావి మండలంలో చేపట్టిన రూ. 2.75 కోట్ల విలువైన పనులపై సామాజిక తనిఖీనిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయఆవరణలో శుక్రవారం నిర్వహించిన సోషల్ ఆడిట్ ప్రజావేదికకు డీఆర్డీవో రాజేశ్వర్‌రెడ్డి, ఏపీడీ సయ్యద్ సుల్తాన్ హాజరై గ్రామాల వారీగా నిర్వహించిన సామాజిక తనిఖీ నివేదికలను సమీక్షించారు.వారం రోజులుగా క్షేత్రస్థాయి పరిశీలన గత వారం రోజులుగా రిసోర్స్ పర్సన్లు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి ఉపాధి హామీ పనులు, కూలీల హాజరు, వేతనాల చెల్లింపులు, మస్టర్లు, రిజిస్టర్లు తదితర రికార్డులను పరిశీలించారు. పనులు నిబంధనల ప్రకారం జరిగాయా? కూలీలకు వేతనాలు సక్రమంగా అందాయా? అనే అంశాలపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు.

రూ.2.42 కోట్లు కూలీల వేతనాలు

గత ఆర్థిక సంవత్సరంలో మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు రూ. 2.75 కోట్లతో ఫీడర్ ఛానళ్లు, సీసీ రోడ్లు, ల్యాండ్ లెవెలింగ్ క్యాటిల్ షెడ్ తదితర పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇందులో కూలీలకు రూ. 2.42 కోట్ల మేర వేతనాలు చెల్లించగా, రూ. 33.18 లక్షల వరకు సామగ్రి వ్యయం జరిగినట్లు వివరించారు.

నిర్లక్ష్యంపై చర్యలు

ఉపాధి హామీ పనుల్లో అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా పనులు నిర్వహించాలని అధికారులు సూచించారు. నిధుల వినియోగంపై ప్రజలకు స్పష్టత కల్పించడంతో పాటు అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవడమే సోషల్ ఆడిట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.పలు గ్రామాల్లో రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, విధుల పట్ల అలసత్వం ఉన్నట్లు సోషల్ ఆడిట్ బృందాలు గుర్తించి నివేదికలు సమర్పించాయి. వీటిపై జిల్లా అధికారులు సమీక్ష నిర్వహించి, నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు పెనాల్టీలు వసూలు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుర్ణ ఆదర్స్‌గౌడ్, విజిలెన్స్ అధికారి సిరాజ్, హరిత, ఎస్టీఎం అంజగౌడ్, ఎంపీవో రామస్వామి, ఏపీవో ధనుంజయరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, డీఆర్పీలు, పీఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

కేడం లింగమూర్తి - బాల వికాస వాటర్ ప్లాంట్ రాష్ట్ర అధ్యక్షుడు



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్, సెప్టెంబరు 25:

బాలవికాస వాటర్ ప్లాంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి హుస్నాబాద్ నియోజకవర్గంలోని బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్లను శుక్రవారం పరిశీలించారు. హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్, గొల్లకుంట, పోతారం, ఉమ్మాపూర్, రాములపల్లి తదితర గ్రామాల్లో ప్లాంట్ల పనితీరు, నిర్వహణ, రికార్డులు, తాగునీటి సరఫరా విధానాన్ని పరిశీలించారు. యంత్ర పరికరాల లోపాలతో పనిచేయని ప్లాంట్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సంస్థ ప్రతినిధులను ఆదేశించారు.పలు రాష్ట్రాల్లో సుమారు 1,600 వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తున్నట్లు లింగమూర్తి తెలిపారు. అవసరమైన గ్రామాల్లో కొత్త ప్లాంట్ల ఏర్పాటుకు పరిశీలిస్తున్నామన్నారు. హుస్నాబాద్‌లో ఇప్పటికే ఒక ప్లాంట్ నిర్వహిస్తుండగా, త్వరలో మరో రెండు ప్లాంట్లను ప్రారంభించనున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో బాలవికాస చీఫ్ మేనేజర్ ఫ్రాన్సిస్ రెడ్డి, మేనేజర్ మధుసూదన్‌రెడ్డి, జోనల్ డైరెక్టర్ రామలింగారెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ నరేష్, ఫీల్డ్ కోఆర్డినేటర్, సంస్థ ప్రతినిధులు, సభ్యులు ఐలేని మల్లికార్జునరెడ్డి, గ్రామాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

గణపతి లడ్డు కైవసం చేసుకున్న మేడి స్వామి మౌర్య

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25(మీడియా టుడే):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిలపెట్టిన గణనాధుని దగ్గర వేలం పాటలో లడ్డు కైవసం చేసుకున్న గ్రామ యువకుడు మేడి స్వామి మౌర్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాధుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని వర్షాలు పడుతూ పంటలు మంచిగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని గణనాధుని ప్రసాదం స్వీకరించారు.

ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాలు

నడిగూడెం సెప్టెంబర్ 25. మీడియా టుడే:



సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం లోని తెల్లబల్లి కాంప్లెక్స్ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెల్లబల్లి లో జరిగింది. సమావేశానికి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జి పద్మావతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలను సందర్శించగా ఎఫ్ ఎల్ ఎన్ సమర్థవంతంగా టిఎల్ఎంతో బోధిస్తున్నారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వనం సత్యనారాయణ గారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న కనీస సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పరాక్ అనే నేషనల్ లెవెల్ సర్వే కు విద్యార్థులను సిద్ధం చేయాలని వచ్చే విద్యా సంవత్సరం పిల్లల సమగ్ర అభివృద్ధిపై మూల్యాంకనలు మరియు సమీక్ష చేయాలని, కావున ఉపాధ్యాయులు విద్యార్థులను సంసిద్ధం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఆర్పిలుగా సిహెచ్ వెంకటేశ్వర్లు ఎం ఓంకారయ్య సురేష్ వ్యవహరించగా ఉపాధ్యాయులు వీరస్వామి బుర్రి శ్రీనివాసు గోపి భాస్కర్ పుల్లయ్య ఉపేందర్ శ్రీధర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరేష్ ప్రవీణ సూరమ్మ అమూల్యా జ్యోతి నాగమణి ఏడుకొండలు నాగార్జున శ్రీను మరియు సి ఆర్ పి నందిగామ రామారావు తదితరులు పాల్గొన్నారు

డెంగ్యూ నివారణకు పరిసరాల పరిశుభ్రతే కీలకం

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్, సెప్టెంబర్ 25:



పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, ఇతర వస్తువుల్లో నిలిచిన నీటిని తొలగించాలని కోరారు. తాగునీటి డ్రమ్ములు, ట్యాంకులకు మూతలు గట్టిగా బిగించుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, డాక్టర్ శ్రీనివాస్, సీహెచ్ఓ మోహన్, ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక స్వామి పల్లకి సేవ, రథయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్..



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 25 :
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరి రోజైన శుక్రవారం సాయంత్రం దేవాలయంలో నిర్వహించిన స్వామివారి పల్లకి సేవ, రథయాత్ర కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. స్వామి వారి కృపతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని తెలిపారు. ఇప్పటికే రాజగోపురాలు పూర్తి చేయడం జరిగిందని.. సాలహారం పనులు త్వరలో పూర్తికానున్నయని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 11 రోజులపాటు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు.

పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలు ఆదర్శనీయం

బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,
నర్సంపేట, సెప్టెంబర్ 25
పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నర్సంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ పాల్గొని దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలను, దేశం పట్ల ఆయన అంకితభావాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా గూడూరు సందీప్ మాట్లాడుతూ.. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన 'అంత్యోదయ', సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలనే ఆలోచన నేటికీ ఎంతో ప్రాసంగికమన్నారు. దేశం, సమాజం కోసం ఆయన చేసిన సేవలు, చూపిన మార్గం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు నిరంతరం ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, బిజెపి నాయకులు



ముత్యాల శ్రీనివాస్, నర్సయ్య,అజీమ్, అనిల్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు

అంగుర తోట విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ శోభాయ యాత్ర

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 25 :
సైదాపూర్ మండల కేంద్రంలోనిఅంగుర తోట విగ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుని శోభాయ యాత్ర శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని ఉత్సవాలు చివరి రోజు ఊరేగింపు కన్నుల పండుగగా జరిగింది. డప్పు వాయిద్యాలు, మంగళహారతులు, బాణా సంచాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలు పూలతో గణనాధునికి ప్రత్యేక పూజలు జరిపి వీడ్కోలు పలికారు. మహిళలు చిన్నారుల నృత్యాలు ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 11 రోజులపాటు కాలనీవాసులు వివిధ రకాల పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వినాయక మండపం వద్ద జరిపిన కార్యక్రమాలు శోభాయ యాత్రతో ముగిసాయి. ఈ కార్యక్రమంలో భైరవేణి కుమార్ స్వామి-పద్మ, బోళ్ల రమేష్-లావణ్య, కట్టోజు శ్రీనివాస్ - శ్రీలత, కార్తీక్- కృష్ణవేణి, అనుకోని తిరుపతి- పద్మ, అఖిల్- అపర్ణ, దశరథం- వినోద,



హరీష్- కావ్య, సుదర్శన్- శ్రీలత, అరవిందు- దీపిక, రాజు, ప్రశాంత్, అజయ్, రాకేష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు జర్నలిస్టు సంక్షేమ సంఘానికి ప్రభుత్వ విప్ యెన్నం రూ.2 లక్షల విరాళం



సెప్టెంబర్25(మీడియా టుడే):-
మహబూబ్‌నగర్ జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పాలమూరు జర్నలిస్టు సంక్షేమ సంఘానికి తన వంతు సహకారంగా ప్రతి నెలా రూ.1 లక్ష ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించిన ఆయన, రెండు నెలలకు సంబంధించిన రూ.2 లక్షల చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రభుత్వం--ప్రజల మధ్య వారధిగా పాత్రికేయులు పనిచేస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం ఎంతో ముఖ్యమని, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆర్థిక సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారికి పాలమూరు జర్నలిస్టు సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు అశోక్ కుమార్, మధుసూదన్ రెడ్డి, తిరుపతయ్య, అయిలమోని శేఖర్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

జగిత్యాల-మీడియా టుడే-సెప్టెంబర్ 25:



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో 10 లక్షల ఎస్డిఎఫ్ నిధులతో నూతనంగా నిర్మించిన నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘంలో అదనపు కార్యాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య, కౌన్సిలర్ వేముల శ్రీనివాస్, సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్, టిపిసిసి సెక్రటరీ బండ శంకర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం, కోఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్, కౌన్సిలర్ మ్యానపురి మహేష్, రాచర్ల విజయ్, ముస్కు నారాయణ రెడ్డి, వీరబత్తిని శ్రీనివాస్, మానాల కిషన్, ఎనగందుల శ్రవణ్, రాకేష్, తొలిప్రేమ శ్రీనివాస్, శరత్ రావు, పవన్, వేణు, పాలొజి సత్యం, మహేష్, గంగిపెల్లి గంగవ్వ, రాజేశం, శంకర్, గంగరాజం, రాచమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరిపల్లి ఉపాధ్యాయునికి అరుదైన గౌరవం

రాయికల్-మీడియా టుడే-
సెప్టెంబర్ 25:



రాయికల్ మండలం కుమ్మరిపల్లి ఉపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ కు అరుదైన గౌరవం లభించింది. ఈ నెల 21-25 వరకు సింగపూర్ దేశంలో అమలు చేస్తున్న విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి వెళ్లిన విద్యాధికారులు...ఉపాధ్యాయ బృందం తమ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి తమ పరిశీలనలను ప్రభుత్వానికి నివేదిక ద్వారా సమర్పించారు. ఈ సందర్భంగా వారు సింగపూర్ దేశంలోని వివిధ పాఠశాలలు, వృత్తి విద్యా కళాశాలలు సందర్శించి అక్కడి బోధనా అభ్యసన, మూల్యాంకన విధానాలను పరిశీలించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి హాజరైన 40 మంది బృందంలో అభయ్ రాజ్ తమ పరిశీలనలను సమర్పించారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ సింగపూర్ జాతీయ విద్యా శిక్షణా సంస్థ డైరెక్టర్...తెలంగాణ ఇంటర్ విద్యా సంచాలకులు అభిలాష అభినవ్, విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ మదన్ మోహన్ ల చేతుల మీదుగా ప్రశంసాపత్రంను అందుకున్నారు.

పోషణ మాసం వేడుకలు

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 25:
రాయికల్ పట్టణంలోని 3వ వార్డులో కౌన్సిలర్ భుక్యా రాకేష్ నాయక్ అధ్యక్షతన పోషణ మాసం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషకాలు ఎక్కువ ఉన్న ఆహారం... ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అనంతరం పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, రాజేశ్వరి, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే హెచ్ఐవి నివారణ సాధ్యం



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 25:
అవగాహనతోనే హెచ్ఐవి వ్యాధి నివారణ సాధ్యమవుతుందని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎం శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో హెచ్ఐవి వ్యాధిపై శుక్రవారం కళాజాత బృందాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపవైద్యాధికారి మాట్లాడుతూ హెచ్ఐవి ప్రధానంగా అసురక్షిత లైంగిక సంబంధాలు, కలుషిత రక్తం, కలుషిత సూదులు సిరంజీలు, హెచ్ఐవి ఉన్న తల్లి నుంచి శిశువుకు సంక్రమించే అవకాశం ఉంటుందన్నారు. అయితే సాధారణంగా కలిసి ఉండటం, చేతులు కలపడం, ఒకే ఆహారం తినడం, ఆలింగనం చేసుకోవడం, దోమల ద్వారా హెచ్ఐవి వ్యాప్తి చెందదని స్పష్టం చేశారు. ఈ వ్యాధిపై అనుమానం ఉన్నవారు సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు, కౌన్సెలింగ్ పొందవచ్చని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారు వైద్యుల సూచన మేరకు యాంటిరెట్రోవైరల్ థెరపీను క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు. హెచ్ఐవి ఉన్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి సహకారం, గౌరవం అందించాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కస్తూరి సతీష్, సర్పంచి ఏంబారీ గౌతమి, ఉపసర్పంచ్ వినయ్, గడ్డం రమేష్ కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 25:
విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జగిత్యాల ట్రైనీ సబ్ కలెక్టర్ కన్నం హరిణి సూచించారు. రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గిరిజన గురుకుల వసతి గృహాన్ని జగిత్యాల ట్రైనీ సబ్ కలెక్టర్ కన్నం హరిణి సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నెలకొన్న సమస్యలను విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలని, అలాగే వసతి గృహంలో, చుట్టూ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని సంబంధిత అధికారులకు, ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు సృజనాత్మకమైన విద్యతో పాటు, శాస్త్ర సాంకేతిక నైపుణ్యాత పెంపొందించే వివిధ రకాల కార్యక్రమాలను వివరిస్తూ, విద్యా బోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున, గిరిధవర్ పద్మయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 25



గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి, సీతారాంపురం గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. లక్ష్మారెడ్డిపల్లిలో ఎక్కటి సంజీవరెడ్డి, నల్ల రాజిరెడ్డి కుటుంబాలను, సీతారాంపురంలో ఓదెల బసవయ్య, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆలయ అర్చకుడు సముద్రాల రాకేష్ కుటుంబాలను పరామర్శించారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ ఓదాకర్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

రత్నవరంలో ఘనంగా జరిగిన గణేష్ శోభాయాత్ర

నడిగూడెం సెప్టెంబర్ 25, మీడియా టుడే:



నడిగూడెం మండలం రత్నవరం గ్రామ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు విగ్రహ నిమర్జనం శోభయాత్ర అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామంలోని దానితోపాటు కోలటాలు నడుమ ప్రత్యేకమైన కోలాటంతో ఉత్సవాలలో భాగంగా ఘనంగా జరిపారు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు చిన్నలు భజన కీర్తనలతో ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచాయి భక్తులకు ఎలాంటి లోటు పాటు లేకుండా ఎంతో భక్తితో గణేష్ నవరాత్రి వేడుకలలో గ్రామ ప్రజా ప్రతినిధులు యువకులు మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభయాత్ర అంగరంగ వైభవంగా చేశారు ఈ యొక్క కార్యక్రమంలో నడిగూడెం మండలం వార్డ్ మెంబర్ ఫోరం అధ్యక్షులు మిర్యాల శీను ,చిన్న వెంకన్న,మలుసూరు, కుంచం వెంకన్న, కామల్ల లింగయ్య, కార్తీక్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, నరసింహారావు బాబు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

లైసెన్సులు రెన్యూవల్ తో సంబంధం లేకుండా పెన్షన్లు మంజురు చేయాలి

చిలుకూరు,సెప్టెంబర్ 25 మీడియా టుడే



తెలంగాణ ప్రభుత్వం వచ్చే నెలలో నూతంగా పంపిణీ చేసే గీత కార్మికుల పెన్షన్లును లైసెన్సులు రెన్యూవల్తో సంబందం లేకుండా పెన్షన్లు మంజురు చేయాలని గీత పనివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా కోటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన చిలుకూరులో విలేకరులతో మాట్లాడారు. టీసీఎస్, టీఎఫ్ట లైసెన్సులు రెన్యూవల్ తో సంబందం లేకుండా, అలాగే ఏలాంటి లైసెన్సు లేకున్నా 51ఏళ్లు నిండిన వారందరికి గీత కార్మిక పెన్షన్ మంజురు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన అనాలోచిత నిర్ణయాల వల్లన గీత కార్మికులు -లైసెన్సులను రెన్యూవల్ చేయించలేదని అన్నారు. దీనిని- సాకుగా పెట్టి పెన్షన్లు మంజురు చేయకపోతే గీత పనివారాల సంఘం నుండి ఐక్యంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై కలెక్టర్కు విన్నవించేందుకు గీత కార్మికులు వచ్చే సోమవారం కలెక్టర్ కార్యాలయంకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

భక్తిశ్రద్ధలతో గణనాధుని నిమజ్జనం

లక్ష 76 వేలకు లడ్డు దక్కించుకున్న యాలాల నరసింహారెడ్డి

చేవెళ్ల సెప్టెంబర్ 25(మీడియా టుడే)



చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ గ్రామంలో గణనాధుని నిమజ్జనం భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా నిర్వహించారు. అల్లవాడ గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాధుడు 11 రోజులు నిత్య పూజలు అందుకున్నాడు. గ్రామస్తులు ప్రతిరోజు భజనలతో భక్తి గీతాలతో గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11వ రోజు నిమజ్జన సందర్భంగా లడ్డు వేలం పాట ఉత్సాహంగా సాగింది. గ్రామానికి చెందిన యాలాల నరసింహారెడ్డి లక్ష 76 వేలకు లడ్డును దక్కించుకున్నారు. 11 రోజులుగా పూజలు అందుకున్న గణపతి దేవుని లడ్డును సొంతం చేసుకోవడం ఆ గణపతి ఆశీస్సులు మాపై ఉండడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు పల్లెర్ల విద్యార్థులు

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు25(మీడియా టుడే):



ఎస్జీఎఫ్ఐ ఉమ్మడి నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ చెరువన్నారం పాఠశాలలో నిర్వహించిన 14, 17 సంవత్సరాల బాలబాలికల హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి తండా రాదేశ్ 14 సంవత్సరాల బాలుర విభాగంలో, అదే విధంగా ప్రణతి 14 సంవత్సరాల బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకటనరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని, రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు డాక్టర్ జెట్ట రవీందర్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, నిరంతర సాధన ఫలితంగానే ఈ ఎంపిక సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎఎపీఎస్ చైర్మన్ సుమిత్ర,గ్రామ సర్పంచ్ తండ మంజుల,పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

8 ఇంక్లైన్ సమీపంలోపేకాట ఆడుతున్న ముగ్గురు అరెస్ట్

గణపురం ఎస్సై బోగరాల అశోక్

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 25



గణపురం మండలం 8 ఇంక్లైన్ సమీపంలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 2530 రూపాయలు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని పోలీస్ సిబ్బంది తో గణపురం పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్సై బి అశోక్ తెలిపారు. పేకాట ఆడుతున్న వారిలో పోతార వేణి అశోక్, బత్తుల హరీష్, ఈర్ల అరుణ్ కుమార్, పుణ్యమూర్తి రాజయ్య ఉన్నారని తెలిపారు.

హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార కార్యకలాపాలు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు హుస్నాబాద్ సీఐ శ్రీధర్ గారి ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఎ×ఎ. లక్ష్మా రెడ్డి, అక్కన్నపేట ఎ× జఎ. ప్రశాంత్ మరియు సిబ్బందితో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనైనది.ఈ తనిఖీల్లో వ్యభిచార కార్యకలాపాలకు సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించి, చట్టప్రకారం చర్యలు చేపట్టనైనది. వ్యభిచార కార్యకలాపాలను నిర్వహించిన నిర్వాహకులు కంసాని ఐశ్వర్య, కంసాని శ్రీధర్, కంసాని రమేష్, కంసాని సుజాత మరియు ముగ్గురు కస్టమర్లపై ×ఎఎశీఖిశ్రీ ఎతీఖిటటఅఎ (గ్రతీవజవత్అశీఅ)-ఖాష్, 1956 (గ్రఎఖా/ఇఖా) లోని సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది.ప్రత్యేకంగా, బ్రోతల్‌ను నిర్వహించడం/మేనేజ్ చేయడం, వ్యక్తులను వ్యభిచారంలోకి ప్రలోభపెట్టడం లేదా తీసుకురావడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి. చట్టంలోని నిర్దిష్ట పరిస్థితుల్లో కస్టమర్లపై కూడా సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడుతుంది.ఎ× ఎశీఖిఖాఖా×జజఖుఖాచీఖాదీఖాణ

పరామర్శ



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 25:
రాయికల్ మండలం భూపతిపూర్, ఇటిక్యాల గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన, అనారోగ్యంతో ఉన్న బాధిత కుటుంబాలను శుక్రవారం మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. వీరి వెంట మాజీ జడ్పి వైస్ చైర్మెన్ హరిచరణ్ రావు, బర్కం మల్లేష్, గోపి రాజారెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులున్నారు.

ప్రతిభా పురస్కారాలకు మంత్రి అడ్లూరిని ఆహ్వానించిన ట్రస్మా ప్రతినిధులు



జగిత్యాల: మీడియా టుడే :సెప్టెంబర్ 25:
వృత్తిరీత్యా ఉపాధ్యాయులు భారత ప్రథమ ఉపరాష్ట్రపతి మరియు ద్వితీయ రాష్ట్రపతి జన్మదినం సెప్టెంబర్5 రోజును పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈనెల సెప్టెంబర్ 27 ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా వివిధ (ప్రైవేట్)పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుల ప్రతిభా పురస్కారాల ఆత్మీయ సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిన్పల్లి శ్రీధర్ రావు గౌరవ అధ్యక్షులు భోగ రవి ప్రసాద్ పట్టణ(జగిత్యాల) కోశాధికారి కొంగల రవీందర్ రెడ్డి తో పాటు ఉమ్మడి ధర్మపురి ప్రైవేట్ పాఠశాలల కరెస్పాండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

సర్'పై కాంగ్రెస్‌ది ద్వంద్వ వైఖరి



హైదరాబాద్, సెప్టెంబరు 25 : ఓటరు జాబితా సమగ్ర సవరణ(సర్) బీజేపీ కుట్ర అయితే.. ఈ ప్రక్రియ జరిగిన కేరళంలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీని నిలదీశారు. కాంగ్రెస్ గెలిస్తే ప్రజాస్వామ్యం గెలిచినట్లు.. మరో పార్టీ గెలిస్తే ప్రజాస్వామ్యానికి విఘాతమా? అని మండిపడ్డారు. 'సర్'పై కాంగట?స్రది ద్వంద్వ వైఖరి అని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై అభ్యంతరకరమైన భాషను వాడకుండా సంయమనం పాటించాలని రాహుల్‌ను డిమాండ్ చేశారు.'అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికైన ప్రధానమంత్రి, హోంమంత్రులను 'దేశద్రోహులు' అంటూ రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. కోట్లాది మంది నమ్మకంతో ఓటేసి గెలిపించిన వారిపై రాహుల్ గాంధీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం.. ఆయన మానసిక స్థితిని,అసహనాన్ని తెలియజేస్తోంది. ఎన్నికల్లో వరుసగా ఓడిపోతుండటంతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారనిపిస్తోంది.' అని కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. 'ఒక పార్టీ గుర్తుతో గెలిచి వేరే పార్టీలోకి ఫిరాయించిన దానం నాగేందర్‌పై సుప్రీం కోర్టు అనర్హత వేటు వేయడాన్ని స్వాగతించి, క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. ప్రజాస్వామ్యం గురించి రాహుల్ పాఠాలు చెప్పడం హాస్యాస్పదం. ఫిరాయింపుల ద్వారా ప్రజల తీర్పును దొంగిలించిన పార్టీకి..ఇతరులు ఓట్లు దొంగిలించారని ఆరోపించే నైతిక హక్కు లేదు. కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా లక్షలాది మంది బూత్ ఏజెంట్లు ఉన్నారు. ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలు ఉంటే.. తెలియజేయడానికి చాలా సమయం ఇచ్చారు. అయినా ఎలాంటి అభ్యంతరాలు దాఖలు చేయలేదు. 'ఓట్ చోరీ' జరిగిందని ప్రమాణపూర్వకంగా చెప్పాలని డిమాండ్ చేస్తే రాహుల్ గాంధీ మౌనం వహించారు. అలాంటప్పుడు ఎందుకు అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తారు? ఎన్నికల సంఘం స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థ అనే విషయంలో మాకో క్లారిటీ ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆ సంస్థ వ్యవహారాల్లో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు.. చేసుకోదు కూడా...' అని ఆయన స్పష్టం చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ), ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ విషయంలో కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న రాద్ధాంతం చూస్తుంటే దొంగే దొంగ అన్నట్లుగా ఉందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల చరిత్ర అంతా రాజ్యాంగ సంస్థలను పావులుగా వాడుకున్న ఉదంతాలతోనే నిండి ఉందని, అలాంటి పార్టీ ఇవాళ రాజ్యాంగ ప్రక్రియ ద్వారా పారదర్శకంగా జరుగుతున్న 'సర్' ప్రక్రియను తప్పుబట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఎమర్జెన్సీ సమయంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా వ్యవహరించిన నవీన్ చావ్లా శైలిని, ఆ సమయంలో ఢిల్లీలో జరిగిన అకృత్యాలు, దౌర్జన్యాలు, బలవంతపు కుటుంబ నియంత్రణ అమలులో ఆయన పాత్రను సాక్షాత్తు 'షా కమిషన్' తప్పుబట్టిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్న నవీన్ చావ్లాను తదనంతర కాలంలో ఇందిరా గాంధీ హయాంలో ఎన్నికల కమిషనర్‌గా నియమించి పక్షపాతంగా వ్యవహరించారని, అప్పటి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎన్. గోపాలస్వామి కూడా ఆయనపై 12 అభియోగాలు మోపి తప్పుబట్టిన చరిత్ర దేశానికి తెలుసన్నారు.

జగిత్యాలలో గణేష్ నిమజ్జనం ప్రశాంతం

3 రోజులు వైభవంగా సాగిన గణపతుల శోభాయాత్ర..

భక్తి పారవశ్యంలో మునిగిన జగిత్యాల





జగిత్యాల-మీడియా టుడే-సెప్టెంబర్ 25:
జగిత్యాల పట్టణంలో మునుపెన్నాడు లేనివిధంగా మూడు రోజుల పాటు గణేష్ నిమజ్జనం జరిగింది.గురువారం డ్యాన్స్ చేస్తూ తులసినగర్ కు చెందిన యువకుడు కుప్పకూలి మృతి చెందిన విషాద సంఘటన మినహా నిమజ్జనం ప్రశాంత వతావరణంలో జరిపి భక్తులు గణపతికి వీడ్కోలు పలికారు.పదకొండు రోజులుగా ఇంటింటా, వాడవాడలా కొలువై భక్తుల పూజలందుకున్న ఆది దేవుడు... ఆ విఘ్ననాయకుడు జగిత్యాల పట్టణ సమీపంలోని చింతకుంట చెరువులో శుక్రవారం చివరకు గంగమ్మ ఒడికి చేరారు. "వచ్చే ఏడాది త్వరగా రా" అంటూ భక్తులు భక్తి శ్రద్ధలతో కన్నీటి వీడ్కోలు పలికిన వేళ జగిత్యాల పట్టణమంతా అధ్యాత్మిక వాతావరణం మార్మోగింది.వైభవంగా సాగిన గణపతుల శోభయాత్ర జై గణేశా నినాదాలతో మార్మోగిన పురవీధులుజగిత్యాల బైపాస్ రోడ్డులోని దేవిశ్రీ గార్డెన్ లో నెలకొల్పిన ఉయ్యాల గణపతిని నిర్వాహకులు సాయంత్రం ఉత్తర పూజానంతరం ప్రత్యేక వాహనంపై బొజ్జ గణపయ్యానుంచి శోభయాత్ర గా టవరుసర్కిల్ గుండా చేరువులో నిమజ్జనం చేశారు. పెండెం మహేందర్,ప్రవీణ్,శివకుమార్, ప్రవీణ్, రమేష్, ఎన్నం కిషన్ రెడ్డి, ప్రవీణ్,జలంధర్ మహేష్, కిరణ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఉదయం నుండే మండపాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కుటుంబ సమేతంగా చేరుకున్న భక్తులు గణనాథునికి చివరి పూజలు చేసి, ప్రత్యేక హారతులు ఇచ్చి, మోదకాలు, ఉండ్రాళ్లను నైవేద్యంగా సమర్పించారు. ఎక్కడ చూసినా పసుపు కుంకుమల పరిమళం, అగరబత్తుల సువాసన, వేద మంత్రోచ్ఛారణ.అనంతరం పూలమాలలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన వాహనలపై గణనాథులను ఆసీనులను చేశారు. డోలు వాయిద్యాలు, డప్పుల చప్పుళ్లు, కోలాటలు,మంగళ వాయిద్యాల నడుమ "గణపతి బప్పా మోరయా, పుడ్చా వర్షీ లౌకర్ యా" అనే నినాదాలు ఆకాశాన్ని తాకాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా యువత చేసిన కోలాహల నృత్యాలు శోభాయాత్రకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. టవర్ సర్కిల్ మీదుగా చింతకుంట చెరువు వరకు సాగిన ఈ శోభాయాత్రను చూసేందుకు పట్టణ ప్రజలు రోడ్ల వెంబడి బారులు తీరారు.ఈ సందర్భంగా పలు మండపాల్లో భక్తి శ్రద్ధలతో లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. పటిష్ట బందోబస్తులో ప్రశాంతంగా నిమజ్జనం వేలాది మంది భక్తులు, వందలాది విగ్రహాల నిమజ్జనం దృష్ట్యా జిల్లా యంత్రాంగం ముందస్తుగానే పటిష్ట ఏర్పాట్లు చేపట్టింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేశాయి. చింతకుంట చెరువు వద్ద క్రేన్లు, లైటింగ్, బారికేడ్లు ఏర్పాటు చేశారు.మున్సిపల్ సిబ్బంది చిన్న చిన్న వినాయకులను నిమజ్జనం చేశారు.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ లు నిమజ్జన ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి భద్రతా చర్యలను పర్యవేక్షించారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రవి కుమార్, సీఐ లు కరుణాకర్, సుధాకర్, రాంనర్సింహా రెడ్డి, వేణు, ఎస్సైలు రవీందర్,కుమారస్వామి, సుప్రియ, ఉమాసాగర్, కృష్ణ గౌడ్, కృష్ణ సాగర్ రెడ్డి, గీత,ఏఎస్సైలు,హోమ్ గార్డులు,సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 700 మంది పోలీస్ సిబ్బందో బందోబస్తు నిర్వహించారు. జగిత్యాల పట్టణంలో శోభాయాత్ర పాతబస్టాండ్, తహసీల్ చౌరస్త, టవర్ మీదుగా, మంచినీళ్ళభావి గుండా చింతకుంట చెరువులో నిమజ్జనంచేసారు.శోభయాత్ర మార్గాల్లో, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం 7 మంది ట్రాన్స్ జెండర్లను నియమించడం అందరి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జెడ్పి ఛైర్పర్సన్ దావ వసంత సురేష్, మున్సిపల్ మాజీ చైర్మన్లు తాటిపర్తి విజయలక్ష్మి, గిరి నాగభూషణం, ఆడెపు జ్యోతి, కౌన్సిలర్లు, విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రతి గణపతికి కొబ్బరికాయ కొట్టి మెమెంటోలు అందజేశారు.పెద్ద ఎత్తునా భక్తులు పాల్గొని గణనాథులకు వీడ్కోలు పలికారు. జగిత్యాలలో రెండు రోజుల పాటు నిమజ్జనం జరగనుండగా, ఈసారి ముచ్చటగా మూడవ రోజు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగియడంతో పోలీసులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

ఎల్‌పీజీ వినియోగదారులకు ఊరట

25 రోజులకే రీఫిల్ బుక్ చేసుకునే అవకాశం

వాంకిడి(ఆదిలాబాద్): పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం కారణంగా ఈ ఏడాది మార్చి నుంచి గ్యాస్ సిలిండర్ల రీఫిల్ బుకింగ్‌లపై కేంద్ర ప్రభుత్వం అంక్షలు విధించింది. దీంతో పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు గ్యాస్‌ను పొదుపుగా వినియోగించారు. ఒక సిలిండర్ బుక్ చేసిన తరువాత మళ్లీ తీసుకోవాలంటే పట్టణ ప్రాంతాల్లో 35, గ్రామీణ ప్రాంతాల వారు 45 రోజులు ఆగేవారు. ప్రస్తుతం గ్యాస్ సరఫరా మెరుగుపడడంతో అంక్షలను సడలించారు.25 రోజులకే సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. దీంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 25 రోజులకు సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం కల్పించడంతో గ్యాస్ గోదాముల వద్ద రద్దీ బాగా తగ్గింది. 45 రోజులకు బుకింగ్ చేసుకోవాలని ఆంక్షలు ఉన్నప్పుడు సిలిండర్ రీఫిల్ కోసం గోదాముల వద్ద వినియోగదారులు బారులు తీరేవారు. ప్రస్తుతం మళ్లీ పూర్వపు పరిస్థితులు నెలకొనడంతో వనియోగదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు.కొత్త గ్యాస్ కనెక్షన్ల మంజూరు నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొత్త గ్యాస్ కనెక్షన్ల జారీపై కేంద్ర ప్రభుత్వం అనధికారికంగా నిషేధం అమలు చేస్తోంది. గత మార్చి నుంచి ఏజెన్సీలు, కొత్త కనెక్షన్లు ఇవ్వడం లేదు. దీంతో గ్యాస్ కనెక్షన్ ఇప్పటి వరకు లేని వారు, కొత్తగా పెళ్లయిన జంటలు, వేరు కాపురాలు పెట్టిన వారు, జీవనో పాధి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు కొత్త గ్యాస్ కనెక్షన్ల కోసం ఎదురు చూస్తున్నారు. ఇంధన దిగుమతి సరిగా లేకపోవడంతో కొత్త గ్యాస్ కనెక్షన్ల మంజూరును కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది.ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త కనెక్షన్లు మంజూరు చేస్తే సంక్షోభం మరింత పెరుగుతుందని భావించిన కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.




జిల్లాలోని 12 గ్యాస్ ఏజెన్సీల్లో 1,41,212 గృహ అవసర కనెక్షన్లు ఉన్నాయి. ప్రతి నెల 52 వేల సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. కాగజ్‌నగర్‌లోని ఏజెన్సీల్లో 17 వేలు, ఆసిఫాబాద్‌లో 8 వేలు, కౌటాలలో 6 వేలు సరఫరా అవతున్నాయి. కొత్త కనెక్షన్లు జారీ చేస్తే ఎంతో మందికి ప్రయోజనం కలుగుతుంది.

మత్తు దందాకు అడ్డేదీ?

పాపన్నపేట(మెదక్): కల్లులో కలిపే మత్తుమందు డైజోఫామ్ అక్రమ వ్యాపారం పాపన్నపేట మండలంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. కొందరు వ్యక్తులు డైజోఫామ్‌ను అక్రమంగా తరలిస్తూ, విక్రయిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్సైజ్ అధికారులు వరుసగా దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నప్పటికీ, ఈ దందా మాత్రం అంతులేకుండా కొనసాగుతుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.వారం రోజుల క్రితం మండలంలోని సీతానగరం గ్రామంలో ఓ వ్యక్తి వద్ద డైజోఫామ్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. తాజాగా యూసుఫ్?పేట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను జోగిపేట మండల పరిధిలో ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డైజోఫామ్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిసింది. వరుసగా ఇలాంటి ఘటనలు వెలుగుచూడటంతో మండలంలో ఈ మత్తుమందు అక్రమ వ్యాపారం ఏ స్థాయిలో వేళ్లూనుకుందనే చర్చ సర్వత్రా మొదలైంది.గతేడాది ఏడుపాయల జాతర సమయంలో పాడిచెన్‌పల్లి గ్రామంలో ప్రత్యేక బృందాలు భారీ మొత్తంలో డైజోఫామ్‌ను స్వాధీనం చేసుకున్న ఘటన అప్పట్లో సంచలనంగా మారింది. కేసులు నమోదవుతున్నా, ఇందులో లాభాలు అధికంగా ఉండటంతో కొందరు ఈ ప్రమాదకర వ్యాపారాన్ని వదులుకోవడం లేదనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా జాతరలు, కల్లు విక్రయాలు అధికంగా ఉండే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దీన్ని సరఫరా చేస్తున్నారనే చర్చ కూడా ఉంది.ధన ఆదాయం మార్గంగా...డైజోఫామ్ అక్రమ వ్యాపారంలో మార్జిన్ ఎక్కువగా ఉండటంతో కొందరు దీనినే ప్రధాన ఆదాయ మార్గంగా ఎంచుకున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. చిన్నస్థాయిలో మొదలైన ఈ వ్యవహారం క్రమంగా విస్తరిస్తోంది. ఒకవైపు ఎక్సైజ్ అధికారులు నామమాత్రపు కేసులు నమోదు చేస్తుండగా, మరోవైపు కొత్త వ్యక్తులు ఈ దందాలోకి వస్తుండటం అధికారుల నిఘా వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది.ఎవరి అండతో..?పాపన్నపేట మండలంలో కొంతమంది డైజోఫామ్ వ్యాపారులకు ఎక్సైజ్ శాఖలోని కొందరు కిందిస్థాయి అధికారుల అండదండలు

ఉన్నట్లు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరుసగా డైజోఫామ్ పట్టుబడుతున్నా, అక్రమ రవాణాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడకపోవడానికి ఇదే కారణమనే వాదన స్థానికంగా బలంగా వినిపిస్తోంది. ఈ ప్రచారంలో వాస్తవమెంత ఉందనేది ఉన్నతాధికారుల సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, డైజోఫామ్ దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సహోద్యోగి పింఛన్ ప్రతిపాదనలు పంపేందుకు లంచం



సూర్యాపేట, సెప్టెంబరు 25): ఉద్యోగ విరమణ పొందిన సహచర మహిళా ఉద్యోగి పింఛన్ ప్రతిపాదనలను పంపేందుకు లంచం డిమాండ్ చేసిన ముగ్గురు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. సూర్యాపేట షెడ్యూల్ కులాల(ఎస్సీ) అభివృద్ధి శాఖకు చెందిన సీనియర్ అసిస్టెంట్ జి. రవివర్మ, జూనియర్ అసిస్టెంట్ బి.యాదగిరి, అటెండర్ బి.రామును సస్పెండ్ చేస్తూ ఆ జిల్లా కలెక్టర్ తేజ్‌సనందలాల్ పవార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. షెడ్యూల్ కులాల(ఎస్సీ) అభివృద్ధి శాఖకు చెందిన ఓ మహిళా ఉద్యోగి గత మార్చి నెలలో ఉద్యోగ విరమణ చేశారు.ఆమెకు రావల్సిన పింఛన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించిన ఫైల్‌ను సిద్ధం చేయాల్సి ఉంది. అయితే, అదే శాఖలో విధులు నిర్వర్తించి ఆగస్టు నెలలో ఉద్యోగ విరమణ చేసిన మహిళా అధికారి, సంబంధిత విభాగ ఉద్యోగులు ఆ ప్రతిపాదనలు పంపేందుకు పెద్ద మొత్తంలో లంచం డిమాండ్ చేశారు. అడిగిన మొత్తం ఇస్తేనే ఫైలుపై సంతకాలు చేసి ప్రతిపాదనలు పంపుతామని తేల్చిచెప్పారు. నెలలు గడుస్తున్నా ఫించను ప్రతిపాదనల ఫైలును సిద్ధం చేయకపోవడంతో సదరు మహిళ ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించారు. ఉద్యోగులు లంచం డిమాండ్ చేసిన మాట వాస్తవమేనని తేలడంతో ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. అలాగే, ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ మహిళా అధికారిపై సమగ్ర విచారణకు ఆదేశించారు.